RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక








ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 284, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 18 - జనవరి - 2026 , వెల రూ.5/-

## బీహార్‌లో గెలిచాం.. బెంగాల్‌కు సమయం ఆసన్నమైంది

**బీజేపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుంది**

- ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో మమత ప్రభుత్వం విఫలమైందని విమర్శ
- బెంగాల్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్న నరేంద్ర మోదీ
- కేంద్రం ఇస్తున్న నిధులను మమతా బెనర్జీ కొల్లగొడుతోందని విమర్శ
- రాష్ట్రానికి అసలైన సవాల్ చొరబాటుదారులే



ఢిల్లీ: బీహార్‌లో ఎన్డీయే విజయం సాధించిందని, ఇక పశ్చిమ బెంగాల్‌కు సమయం ఆసన్నమైందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. బెంగాల్ పర్యటనలో భాగంగా మాల్దాలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో మమతా బెనర్జీ ప్రభుత్వం మిగతా.. 2లో

## పేదలకు పంచేందుకు భూమి లేదు.. మంచి విద్య అందిస్తాం



మహబూబ్‌నగర్: భారత తొలి ప్రధాని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు, విద్యకే తొలి ప్రాధాన్యత ఇచ్చారని, తమ ప్రభుత్వం కూడా వాటికే ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, చిట్టబోయినపల్లిలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి సీఎం భూమి పూజ చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి నిర్వహించారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ హయాంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులే ఇప్పటికీ జీవనాధారం అయ్యాయన్నారు. గతంలో భూస్వాములు, దొరల వద్ద లక్షలాది ఎకరాలు ఉండేదని, భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి మిగులు భూములను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచిందని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు పేదలకు పంచేందుకు ప్రభుత్వం వద్ద భూమి లేదని, ఇప్పుడు చేయగలిగింది మంచి విద్య అందించటమేనన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. నిబద్ధత లేని చదువు వల్ల ప్రయోజనం ఉండదని, ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకోవాలని సూచించారు. 25 ఏళ్లు కష్టపడి చదివితే.. 75 ఏళ్ల వరకు గౌరవంగా జీవించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహా, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ డీకే అరుణ, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్‌ల రిజర్వేషన్లు ఖరారు



- 121 మున్సిపాలిటీల్లో ఎస్టీలకు 5, ఎస్సీలకు 17, బీసీలకు 38 చైర్‌పర్సన్ పదవుల కేటాయింపు 2లో
- మహిళలకు 50 శాతం రిజర్వేషన్ల కేటాయింపు
- మహిళా జనరల్‌కు హైదరాబాద్ కార్పొరేషన్ కేటాయింపు

## మహారాష్ట్రలో సత్తా చాటిన మజ్లిస్.. ఛత్రపతి శంభాజీనగర్, మాలేగావ్‌లలో అత్యధిక స్థానాల్లో గెలుపు




హైదరాబాద్: మహారాష్ట్రలో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ తన సత్తా చాటింది. ఒకప్పుడు ఈ పార్టీ హైదరాబాద్‌కు, అందులోనూ పాతబస్తీకే పరిమితమని భావించేవారు. కానీ, గత కొన్నేళ్లుగా ఈ పార్టీ వివిధ మిగతా.. 2లో

## ప్రపంచ క్లీన్ ఎనర్జీలో ఏపీకి అగ్రస్థానం

- కాకినాడలో ఏఎం గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు పనులు ప్రారంభం
- ఇది రూ.83,000 కోట్లతో చేపడుతున్న సమీకృత ప్రాజెక్టు అని వెల్లడి
- ఇక్కడి గ్రీన్ అమ్మోనియాను జర్మనీ, ఇతర దేశాలకు ఎగుమతి చేయనున్నారు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా, నికర హరిత ఇంధన ఎగుమతి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ దిశగా మరో చరిత్రాత్మక ముందడుగు పడిందని ఆయన ప్రకటించారు. కాకినాడలో ఏఎం గ్రీన్ సంస్థ ఏర్పాటు చేస్తున్న 1.5 మిలియన్ టన్నుల సామర్థ్యం గల గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు పరికరాల ఏర్పాటు కార్యక్రమం శనివారం ప్రారంభమైందని తెలిపారు. ఈ చరిత్రాత్మక కార్యక్రమంలో తాను, మిగతా.. 2లో

## గణతంత్ర దినోత్సవం.. ఉగ్రవాద ముప్పుపై నిఘా వర్గాల హెచ్చరిక




- దాడులకు ప్రణాళికలు రచిస్తున్న ఖలిస్తానీ, బంగ్లాదేశ్ ఉగ్రవాద సంస్థలు
- హర్యానా, ఢిల్లీ-ఎన్‌సీఆర్, యూపీ, రాజస్థాన్ రాష్ట్రాలలో హైఅలర్ట్
- ఢిల్లీతో పాటు ప్రముఖ నగరాలు, ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆదేశాలు

## ప్రభుత్వ ఖజానాకు రూ.3.90 కోట్లు గండి

**‘భూ భారతి’, ‘ధరణి’ పోర్టల్స్‌లో కుంభకోణం**



హైదరాబాద్: తెలంగాణలో సంచలనం సృష్టించిన ‘భూ భారతి’, ‘ధరణి’ పోర్టల్స్ ఆధారంగా జరిగిన భారీ భూ రిజిస్ట్రేషన్ల కుంభకోణంలో జనగామ పోలీసులు 15 మందిని అరెస్టు చేశారు. ఈ ముఠా మోసాల వల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.3.90 కోట్ల నష్టం వాటిల్లినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సున్‌ప్రీత్ సింగ్ వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి మరో 9 మంది నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని తెలిపారు. యాదగిరిగుట్టలో ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్లు నడుపుతున్న పసునూరి బసవరాజు, జెల్లా పాండు ఈ కుంభకోణంలో ప్రధాన సూత్రధారులుగా పోలీసులు గుర్తించారు. వీరు వెబ్ బ్రౌజర్‌లోని ‘ఇన్‌స్పెక్ట్ - ఎడిట్’ ఆప్షన్‌ను ఉపయోగించి మిగతా.. 2లో

## ప్రపంచ స్వచ్ఛ ఇంధన రంగంలో మైలురాయి

- ఆంధ్రప్రదేశ్ నికర గ్రీన్ ఎనర్జీ ఎగుమతిదారుగా మారే దిశగా మరో కీలక అడుగు వేసింది




- అన్నీ ఆంధ్రప్రదేశ్‌లోనే ఏర్పాటు కావడం తమ ఎండ్-టు-ఎండ్ స్వచ్ఛ ఇంధన ఎకోసిస్టమ్ బలాన్ని స్పష్టంగా చూపిస్తోంది 2లో

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం తుగ్లక్ పనులు చేస్తోంది

**‘సేవ్ సికింద్రాబాద్‘ ర్యాలీకి అనుమతి నిరాకరణ.. ప్రభుత్వంపై కేటీఆర్ ఆగ్రహం**




- నగరం అస్తిత్వాన్ని దెబ్బతీస్తుంటే నిరసన తెలిపే హక్కు లేదా అని నిలదీత

హైదరాబాద్: హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల అస్తిత్వాన్ని దెబ్బతీస్తే ఉపేక్షించేది లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మిగతా.. 2లో

## ఇన్‌ఫ్లుయెన్సర్ల ‘లక్కీ డ్రా’ ప్రకటనలు.. హెచ్చరించిన సజ్జనార్

**లక్కీ డ్రా ఇన్‌ఫ్లుయెన్సర్ల పట్ల జాగ్రత్త ఉండాలని ప్రజలకు సూచన**




- బెట్టింగ్ యాప్‌ల దందా ఆగిపోవడంతో లక్కీ డ్రా అంటూ వేషాలు వేస్తున్నారని ఆగ్రహం
- చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తామని హెచ్చరించిన సజ్జనార్

హైదరాబాద్: సామాజిక మాధ్యమాల్లో లక్కీ డ్రా పేరుతో జరుగుతున్న మోసాలపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పందించారు.

## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీని తయారు చేస్తాం

**“గ్రీన్ అమ్మోనియా.. భవిష్యత్తులో పెను మార్పునకు నాంది**

- గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి బాగా పెంచాలని ప్రధాని మోదీ కోరుతున్నారు
- 2014లోనే మా ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీకి నాంది పలికింది
- 2027 జూన్ నాటికి మొదటి దశ ఉత్పత్తి ప్రారంభమవుతుంది



కాకినాడ: గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కాకినాడలో రూ.18వేల కోట్లతో ఏర్పాటు చేయనున్న ఏఎం గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుకు చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. “గ్రీన్ అమ్మోనియా.. భవిష్యత్తులో పెను మార్పునకు నాంది. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి బాగా పెంచాలని ప్రధాని మోదీ కోరుతున్నారు. 2014లోనే మా ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీకి నాంది పలికింది. మిగతా.. 2లో

## ఇండోనేషియా తీరుతో భారత్ అలర్ట్.. తెరపైకి పాక్ జేఎఫ్-17 జెట్లు




- భారత్‌తో బ్రహ్మోస్ క్షిపణి ఒప్పందం చివరి దశలో ఇండోనేషియా
- అదే సమయంలో పాక్ నుంచి జేఎఫ్-17 జెట్ల కొనుగోలుపై చర్చలు
- ఇస్లామాబాద్‌లో ఇండోనేషియా రక్షణ మంత్రి, పాక్ ఎయిర్ ఫోర్స్ చీఫ్ భేటీ
- ఇండోనేషియా తాజా వైఖరితో అప్రమత్తమైన భారత రక్షణ వర్గాలు

### పట్టాలెక్కిన తొలి వందేభారత్ స్లీపర్ రైలు..
## జెండా ఊపిన ప్రధాని మోదీ

ఇంటర్నెట్ డెస్క్: భారత్‌లో తొలి వందేభారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో జరిగిన కార్యక్రమంలో ఈ అధునాతన రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు స్లీపర్ రైల్లో ప్రయాణించే విద్యార్థులతో మోదీ ముచ్చటించారు. రైలు లోపలికి వెళ్లి అందులోని సౌకర్యాలను ప్రధాని పరిశీలించారు. పశ్చిమ బెంగాల్‌లోని హావ్‌డా- అస్సాంలోని గువాహటి (కామాఖ్య) మధ్య ఈ రైలు రాకపోకలు సాగించనుంది. వందేభారత్ స్లీపర్ రైలు గంటకు 180 కి.మీ. గరిష్ఠ వేగాన్ని సాధించగలిగింది. రైల్వే భద్రత కమిషనర్ (సీఆర్ఎస్) సమక్షంలో కోటా (రాజస్థాన్) నుంచి నాగ్దా (మధ్యప్రదేశ్) మధ్య తుది పరీక్షలు నిర్వహించగా రైలు ఈ వేగాన్ని చేరుకుంది. గాజు గ్లాసుల్లో నీళ్లు నింపి ఒకదానిపై ఒకటిగా ఈ రైలింజిన్‌లో ఉంచినా.. రైలు గరిష్ఠ వేగాన్ని చేరుకున్నప్పుడు కూడా ఏమాత్రం నీళ్లు తొణకకపోవడాన్ని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గతంలో సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు.

#### వందే భారత్ స్లీపర్ రైలు.. ఈ ఫీచర్లు తెలుసా?

ఈ రైల్లో 16 కోచ్‌లు ఉన్నాయి. వీటిలో ఆకర్షణీయమైన (ఏసీ) స్లీపర్ బెర్తులు, అధునాతన సస్పెన్షన్ వ్యవస్థ, నిప్పును గుర్తించే వ్యవస్థలు, సీసీటీవీ నిఘా వంటివి ఉంటాయి. విమానంలో ప్రయాణించిన అనుభూతిని కలిగించేలా ఇందులో సౌకర్యాలను ఏర్పాటుచేశారు. ఇందులో కనీస ఛార్జి రూ.960 నుంచి ప్రారంభమవుతుంది. ఆర్ఏసీ, వెయిటింగ్ లిస్ట్ వంటి వాటిని ఇందులో అనుమతించరు.

## ప్రపంచ స్వచ్ఛ ఇంధన రంగంలో మైలురాయి

అమరావతి: ప్రపంచ స్వచ్ఛ ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్ మైలురాయి సాధించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2024 అక్టోబర్‌లో ఆంధ్రప్రదేశ్ సమగ్ర స్వచ్ఛ ఇంధన విధానాన్ని ప్రారంభించినప్పుడు.. ఏపీని దేశ గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తీర్చిదిద్దాలనే స్పష్టమైన సంకల్పాన్ని వ్యక్తం చేశామని గుర్తుచేశారు. కాకినాడలో ఏఎం గ్రీన్ సంస్థ చేపడుతున్న 1.5 ఏఎం గ్రీన్ అమోనియా ప్రాజెక్టు ఏర్పాటు పనులు ప్రారంభించనుండటం మైలురాయిగా నిలుస్తోందన్నారు. దీని ద్వారా ఆంధ్రప్రదేశ్ నికర గ్రీన్ ఎనర్జీ ఎగుమతిదారుగా మారే దిశగా మరో కీలక అడుగు వేసిందని సీఎం తెలిపారు. 10 బిలియన్ డాలర్ల విలువైన ఈ సమగ్ర పెట్టుబడి ప్రాజెక్ట్‌లో 7.5 గిగావాట్ల సౌర, పవన విద్యుత్ సామర్థ్యం, 1 గిగావాట్ పంప్డ్ స్టోరేజ్ హైడ్రో విద్యుత్ కేంద్రం ఉన్నాయన్న ఆయన.. అన్నీ ఆంధ్రప్రదేశ్‌లోనే ఏర్పాటు కావడం తమ ఎండ్-టు-ఎండ్ స్వచ్ఛ ఇంధన ఎకోసిస్టమ్ బలాన్ని స్పష్టంగా చూపిస్తోందన్నారు. కాకినాడలో ఉత్పత్తి అయ్యే గ్రీన్ అమోనియా జర్మనీతో పాటు ఇతర అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి అవుతుందని తెలిపారు. ఇది ప్రపంచంలోనే తొలి తరహా ప్రాజెక్ట్ అని సీఎం అన్నారు. ఈ చారిత్రక ప్రాజెక్ట్‌కు సంబంధించిన పరికరాల ఏర్పాటు కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, తాను పాల్గొంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

### అమెరికాకు పెట్టుబడులు తీసుకొచ్చేది
## భారత్ తప్ప పాకిస్థాన్ కాదు

ఢిల్లీ: భారత్, పాకిస్థాన్‌లతో అమెరికా సంబంధాలపై ఆ దేశ కాంగ్రెస్ సభ్యుడు, రిపబ్లికన్ పార్టీ నేత రిచ్ మెక్‌కార్మిక్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా.. పాకిస్థాన్‌తో కంటే భారత్‌తో సంబంధాలను బలోపేతం చేసుకోవాలని ఆయన సూచించారు. అమెరికాకు పెట్టుబడులను తీసుకొచ్చేది భారత్ తప్ప పాకిస్థాన్ కాదనే విషయాన్ని గుర్తించాలని అన్నారు. ప్రతిభావంతులైన నిపుణులను, ఉద్యోగులను భారత్ అమెరికాకు పంపిస్తోందని ఆయన పేర్కొన్నారు. అమెరికా అభివృద్ధిలో భారతదేశం, అక్కడి నిపుణులు, ఉద్యోగుల పాత్ర ఎంతో ఉందని ఆయన వ్యాఖ్యానించారు. భారత్‌కు చెందిన కంపెనీలు అమెరికాలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తాయని అన్నారు. భారత్‌ను అమెరికా దూరం చేసుకోకూడదని, ఒకవేళ అదే జరిగితే అమెరికాకే నష్టమని ఆయన పేర్కొన్నారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికను భారత్ లెక్కచేయడం లేదని, ఇది అధ్యక్షుడి ఆగ్రహానికి కారణమైందని ఆయన అన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేయవద్దని ట్రంప్ హెచ్చరించినప్పటికీ భారత్ మాత్రం కొనుగోళ్లను ఆపడం లేదని గుర్తు చేశారు. ఇది నచ్చని ట్రంప్, భారత్ పట్ల కఠిన వైఖరిని అవలంభిస్తున్నారని వ్యాఖ్యానించారు. కానీ భారతదేశం ప్రయోజనాల గురించి ఆలోచించిన ప్రధాని నరేంద్ర మోదీ ఎవరి మాటను లెక్క చేయకుండా రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తున్నారని తెలిపారు.

## తెలంగాణలో కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్‌ల రిజర్వేషన్లు ఖరారు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్‌ల రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. 121 మున్సిపాలిటీల్లో ఎస్టీలకు 5, ఎస్సీలకు 17, బీసీలకు 38 మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవులను కేటాయించారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయి. ఈ మేరకు మున్సిపల్ శాఖ డైరెక్టర్ శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు.

#### వివిధ కార్పొరేషన్‌లకు ఖరారు చేసిన రిజర్వేషన్లు

వివిధ కార్పొరేషన్‌లకు ఖరారు చేసిన రిజర్వేషన్లు ఈ విధంగా ఉన్నాయి. కొత్తగూడెం కార్పొరేషన్‌కు ఎస్టీ జనరల్, రామగుండం కార్పొరేషన్‌కు ఎస్సీ జనరల్, మహబూబ్ నగర్ కార్పొరేషన్ బీసీ మహిళ, మంచిర్యాల కార్పొరేషన్ బీసీ జనరల్, కరీంనగర్ కార్పొరేషన్ బీసీ జనరల్, జీహెచ్ఎంసీ మహిళ జనరల్, గ్రేటర్ వరంగల్ జనరల్, ఖమ్మం, నల్గొండ, నిజామాబాద్ కార్పొరేషన్‌లలో మహిళ జనరల్‌ను ఖరారు చేశారు.

## మరాఠీల కోసం పోరాటం కొనసాగుతుంది

ఢిల్లీ: బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ మరియు 28 మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. బీజేపీ-శివసేన (ఏక్‌నాథ్ షిండే) కూటమి విజయం సాధించగా, థాకరే కుటుంబం వెనుకబడింది. ఈ నేపథ్యంలో ముంబై ఫలితాలపై శివసేన(యూబీటీ) పార్టీ అధికార పత్రిక సామ్నాలో సంపాదకీయం ప్రచురితమైంది. ముంబై నగరం భవిష్యత్తు ప్రస్తుతం క్రాస్ రోడ్స్‌లో ఉందని సామ్నా పత్రిక ఆందోళన వ్యక్తం చేసింది. మరాఠీల కోసం పోరాటం కొనసాగుతుందని పేర్కొంది. ఈవీఎంలలో తారుమారు జరిగిందని, ఓటర్లకు డబ్బులు పంచారని, బోగస్ ఓటింగ్ జరిగిందని సామ్నా విమర్శించింది. ఓట్ల లెక్కింపు అర్ధరాత్రి వరకు కొనసాగడాన్ని ప్రశ్నించింది. ముంబైలో మరాఠాల ప్రయోజనాలను ఎవరు కాపాడుతారని 'సామ్నా' ప్రశ్నించింది. ఈ ఎన్నికల్లో శివసేన (యూబీటీ), మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) పార్టీలకు తగిలిన దెబ్బలు స్వల్పమైనవే అయినప్పటికీ, ముంబై వారసత్వానికి నష్టం వాటిల్లుతుందని హెచ్చరించింది. ప్రాంతీయ శక్తులను బలహీనపరిచేందుకు కారకులైన వారు ముంబై నినాదాన్ని వదిలేస్తారని ఆరోపించింది. సంయుక్త మహారాష్ట్ర ఉద్యమంలో 106 మంది మరణించారని గుర్తు చేస్తూ, ప్రస్తుత పరిస్థితిని చూసి సంతాపం తెలపడం తప్ప ఏమీ చేయలేమని పేర్కొంది. ముంబై ఆత్మను కాపాడుకోవడానికి మళ్లీ పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. ముంబై, మరాఠీ గుర్తింపును కాపాడుకోవడానికి చేయాల్సిన పోరాటం ఇంకా ముగియలేదని పేర్కొంది. బీజేపీ మద్దతుతో ముంబై నగరాన్ని కార్పొరేట్ ప్రయోజనాలకు అప్పగించే ప్రయత్నం జరిగిందని ఆరోపించింది. బీఎంసీ ఎన్నికల దృష్ట్యా యావత్ భారతదేశం ముంబై వైపు దృష్టి సారించిందని పేర్కొంది. అవినీతి, కుంభకోణాలు, ఈవీఎంల తారుమారు, డబ్బు పంపిణీ ద్వారా ముంబై నగరాన్ని బీజేపీ మద్దతుతో స్వాధీనం చేసుకోవడానికి కార్పొరేట్ శక్తులు ప్రయత్నించాయని పేర్కొంది. తుది ఫలితాలు ప్రకటించకముందే విజయోత్సవాలు జరుపుకున్నారని గుర్తు చేసింది. ఇది ఎన్నికల మోసాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొంది. ప్రాంతీయ శక్తుల సంకల్పం స్థిరంగా ఉంటుందని 'సామ్నా' పేర్కొంది. అధికార పార్టీ బాలాసాహెబ్ థాకరే సైద్ధాంతిక వారసత్వాన్ని నీరుగార్చిందని, మరాఠీ ప్రజలను వెన్నుపోటు పొడిచేందుకు కనీవినీ ఎరగని రీతిలో ఆర్థిక వనరులను ఉపయోగించిందని ఆరోపించింది. ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ ముంబై సాంస్కృతిక, సంప్రదాయాలను కాపాడటం కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేసింది. శివసేనలోని ఏక్‌నాథ్ షిండే వర్గం అవకాశవాద రాజకీయాలతో బీజేపీ మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిందని పేర్కొంది.

### చైనా స్కూలులో నోరో వైరస్ కలకలం..
## వంద మందికి పైగా సోకిన వైరస్

చైనా: చైనాలోని ఓ స్కూలులో వైరస్ కలకలం రేగింది. వంద మందికి పైగా విద్యార్థులు అనారోగ్యానికి గురికావడంతో వైద్యాధికారులు రంగంలోకి దిగి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో 103 మంది విద్యార్థులకు 'నోరా వైరస్' సోకినట్లు తేలింది. దీంతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం.. క్లాస్ రూమ్ లతో పాటు స్కూలు ఆవరణలో వైరస్ ను నాశనం చేసే మందును చల్లారు. వైరస్ బాధిత విద్యార్థులకు చికిత్స అందజేస్తూనే మిగతా విద్యార్థులకు వైరస్ సోకకుండా చర్యలు చేపట్టారు. బాధిత విద్యార్థులు అందరూ కోలుకుంటున్నారని వివరించారు. రోజూ విద్యార్థుల ఆరోగ్యాన్ని పరీక్షిస్తూ ప్రత్యేక హాజరు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్కూలు పరిసరాల్లోని నివాస సముదాయాల్లో ఉంటున్న వారికి వైరస్ పరీక్షలు చేపట్టినట్లు వివరించారు. గ్వాంగ్ డాంగ్ ప్రావిన్స్ డిసీజ్ కంట్రోల్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఏటా అక్టోబర్ నుంచి మార్చి మధ్య ప్రావిన్స్ లో నోరో వైరస్ విజృంభిస్తుందని అధికారులు తెలిపారు. వైరస్ బాధితులు ప్రధానంగా వాంతులు, విరేచనాలతో బాధపడుతుంటారని చెప్పారు. ఈ వైరస్ సాధారణమైందేనని, వైరస్ వ్యాప్తి చాలా వేగంగా ఉంటుందని వివరించారు. ఈ వైరస్ ను తొలిసారి 1968 లో అమెరికాలోని ఓహియో రాష్ట్రం నార్ వాక్ లోని ఓ స్కూలులో గుర్తించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఈ వైరస్ ను నోరో వైరస్ గా వ్యవహరిస్తున్నట్లు పేర్కొన్నారు. అమెరికాలో ఎక్కువగా ఆహారం ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుందని చెప్పారు. ఏటా ప్రపంచవ్యాప్తంగా 68.5 కోట్ల మంది ఈ వైరస్ బారిన పడుతుండగా.. అందులో 20 కోట్ల మంది ఐదేళ్లలోపు చిన్నారులేనని గణాంకాలు చెబుతున్నాయి. ఈ వైరస్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏటా 50 వేల మంది చిన్నారులు సహా 20 లక్షల మంది మృత్యువాత పడుతున్నారని సమాచారం.

## ప్రపంచ క్లీన్ ఎనర్జీలో ఏపీకి అగ్రస్థానం

మొదటి పేజి తరువాయి

ఈ చరిత్రాత్మక కార్యక్రమంలో తాను, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొన్నామని ముఖ్యమంత్రి తన ప్రకటనలో పేర్కొన్నారు. 2024 అక్టోబర్‌లో తమ ప్రభుత్వం ప్రారంభించిన సమీకృత క్లీన్ ఎనర్జీ పాలసీ ఫలాలను ఇస్తోందని, ఆనాడు తామిచ్చిన హామీకి అనుగుణంగా ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చడం గర్వకారణమైన మైలురాయి అని చంద్రబాబు అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా 10 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 83,000 కోట్లు) సమీకృత పెట్టుబడి వస్తోందని వివరించారు. ఈ పెట్టుబడిలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోనే 7.5 గిగావాట్ల సౌర, పవన విద్యుత్ సామర్థ్యం, 1 గిగావాట్ పంప్డ్ స్టోరేజ్ హైడ్రో ప్లాంట్లు కూడా ఏర్పాటవుతాయని తెలిపారు. ఇది రాష్ట్రంలో ఉన్న సమగ్రమైన క్లీన్ ఎనర్జీ వ్యవస్థకు నిదర్శనమని అన్నారు. ప్రపంచంలోనే ఈ తరహా ప్రాజెక్టు ఇదే మొదటిదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కాకినాడలో ఉత్పత్తి అయ్యే గ్రీన్ అమ్మోనియాను జర్మనీతో పాటు ఇతర ప్రపంచ దేశాల మార్కెట్లకు ఎగుమతి చేస్తారని వెల్లడించారు. దీనికి ఆంధ్రప్రదేశ్ వేదిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టుతో ప్రపంచ క్లీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానపరమైన మద్దతు, పారిశ్రామిక అనుకూల వాతావరణం వల్లే ఇలాంటి చరిత్రాత్మక ప్రాజెక్టులు రాష్ట్రానికి తరలివస్తున్నాయని చంద్రబాబు తన ప్రకటనలో వివరించారు.

## ప్రభుత్వ ఖజానాకు రూ.3.90 కోట్లు గండి

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చలాన్ల మొత్తాన్ని మార్చేసేవారు. భూ యజమానుల నుంచి పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేసి, ప్రభుత్వానికి మాత్రం ఎడిట్ చేసిన తక్కువ మొత్తాన్ని చెల్లించి, మిగిలిన డబ్బును కాజేశారు. ఈ విధంగా మొత్తం 1,080 డాక్యుమెంట్లను మోసపూరితంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు తేలింది. ఈ కేసు వివరాలను శుక్రవారం సున్‌ప్రీత్ సింగ్ మీడియాకు వివరిస్తూ "ప్రధాన నిందితులను బసవరాజు, జెల్లా పాండుగా గుర్తించాం. వీరి నుంచి రూ.63.19 లక్షల నగదు, రూ. కోటి విలువైన ఆస్తి పత్రాలు, ఒక కారు, ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నాం. నిందితుల బ్యాంకు ఖాతాల్లోని రూ. లక్ష సీజ్ చేశాం. పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి" అని తెలిపారు. ఈ స్కామ్‌కు సంబంధించి జనగామ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో మొత్తం 22 కేసులు నమోదు చేశారు. మొదట ఈ మోసంపై ఫిర్యాదు చేసిన శ్రీనాథ్‌కు కూడా ఈ కుంభకోణంలో ప్రమేయం ఉన్నట్లు తేలడంతో అతడిని కూడా అరెస్టు చేయడం గమనార్హం. పరారీలో ఉన్న నిందితులు పట్టుబడితే ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని పోలీసులు భావిస్తున్నారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం తుగ్లక్ పనులు చేస్తోంది

మొదటి పేజి తరువాయి

'సేవ్ సికింద్రాబాద్' ర్యాలీకి పోలీసులు అనుమతి నిరాకరించిన నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఎంజీ రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహం వరకు శాంతి ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారని మండిపడ్డారు. నగర అస్తిత్వాన్ని దెబ్బతీస్తుంటే ప్రజలకు నిరసన తెలిపే హక్కు లేదా అని ఆయన ప్రశ్నించారు. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తుగ్లక్ పనులు చేస్తోందని విమర్శించారు. సికింద్రాబాద్, హైదరాబాద్ నగరాలకు శతాబ్దాల చరిత్ర ఉందని అన్నారు. ఈ రెండు నగరాలు రెండు కళ్లు వంటివని, అలాంటిది వాటి ఐడెంటిటీని తొలగించాలని ముఖ్యమంత్రి చూస్తున్నారని ఆరోపించారు. అరెస్టులు చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు. కోర్టుకు వెళ్లి న్యాయం కోసం పోరాడతామని అన్నారు. రిపబ్లిక్ డేకు పది రోజుల ముందు తెలంగాణలో హక్కుల ఖూనీ జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని తిరుగుతున్న రాహుల్ గాంధీకి తెలంగాణలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుండటం కనిపించడం లేదా అని ప్రశ్నించారు. సికింద్రాబాద్ బిడ్డలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక సికింద్రాబాద్‌ను జిల్లాగా చేసే ఆలోచన చేస్తామని అన్నారు.

## మహారాష్ట్రలో సత్తా చాటిన మజ్లిస్..

మొదటి పేజి తరువాయి

గత కొన్నేళ్లుగా ఈ పార్టీ వివిధ రాష్ట్రాల్లో పోటీ చేస్తోంది. బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో పోటీ చేసి కొన్ని శాసన సభ స్థానాలను కూడా గెలుచుకుంది. తాజాగా మహారాష్ట్రలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఛత్రపతి శంభాజీనగర్, మాలేగావ్ కార్పొరేషన్‌లలో మజ్లిస్ పార్టీ మెరుగైన ఫలితాలు సాధించింది. ఛత్రపతి శంభాజీనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మజ్లిస్ పార్టీ రెండో స్థానంలో నిలువగా, మాలేగావ్‌లో అగ్రస్థానంలో నిలిచింది. శంభాజీనగర్‌లో పార్టీలో తలెత్తిన అసమ్మతి, తిరుగుబాట్లు, విమర్శలను అధిగమించి మజ్లిస్ పార్టీ 33 సీట్లు గెలుచుకుంది. 2015లో ఇక్కడ 24 సీట్లు గెలుచుకోగా, ఈసారి ఆ సంఖ్యను పెంచుకుంది. మాలేగావ్‌లో మొత్తం 84 వార్డులు ఉండగా, మజ్లిస్ పార్టీ 20 స్థానాల్లో గెలుపొంది మొదటి స్థానంలో నిలిచింది. బీజేపీ 18 స్థానాల్లో గెలిచి రెండో స్థానంలో నిలవడం గమనార్హం. ఇక్కడ ఇతరులు 35 స్థానాల్లో విజయం సాధించారు. ఈ ఫలితాలపై మహారాష్ట్ర మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీ ఇంతియాజ్ జలీల్ స్పందిస్తూ, మజ్లిస్ పార్టీ ఒక వర్గానికి చెందినదని భావించేవారికి ఈ ఫలితాలు గుణపాఠం అన్నారు. మజ్లిస్ పార్టీ కేవలం ముస్లింలకు చెందిన పార్టీ అనే వాదనను ఈ ఫలితాలు తప్పని నిరూపించాయని అన్నారు. ఎస్సీ, ఎస్టీలు సహా హిందువులు కూడా తమ పార్టీ తరఫున పోటీ చేసి విజయం సాధించారని ఆయన పేర్కొన్నారు.

## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీని తయారు చేస్తాం

మొదటి పేజి తరువాయి

అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. "గ్రీన్ అమ్మోనియా.. భవిష్యత్తులో పెను మార్పునకు నాంది. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి బాగా పెంచాలని ప్రధాని మోదీ కోరుతున్నారు. 2014లోనే మా ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీకి నాంది పలికింది. ఇప్పుడు గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియాకు నాంది పలికాం. కాకినాడలో ఏర్పాటయ్యేది ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ. 2027 జూన్ నాటికి మొదటి దశ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ మన రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ కానుంది. బొగ్గు వినియోగం వల్ల పర్యావరణం దెబ్బతింటోంది. కాలుష్యం వల్ల సముద్రంలోనూ పెను మార్పులు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు వెయ్యి కి.మీ సముద్ర తీరం ఉంది. 20 పోర్టులు ఏర్పాటు కానున్నాయి. ప్రపంచంలో ఎండ పుష్కలంగా ఉండేది మనదేశంలోనే. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ .. మన రాష్ట్రానికి వరం. మన సంస్కృతిని కాపాడుకుంటూనే టెక్నాలజీని వాడుకోవాలి. ఎంత ఎత్తుకు ఎదిగినా స్వగ్రామాన్ని మర్చిపోకూడదు. ఆలోచనలు ఆచరణలో పెట్టేవారు చాలా కొద్ది మందే ఉంటారు. వారిలో చలమలశెట్టి అనిల్ ఒకరు. చరిత్రను తిరగరాయడంలో తెలుగువాడు ముందున్నందుకు గర్వంగా ఉంది. ఆనాడు ఎన్టీఆర్ చొరవతో కాకినాడకు నాగార్జున ఫెర్టిలైజర్స్ కంపెనీ వచ్చింది. కాకినాడ గురించి భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా చర్చించుకుంటారు. ఇలాంటి పరిశ్రమలకు అనుకూలమైన పరిస్థితులన్నీ ఇక్కడ ఉన్నాయి. ప్రజలకు మేలు జరిగే ఆలోచనలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేస్తోంది. 2047 నాటికి మన రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తయారవుతుంది. గ్రీన్ అమ్మోనియా వల్ల వ్యవసాయ రంగానికి మేలు జరుగుతుంది. ప్రకృతి సేద్యం పెరగడమే అందరి ఆరోగ్యాలకు శ్రీరామ రక్ష. ఎరువులు, పురుగుమందుల వినియోగం బాగా తగ్గించాలి. గ్రీన్ అమ్మోనియాను ఏ దేశానికైనా ఎగుమతి చేసే అవకాశం ఉంది" అని సీఎం అన్నారు.

## బీహార్‌లో గెలిచాం.. బెంగాల్‌కు సమయం ఆసన్నమైంది

మొదటి పేజి తరువాయి

బెంగాల్ పర్యటనలో భాగంగా మాల్దాలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో మమతా బెనర్జీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను మమతా బెనర్జీ ప్రభుత్వం కొల్లగొడుతోందని మోదీ ఆరోపించారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి హింస, బుజ్జగింపు రాజకీయాలు కావాలని ఆయన విమర్శించారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన నొక్కి చెప్పారు. రాష్ట్రానికి అసలైన సవాల్ చొరబాటుదారులేనని మోదీ పేర్కొన్నారు. చొరబాట్లను అరికట్టడంలో తృణమూల్ ప్రభుత్వం విఫలమైందని ఆయన దుయ్యబట్టారు. మాల్దా, ముర్షిదాబాద్ వంటి ప్రాంతాల్లో అల్లర్లు చెలరేగడానికి చొరబాట్లే కారణమని ఆయన ఆరోపించారు. బెంగాల్ రాష్ట్రానికి వరద సహాయ నిధులను కేంద్రం 40 సార్లు అందించినా, ఆ నిధులు అసలైన లబ్ధిదారులకు చేరలేదని ప్రధానమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. బెంగాల్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చే బీజేపీ ప్రభుత్వం ఇక్కడ అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తున్నారని ఆయన అన్నారు.

### గణతంత్ర దినోత్సవం.. ఉగ్రవాద ముప్పుపై
## నిఘా వర్గాల హెచ్చరిక

ఢిల్లీ: ఈ సంవత్సరం గణతంత్ర దినోత్సవ వేడుకలను లక్ష్యంగా చేసుకుని ఖలిస్థానీ, బంగ్లాదేశ్ కేంద్రంగా ఉన్న ఉగ్రవాద సంస్థలు దాడులకు ప్రణాళికలు రచిస్తున్నట్లు నిఘా వర్గాలు హెచ్చరించాయి. హర్యానా, ఢిల్లీ-ఎన్‌సీఆర్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో ఉగ్ర నెట్‌వర్క్‌ను విస్తరిస్తున్నట్లు సమాచారం ఉందని, అక్కడ హైఅలర్ట్ ప్రకటించినట్లు తెలిపారు. దేశ అంతర్గత భద్రతను దెబ్బతీయడానికి ఖలిస్థానీ, బంగ్లాదేశ్ కేంద్రంగా పనిచేస్తోన్న ఉగ్రవాద సంస్థలు స్థానిక గ్యాంగ్‌స్టర్లను ఉపయోగించుకుంటున్నాయని పేర్కొన్నాయి. గత ఏడాది ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో కారు బాంబు పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ఢిల్లీతో పాటు ప్రముఖ నగరాలు, ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేశారు. పంజాబ్‌కు చెందిన గ్యాంగ్‌స్టర్లు విదేశాల నుంచి పనిచేస్తున్న ఖలిస్తానీ, రాడికల్ హ్యాండ్లర్లకు సహకరిస్తున్నారని ఇంటెలిజెన్స్ వర్గాలు తెలిపాయి. "ఉగ్రవాద సంస్థలు తమ ఎజెండాను ముందుకు తీసుకెళ్లడానికి, అంతర్గత భద్రతను దెబ్బతీసేందుకు క్రిమినల్ నెట్‌వర్క్‌లను ఉపయోగించుకుంటున్నాయి" అని పేర్కొన్నాయి.

### ముప్పు ఎదురయ్యే అవకాశం: విమానయాన
## సంస్థలకు అమెరికా ఏవియేషన్ సంస్థ హెచ్చరిక

ఢిల్లీ: మెక్సికోపై దాడి చేయడానికే అమెరికా విమానయాన సంస్థలకు ఆ దేశ ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఏఏ) నోటీసులు జారీ చేసిందా? అనే వాదనలు వినిపిస్తున్నాయి. తన విమానయాన సంస్థలకు ఎఫ్ఏఏ హెచ్చరికలు జారీ చేసింది. మెక్సికో, సెంట్రల్ అమెరికా, పనామా సహా తూర్పు పసిఫిక్ మహా సముద్రంలోని కొన్ని ప్రాంతాల గగనతలం మీదుగా ప్రయాణిస్తున్నప్పుడు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించింది. సైనిక కార్యకలాపాల నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో ముప్పు ఎదురయ్యే అవకాశం ఉందని విమానయాన సంస్థలను హెచ్చరించింది. 60 రోజుల వరకు ఈ నోటీసు అమల్లో ఉంటుందని తెలిపింది. విమానం ఎంత ఎత్తులో ఉన్నా, ల్యాండింగ్, టేకాఫ్ దశల్లో ఉన్నప్పటికీ వాటికి ముప్పు ఎదురయ్యే ప్రమాదం ఉంటుందని నోటీసుల్లో పేర్కొంది. సాధారణంగా సమీప ప్రాంతాల్లో యుద్ధం లేదా ఉద్రిక్త పరిస్థితులు ఉన్న సమయాల్లో ఇలాంటి నోటీసులు జారీ చేస్తారు. మెక్సికోలో ఉన్న మాదకద్రవ్యాల ముఠాలు, స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తామంటూ ఇటీవల ట్రంప్ హెచ్చరించారు. మెక్సికో, క్యూబా, కొలంబియా వంటి దేశాలు మాదకద్రవ్యాలను తయారు చేస్తూ అమెరికాలోకి అక్రమంగా సరఫరా చేస్తున్నాయని ట్రంప్ ఆరోపించారు. ఈ క్రమంలో ఎఫ్ఏఏ హెచ్చరికలు జారీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

### ఇండోనేషియా తీరుతో భారత్ అలర్ట్..
## తెరపైకి పాక్ జేఎఫ్-17 జెట్లు

ఢిల్లీ: భారత్‌తో 450 మిలియన్ డాలర్ల విలువైన బ్రహ్మోస్ క్షిపణి ఒప్పందం తుది దశకు చేరుకున్న తరుణంలో ఇండోనేషియా మరోవైపు పాకిస్థాన్‌తో ఫైటర్ జెట్ల కొనుగోలు కోసం చర్చలు జరపడం ఢిల్లీని అప్రమత్తం చేసింది. పాకిస్థాన్-చైనా సంయుక్తంగా అభివృద్ధి చేసిన జేఎఫ్-17 థండర్ ఫైటర్ జెట్లపై జకార్తా ఆసక్తి చూపడంపై భారత రక్షణ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇటీవల ఇండోనేషియా రక్షణ మంత్రి స్జాఫ్రీ స్జాంసోద్దీన్ పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో పర్యటించారు. అక్కడ పాక్ వైమానిక దళ చీఫ్, ఎయిర్ చీఫ్ మార్షల్ జహీర్ అహ్మద్ బాబర్ సిద్ధూతో సమావేశమయ్యారు. ఈ భేటీలో సుమారు 40 జేఎఫ్-17 బ్లాక్-III ఫైటర్ జెట్లు, డ్రోన్లు, ఇతర సైనిక వ్యవస్థల కొనుగోలుపై చర్చలు జరిపినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ వార్తలతో భారత వ్యూహాత్మక వర్గాల్లో కలవరం మొదలైంది. ఈ నేపథ్యంలో ఈ వార్తలపై ఇండోనేషియా రక్షణ శాఖ స్పందించింది. పాక్‌తో చర్చలు సాధారణ రీతిలోనే జరిగాయని, ఇరు దేశాల మధ్య రక్షణ సహకారంపై మాత్రమే మాట్లాడామని స్పష్టం చేసింది. ఎలాంటి కీలక నిర్ణయాలు తీసుకోలేదని ఇండోనేషియా రక్షణ శాఖ ప్రతినిధి, బ్రిగేడియర్ జనరల్ రికో రికార్డో సిరైత్ తెలిపారు. భారత్‌ను ఇండోనేషియా కీలక వ్యూహాత్మక భాగస్వామిగా పరిగణిస్తున్న సమయంలోనే, పాకిస్థాన్‌తో రక్షణ ఒప్పందాలకు మొగ్గు చూపడం గమనార్హం. ఒకేసారి రెండు దేశాలతో చర్చలు జరపడం ద్వారా ఇండోనేషియా తన సైనిక అవసరాల కోసం అన్ని మార్గాలను అన్వేషిస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కొత్త పరిణామాలు భారత్-ఇండోనేషియా బ్రహ్మోస్ ఒప్పందంపై ఎలాంటి ప్రభావం చూపుతాయో వేచి చూడాలి.

## దేశానికే దిక్సూచి.. 'స్వర్ణ' చంద్రగిరి

తిరుపతి: తిరుపతి జిల్లాలోని చంద్రగిరి మండలాన్ని దేశానికే ఆదర్శంగా నిలిచేలా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే సత్ఫలితాలనిచ్చిన స్వర్ణ కుప్పం, స్వర్ణ నారావారిపల్లె స్ఫూర్తితో.. ఇప్పుడు 'స్వర్ణ చంద్రగిరి' పేరుతో అభివృద్ధి ప్రణాళికను ప్రకటించారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా, సుస్థిరాభివృద్ధి సాధించేలా ఈ ప్రణాళికను అమలు చేయాలని ఆయన గురువారం జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.

#### నారావారిపల్లె.. ప్రగతికి ఆనవాలు

గతేడాది సంక్రాంతి పండగ నాడు కందులవారిపల్లె, చిన్న రామాపురం, ఎ.రంగంపేట గ్రామాలను ఎంపిక చేసి 'స్వర్ణ నారావారిపల్లె' కార్యక్రమానికి సీఎం అంకురార్పణ చేశారు. కేవలం ఏడాది కాలంలోనే ఈ ప్రాజెక్టు అద్భుత ఫలితాలను సాధించింది. ఈ గ్రామాల్లోని ప్రతి ఇంటిపై వంద శాతం సౌర ఫలకాలను అమర్చారు. తద్వారా ఇంధన స్వయం సమృద్ధిని సాధించి, ప్రతి ఇంటికీ ఉచితంగా విద్యుత్ వెలుగులు అందిస్తున్నారు. దేశంలోనే వంద శాతం సోలారైజేషన్ సాధించిన గ్రామంగా నారావారిపల్లె రికార్డు సృష్టించింది. శాస్త్రీయ పద్ధతుల్లో పాడిపరిశ్రమను నిర్వహించడం, ప్రకృతి సేద్యం విస్తరణ వంటి చర్యలతో ప్రజల తలసరి ఆదాయం ఏకంగా 20 శాతం పెరిగింది.

సంక్షేమం- నైపుణ్యం జోడెద్దులుగా..

ఆదాయం పెంచడమే కాకుండా, జీవన ప్రమాణాల పెంపుపై ప్రభుత్వం దృష్టి సారించింది. మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేలా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందజేస్తున్నారు. మౌలిక సదుపాయాల కల్పనతో ఏడాదిలోనే గ్రామాల రూపురేఖలు మారిపోయాయి.

ఏడాదిలోగా లక్ష్య సాధన

స్వర్ణ నారావారిపల్లె విజయవంతం కావడంతో, ఆ స్ఫూర్తిని చంద్రగిరి మండలం అంతటా విస్తరించాలని సీఎం నిర్ణయించారు. కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో గురువారం నిర్వహించిన సమీక్షలో సీఎం మాట్లాడుతూ.. ఏడాదిలోపు అభివృద్ధి లక్ష్యాలను సాధించి చంద్రగిరిని దేశానికే దిక్సూచిగా నిలపాలని ఆదేశించారు. స్వల్ప కాలంలోనే ఆశించిన ఫలితాలను రాబట్టిన జిల్లా యంత్రాంగాన్ని, ప్రజాప్రతినిధులను అభినందించారు.

### ఇన్‌ఫ్లుయెన్సర్ల 'లక్కీడ్రా' ప్రకటనలు..
## హెచ్చరించిన సజ్జనార్

హైదరాబాద్: సామాజిక మాధ్యమాల్లో లక్కీ డ్రా పేరుతో జరుగుతున్న మోసాలపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పందించారు. "రీల్స్‌లో బిల్డప్... రియాల్టీలో ఫ్రాడ్, లక్కీ డ్రా ఇన్‌ఫ్లుయెన్సర్ల పట్ల జాగ్రత్త" అంటూ 'ఎక్స్' వేదికగా హెచ్చరించారు. లక్కీ డ్రా పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారంటూ ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఇన్‌ఫ్లుయెన్సర్లను విశ్వసించవద్దని ప్రజలకు సూచించారు. కొంతమంది ఇన్‌ఫ్లుయెన్సర్లు కార్లు, బైకులు, ప్లాట్లు, డీజేలు ఇస్తామని లక్కీ డ్రాల పేరుతో మోసాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ల దందా ఆగిపోవడంతో లక్కీ డ్రాలు అంటూ కొత్త వేషాలతో ఇన్‌ఫ్లుయెన్సర్లు దర్శనమిస్తున్నారని వెల్లడించారు. అమాయకపు ప్రజల ఆశలను ఆసరాగా చేసుకుని నిండా ముంచుతున్నారని, అలాంటి ఇన్‌ఫ్లుయెన్సర్లపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ది ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ యాక్ట్-1978 ప్రకారం లక్కీ డ్రాల పేరుతో మోసం చేసే ఇన్‌ఫ్లుయెన్సర్లపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మోసాలకు పాల్పడేవారు సెలబ్రిటీలైనా, సోషల్ మీడియా స్టార్లు అయినా సరే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పాప్యులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవని అన్నారు.

## స్టార్టప్ రంగంలో ప్రపంచానికి నాయకత్వం వహించాలి

ఢిల్లీ: భారత దేశంలో స్టార్టప్ సంస్థలు తయారీ, డీప్ టెక్నాలజీ రంగాలపై దృష్టి పెట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఇక్కడ భారత మండపంలో 'స్టార్టప్ ఇండియా' పదో వార్షికోత్సవంలో మాట్లాడారు. ఈ సందర్భంగా దేశ ఆర్థిక భవిష్యత్తుకు స్టార్టప్‌లు కీలకమని పేర్కొన్నారు. ఈ రంగంలో ప్రపంచానికి భారత్ నాయకత్వం వహించాలని.. ఇదే యువత లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. "పదేళ్ల క్రితం దేశంలో 500 అంకుర సంస్థలు ఉంటే, ప్రస్తుతం 2 లక్షల పైనే ఉన్నాయి. 2014లో నాలుగు యూనికార్న్‌లు మాత్రమే ఉంటే ఇప్పుడు వాటి సంఖ్య 125కు చేరుకుంది. ఈ విజయగాథను ప్రపంచం ఆశ్చర్యంతో చూస్తోంది. ఇందులో మహిళల పాత్ర కూడా ఉంది. 45 శాతం స్టార్టప్‌లలో స్త్రీల భాగస్వామ్యం ఉంది. ప్రస్తుత యువత అందరూ నడిచిన సౌకర్యవంతమైన దారుల్లో ప్రయాణించటానికి ఇష్టపడటం లేదు. కొత్త దారులను సృష్టించుకుంటోంది. అందుకోసం సాహసాలు చేస్తోంది. ఈ విషయంలో ప్రభుత్వం కూడా మీ వెంట ఉంటుంది. మీ సామర్థ్యాలపై మాకు నమ్మకం ఉంది. మీ ధైర్యం, విశ్వాసమే.. దేశ భవిష్యత్తుకు కీలకం. వచ్చే పదేళ్లలో స్టార్టప్ ట్రెండ్స్‌లలో, సాంకేతికతలో ప్రపంచానికి మనదేశం నాయకత్వం వహించాలి. ఇదే మన లక్ష్యం కావాలి. కొత్త ఆలోచనలపై దృష్టి పెట్టాలి. ఉదాహరణ కృత్రిమ మేధ (ఏఐ). ఈ ఏఐ విప్లవంలో మనం ఎంత ముందుంటే అంత లాభం. స్వదేశీ ప్రతిభతో భారత సర్వర్లలో ఏఐ రూపకల్పన జరిగేలా కృషి చేస్తున్నాం. సెమీ కండక్టర్లు, డేటా సెంటర్లు, గ్రీన్ హైడ్రోజన్, ఇత రంగాల్లోనూ ఇలాంటి కృషే జరుగుతోంది" అని మోదీ పేర్కొన్నారు.

## ట్రాన్స్ జెండర్లకు 100 శాతం సబ్సిడీతో పునరావాస పథకం కొరకు దరఖాస్తుల ఆహ్వానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలోని ట్రాన్స్ జెండర్ల ఆర్థిక పునరావాసం కోసం 100 శాతం సబ్సిడీతో కూడిన స్వయం ఉపాధి పథకానికి దరఖాస్తులు ఆహ్వా నిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ వేల్పుల విజేత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద అర్హులైన 8 మంది ట్రాంజెండర్లకు ఒక్కొక్కరికి 75 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందజేస్తారని 18 నుండి 55 ఏళ్ల మధ్య వయస్సు ఉండి జిల్లా కలెక్టర్ ద్వారా జారీ చేసిన గుర్తింపు కార్డు కలిగిన వారు ఈ పథకానికి అర్హులని తెలిపారు. వారి ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ 1,50,000 లు , పట్టణ ప్రాంతంలో రూ 2,00,000 లు లోపు ఉండాలని ఆసక్తి గలవారు జిల్లా సంక్షేమ అధికారి వారి కార్యాలయంలో లభించు దరఖాస్తు ఫారం పొంది అవసరమైన పత్రాలతో జనవరి 25వ తారీకు లోపు కలెక్టరేట్లోని జిల్లా సంక్షేమ కార్యాలయం రూమ్ నెంబర్ ఎస్ 31 వివి పాలెం నందు సమర్పించాలని వారు సూచించారు. గత ఐదేళ్లలో ఎలాంటి ప్రభుత్వ సబ్సిడీ పొందని వారికి సంబంధిత పనిలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు.

## గృహ జ్యోతి పథకం కోసం ఎదురు చూపులు




నేటి శుభోదయ వికారాబాద్ 17 జనవరి : వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలో గృహ జ్యోతి పథకం గురించి అడిగితే కనీస స్థాయి సమాచారం కూడా ఇవ్వలేని పరిస్థితి కనిపిస్తోంది. పథకంలో జరిగిన పొరపాట్లను సరిచేసుకునేందుకు మార్పులు--చేర్పులు (ఎడిట్) చేసుకునే అవకాశం ఉందా అని లబ్ధిదారులు ప్రశ్నిస్తే, సంబంధిత అధికారులు “ఎడిట్ అవకాశం లేదు” అనే సమాధానంతో తప్పించుకుంటున్నారు. అయితే ఇదే విషయంపై సంబంధిత మంత్రి అసెంబ్లీలో గృహ జ్యోతి పథకానికి మార్పులు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని ప్రకటించినా, ఆ హామీ క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. ఈ పథకం అందని అర్హులైన ప్రజలు గత రెండు సంవత్సరాలుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతూ నిరాశతో ఎదురు చూస్తున్నారు. ప్రతి సారి అధికారులు సరైన స్పష్టత ఇవ్వకపోవడంతో వారి సమస్యలు అలాగే నిలిచిపోయాయి. ప్రభుత్వ ప్రకటనలకు, కార్యాలయాల్లో అమలవుతున్న పరిస్థితులకు మధ్య ఉన్న ఈ వ్యత్యాసం వల్ల పేద ప్రజలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. గృహ జ్యోతి పథకం తమకు అందుతుందన్న ఆశతో ఎదురుచూస్తున్న లబ్ధిదారుల బాధను ప్రభుత్వం, సంబంధిత అధికారులు అర్థం చేసుకుని, స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి, ఎడిట్ అవకాశం కల్పించి వెంటనే సమస్యకు పరిష్కారం చూపాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వికారాబాద్ పారిశుద్ధ కార్మికులకు నిత్యవసర వస్తువులు పంపిణీ



నేటి శుభోదయ వికారాబాద్ 17 జనవరి : తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా వికారాబాద్ పురపాలక పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులు మరియు కార్యాలయ సిబ్బందికి దుస్తులు, సబ్బులు, కొబ్బరి నూనె, టూత్ బ్రష్, పేస్ట్, అప్రాన్స్, చెప్పులు వంటి నిత్యావసర వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా కార్మికుల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల పాలకులు కలిగిన బాధ్యతాభావం స్పష్టంగా వెల్లడైంది. రోజూ కష్టమైన మరియు ప్రమాదభరితమైన పనులు చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పారిశుద్ధ కార్మికులకు ఇటువంటి సహాయం అందించడం వల్ల వారి ఆత్మవిశ్వాసం మరింత పెరిగి, విధుల పట్ల నిబద్ధతతో పాటు ఉత్సాహం కూడా పెరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించడంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఏసుదాసు కీలక పాత్ర పోషించగా, సానిటరీ జవాన్లు బాబా, వినోద్ కుమార్‌తో పాటు పలువురు పారిశుద్ధ కార్మికులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తం మీద కార్మికుల సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని చేపట్టిన ఈ కార్యక్రమం అందరి ప్రశంసలను పొందింది.

## లాటరీ పద్ధతి ద్వారా మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు

### - జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ




ఖమ్మం, నేటి శుభోదయ ::: లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలోని 5 మున్సిపాలిటీల్లో మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు చేసినట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఇంచార్జి కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళలకు రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ప్రతి మున్సిపాలిటీకి సంబంధించి వార్డుల వారీగా రిజర్వేషన్ స్థితిగతులను తెలుపుతూ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సత్తుపల్లి, మధిర, ఏదులాపురం, వైరా, కల్లూరు మున్సిపాలిటీలలో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ





లాటరీ పద్ధతి ద్వారా ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ వారీగా మహిళలకు కేటాయించే వార్డులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు, ఎలక్షన్ సెక్షన్ డిటి అన్సారీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఓపిఎ ఆధ్వర్యంలో సమావేశం



నేటి శుభోదయ ప్రతినిధి 17 జనవరి: ఎన్ఓపిఎ నాయి బ్రాహ్మణ అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 16-01-2026 న మహబూబాబాద్ లైన్స్ భవనంలో సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి కరీంనగర్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నాయి బ్రాహ్మణ జిల్లా మరియు మండల కమిటీలను ఎన్ఓపిఎ ఆహ్వానించింది. గత 13 సంవత్సరాలుగా నిరంతరంగా ప్రతి సంవత్సరం ఎన్ఓపిఎ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తూ వస్తుండగా, ఈ సందర్భంగా ఎన్ఓపిఎ 2026 క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం పదవ తరగతి, ఇంటర్ మరియు ఇతర పోటీ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ-విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. అలాగే గ్రామపంచాయతీ సర్పంచులుగా, వార్డు సభ్యులుగా పోటీ చేసిన మరియు నామినేటెడ్ అభ్యర్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణ ఐక్యవేదిక గౌరవ సలహాదారు లింగంపల్లి అప్పారావు వేదికపై మాట్లాడుతూ, తెలంగాణ మరియు ఆంధ్ర రాష్ట్రాల్లో నాయి బ్రాహ్మణుల జనాభాకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఇప్పటివరకు కనీసం ఒక ఎమ్మెల్యే, ఒక ఎంపీ లేదా ఒక ఎమ్మెల్సీ కూడా లేకపోవడం వల్ల సమాజం రాజకీయంగా పూర్తిగా వెనుకబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి పరిష్కారంగా అందుబాటులో ఉన్న ఏ ఒక్క రాజకీయ అవకాశాన్నీ వదిలిపెట్టకుండా ఎన్నికల్లో పోటీ చేయాలని, ఇందుకోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ ఐక్యంగా సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. గత గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచులుగా, వార్డు సభ్యులుగా గెలిచిన వారు మరియు పోటీ చేసిన వారు భవిష్యత్తులో మరింత ధైర్యంగా ముందుకు రావాలని సూచించారు.

# బూర్గంపాడు సి హెచ్ సి ఆసుపత్రి చరిత్రలో మొట్టమొదటి సిజేరియన్ ఆపరేషన్ చేసిన వైద్యులు

**జిల్లాలోని అన్ని ఆసుపత్రులలో ప్రసూతి సేవలు, ప్రసూతి వైద్యులనీ నియమించి జిల్లా నలుమూలల ప్రసూతి సేవలు అందిస్తున్న జిల్లా టీవీవీపీ అధికారులు ఆసుపత్రి పురోగతి పై హర్షం వ్యక్తం చేసిన ఎం ఎల్ ఏ పాయం, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ , డీసీ హెచ్ ఎస్ డా.రవి బాబు, స్థానిక ప్రజలు**



కొత్తగూడెం, బూర్గంపాడు, నేటి శుభోదయ ::: బూర్గంపాడు ఆసుపత్రి చరిత్రలో మొట్టమొదటి సీజేరియన్ (పెద్దాపెరేషన్) చేసి ఆసుపత్రి వైద్యులు చరిత్ర సృష్టించారు. సారపాక కి చెందిన బానోత్ మమత అనే 26 ఏళ్ల మహిళకి మొదటి కాన్పు సీజేరియన్ కాగా రెండో కాన్పు కోసం బూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవశీ కోసం చేరగా పరీక్షించిన ప్రసూతి వైద్యురాలు డా అనూష లక్ష్మి నేడు సిజేరియన్ ఆపరేషన్ చేసి పండంటి 3 కేజీల మగబిడ్డకు పురుడుపోసారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు. గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గా ఉన్న ఆసుపత్రి ని 2022 లో వైద్య విధాన పరిషత్ లోకి 30 పడకల ఆసుపత్రి గా మార్చారు. కాకపోతే 30 పడకల కి సరిపడా భవనం, మౌలిక సదుపాయాలు మంజూరు కాలేదు. స్థానిక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు సూచన మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా చొరవ చూపి ఆసుపత్రికి కావలసిన మౌలిక సదుపాయాలు, ఆపరేషన్ థియేటర్ కి అవసరమైన పనిముట్లు సమకూర్చారు. జిల్లా ఆసుపత్రుల ప్రధాన సమన్వయ అధికారి డాక్టర్ రవి బాబు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గతం లో ఇద్దరు ఎంబీబీఎస్ వైద్యులను, ఇటీవలే ఒక ప్రసూతి వైద్యురాలిని నియమించారు. అలాగే 24 గంటల వైద్య సదుపాయాలు, రక్త పరీక్షల యంత్రాలు, డెంటల్ పరికరాలు ఏర్పాటు చేశారు. వైద్యులు అందుబాటులో లో ఉండడం తో రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. సుమారు రెండు కోట్ల డీఎంఎఫ్టీ నిధులతో నూతన ఆసుపత్రి భవంతి ని ఆరునెలల క్రితం స్థానిక ఎం ఎల్ ఏ ప్రారంభించగా నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఆసుపత్రికి లో మొట్టమొదటి సీజేరియన్ ఆపరేషన్ జరగడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

### మెరుగైన సేవలు అందించేందుకు కృషి-ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముక్కంటేశ్వరావు

గత ఒక సంవత్సరం నుండి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు విజయవంతంగా జరుగుతున్నాయని,ఇప్పుడు పెద్దపరేషన్ చేయడం వల్ల పరిసర గ్రామాల ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ అవుతున్నాయని, సేవలు మెరుగు పరచడానికి ఎం ఎల్ ఏ పాయం వెంకటేశ్వర్లు,జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారని, డీసీఎచ్ఎస్ రవి బాబు నిరంతర పర్యవేక్షణ లో అన్ని విధాలుగా ఆసుపత్రి ని అభివృద్ధి చేస్తున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముక్కంటేశ్వరావు తెలిపారు.

### సేవలు మరింత విస్తృతం చేస్తాం : డీసీ హెచ్ ఎస్ రవి బాబు

ఇటీవలే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చర్ల మరియు జిల్లాలో ఇతర వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల పనితీరును రాష్ట్ర సచివాలయం లో సమీక్షించి వైద్య సిబ్బంది ని జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్య సేవలను ప్రత్యేకంగా అభినందించారనీ,ఏ జిల్లా లో లేని విధంగా ఈ ఆపరేషన్ తో జిల్లాలో లోని ఉన్న ఏడు వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో సైతం ఆపరేషన్ థియేటర్ సేవలు, ప్రసూతి సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చినట్టు అయిందని డీసీ ఎచ్ ఎస్ రవి బాబు తెలిపారు. త్వరలోనే బుర్గంపాడు లో డయాలిసిస్ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని అతి త్వరలోనే నూతన ఆసుపత్రి భవంతి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. బుర్గంపాడు ప్రజలు సిజేరియన్ ఆపరేషన్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఇక లేదని ఆయన చెప్పారు. ఈ ఆపరేషన్ లో ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు పిల్లల వైద్య నిపుణులు డా ముక్కంటేశ్వరావు, ప్రసూతి వైద్యురాలు అనూష లక్ష్మి, మత్తు డాక్టర్ డా రామ్ ప్రసాద్,నర్సింగ్ ఆఫీసర్ రేవతి,కరుణశ్రీ, పద్మ,జ్యోతి, నర్సింహ , కవిత ఇతర సిబ్బంది పాల్గొనగా, ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు, ఎంపీ బలరాం నాయక్, టీవీవీపీ రాష్ట్ర కమీషనర్ డా అజయ్ కుమార్ , జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ , డిసిహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు సిబ్బంది ని అభినందించారు.

## మహేశ్వరం మోడల్ స్కూల్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 17:): తెలంగాణ మోడల్ స్కూల్ మహేశ్వరంలో 6వ తరగతిలో 100 సీట్లు, 7,8,9,10 తరగతుల్లో ఖాళీ సీట్ల భర్తీకి ఆసక్తి గల విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి.

**మా ప్రత్యేకతలు:**

ఇంగ్లీషు మీడియంలో నాణ్యమైన విద్యాబోధన అర్హత, అనుభవం గల ఉపాధ్యాయ బృందం ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫారం పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా ప్రత్యేక స్టడీ మెటీరియల్ (అభ్యాస దీపికలు) ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, బయాలజీ, మ్యాథ్స్ సబ్జెక్టులకు ప్రత్యేక ల్యాబ్ లు. విశాలమైన తరగతి గదులు, ఆటల మైదానం వందలాది పుస్తకాలతో విశాలమైన గ్రంథాలయం డిజిటల్ క్లాస్ రూంలు, కంప్యూటర్ ల్యాబ్ అర్హత గల ఎస్సీ, ఎస్సీ, బీసి విద్యార్థులకు స్కాలర్షిప్ లు విద్యార్థులకు చదువుతోపాటు ఆటల్లో శిక్షణ, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి ఆటల పోటీల్లో ప్రాతినిధ్యం సాంస్కృతిక కార్యక్రమాలు మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో జరిగే వివిధ రకాల పోటీల్లో విద్యార్థుల విజయాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి (అల్ రౌండ్ డెవలప్మెంట్) కోసం ఎల్లవేళలా కృషి

**ముఖ్యమైన తేదీలు: ఆన్ లైన్ దరఖాస్తులు**

**ప్రారంభం: 28.01.2026**

దరఖాస్తులకు చివరి తేది: 28.02.2026
పరీక్ష తేది: 19.04.2026 ఆదివారం




పరీక్ష జరుగు స్థలం: తెలంగాణ మోడల్ స్కూల్, మహేశ్వరం
పరీక్షల సమయం: 6వ తరగతి -- ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు 7 -- 10 తరగతులు: మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు
దరఖాస్తు ఫీజు: ఓసి విద్యార్థులకు రూ. 200 బిసి/ ఎస్.సి/ఎస్టీ / వికలాంగులు / ఇడబ్ల్యుఎస్ విద్యార్థులకు రూ. 125

వెబ్ సైట్ https://tgms.telangana.gov.in ద్వారా ఆన్ లైన్ దరఖాస్తుచేయాలి. పై సమాచారాన్ని మీ పత్రికలో ప్రచురించాల్సిందిగా కోరుతున్నాం. గోపి,ప్రిన్సిపాల్ తెలంగాణ మోడల్ స్కూల్ మహేశ్వరం

## వైరా మున్సిపాలిటీ చైర్ పర్సన్ పదవి జనరల్ మహిళకు రిజర్వుడ్

### వార్డు రిజర్వేషన్ ఖరార్

### అత్యధికంగా 6 వార్డులు జనరల్ మహిళలకు కేటాయింపు




వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ చైర్ పర్సన్ పదవి జనరల్ మహిళలకు రిజర్వ్ అయింది అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 20 వార్డు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి మున్సిపాలిటీలు అత్యధికంగా ఆరు వార్డులు జనరల్ మహిళలకు రిజర్వేషన్ కావడం విశేషం నాలుగు వార్డు జనరల్ కు రెండు వార్డులు బీసీ మహిళలకు మరో రెండు వార్డులు ఎస్సీ మహిళలకు రిజర్వ్వయ్యాయి. మూడు వార్డులు ఎస్సీ జనరల్ రెండు వార్డులు బీసీ జనులకు ఒక వార్డు ఎస్టి జనరల్ కు రిజర్వ్ చేశారు. 20 వార్డులో రిజర్వేషన్లు ఈ విధంగా ఉన్నాయి. ఒకటో వార్డు ఎస్సీ జనరల్ రెండో వార్డ్ జనరల్ మహిళ మూడో వార్డు జనరల్ నాలుగో వార్డ్ ఎస్సీ మహిళ ఐదో వార్డు జనరల్ ఆరో వార్డు జనరల్ మహిళ ఏడో వార్డ్ఎస్సీ జనరల్ ఎనిమిదవ వార్డు జనరల్ 9వ వార్డు బీసీ జనరల్ పదో వార్డ్ ఎస్సీ జనరల్ 11వ వార్డు జనరల్ 12 13 వార్డులో జనరల్ మహిళ 14 అవార్డు ఎస్టి జనరల్ 15 జనరల్ మహిళ 16 అవార్డు బీసీ జనరల్ 17 18 వ వార్డులు బీసీ మహిళ 19వ వార్డు జనరల్ మహిళ 20 వార్డు ఎస్సీ మహిళలకు రిజర్వ్ అయ్యాయి. మున్సిపల్ ఎన్నికకు సంబంధించిన రిజర్వేషన్ విడుదల కావడంతో రాజకీయ పార్టీలోని ఆశవాహులు పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్నారు.

## జై భీమ్ డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ మరియు కె వి స్కూల్ ఆటో డ్రైవర్స్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి సాయం




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 17 (నేటి శుభోదయ)భువనగిరి పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ గుండె గళ్ళ శ్రీనివాస్ ఈనెల తొమ్మిదో తారీఖున అనారోగ్యంతో మరణించారు నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు జై భీమ్ డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ తరపున వారి దశదినకర్మకు డెబ్బై ఐదు కిలోల బియ్యం పది యెను కిలోల మంచినూనె అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాయపాక పరమేశ్వర్, ఉపాధ్యక్షులు తూముకుంట వెంకటేష్, నల్లవెల్లి సంతోష్ కుమార్,కోశాధికారి పాదం రమేష్, కార్యదర్శి కట్ల కిషన్,మరియు కార్యవర్గ సభ్యులు తోట వేణు, ఎండి చాంద్, మంద వెంకటేష్, దేశపాక శ్రీనివాస్, ఎండి ఆజం పాషా మంద గోవిందరాజ్ రాంపల్లి వెంకటేష్, తోట వేణు, గుండెల మల్లేష్, చేగురి నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## కల్వకోల్ కేకే బస్తి లో సిసి రోడ్లు ప్రారంభించిన సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 17:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని కల్వకోల్ గ్రామసంబంధిత అమ్మేటే గ్రామం కె. కె బస్తీ లో సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మరియు మాజీ సర్పంచ్ థామస్ రెడ్డి ఆధ్వర్యంలో సీ. సీ రోడ్డు ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క సీ. సీ రోడ్డు వేయడానికి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పులిమామిడి జనార్దన్ గౌడ్, వార్డు సభ్యులు తిరుమలి యాదయ్య, ఎర్ర భాను ప్రసాద్, బొజ్జం మల్లేష్ యాదవ్, బొజ్జం శ్రీనివాస్,గుడెపు కుమార్, బొజ్జం శివకుమార్ , కొండని శేఖర్ మరియు గ్రామ పెద్దలు ఆరడి వెంకటేష్ యాదవ్,గాదె శౌరెడ్డి,పల్లెర్ల ఆరోగ్య రెడ్డి,గాదె లూర్దు రెడ్డి,పల్లెర్ల రాజప రెడ్డి,తుమ్మ ప్రశాంత్ రెడ్డి,తుమ్మఇన్న రెడ్డి,గాదె వినోద్ రెడ్డి,గాదె బాల్ రెడ్డి,పల్లెర్ల చిన్నపు రెడ్డి బక్కని అశోక్, జగన్, కృష్ణ, శంకరయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### యంజాల నరసింహ- యాదగిరి కుటుంబాలను

## పరామర్శించిన మందకృష్ణ మాదిగ





( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 17:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలోని జెల్ పల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యంజాల నరసింహ మరణ వార్త తెలుసుకున్న మందకృష్ణ మాదిగ నరసింహ ఇంటికి వచ్చి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఎమ్మార్పీఎస్ కుటుంబ సభ్యులకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మెస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగల బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్తూరు రమేష్ మద్దిలేటి మాదిగ ఎస్.కె అఫ్జల్ జి ఆర్ దానయ్య వై శివకుమార్ జంగయ్య మహేందర్ ప్రవీణ్ యాదగిరి దర్శన్ రాకేష్ చిన్ని బి కుమార్ వెంకటేష్ సురేష్ ఆనంద్ మహేష్ కె శ్రీనివాస్ ఎంఆర్పిఎస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డికి ఘన స్వాగతం

## పుష్పగుచ్ఛంతో స్వాగతించిన టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపు సభలో పాల్గొనేందుకు శనివారం ఖమ్మం వచ్చిన మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డికి టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో



రాష్ట్ర, జిల్లా కమిటీల నాయకులు, పలువురు జర్నలిస్టులు ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా సిపిఐ కార్యాలయం గిరి ప్రసాద్ భవన్ వద్ద పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, జాతీయ కమిటీ సభ్యులు నలజాల వెంకటరావు, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మైస పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మామిడాల భూపాల్, జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, జిల్లా నాయకులు వనం వెంకటేశ్వర్లు, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, జిల్లా నాయకులు తాళ్లూరి మురళీకృష్ణ, మాధవరావు యెగినాటి, ఏలూరి వేణుగోపాలరావు, పసుపులేటి సత్యనారాయణ, ఈనాడు వెంకటేశ్వర్లు, చెరుకూరి గోపాలరావు, రాఘవరావు, రామారావు, రాము, వేదగిరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బళ్లారిలో పొంగులేటి 'కాషాయ' కవాతు

## కాంగ్రెస్ సర్కార్‌పై పొంగులేటి సుధాకర్ రెడ్డి నిప్పులు




ఖమ్మం, నేటి శుభోదయ ::: కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక పాలన, పూర్తిగా విఫలమైన శాంతిభద్రతలకు వ్యతిరేకంగా బళ్లారిలో జరిగిన భారీ నిరసన సభలో భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ, తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల కో-ఇన్‌చార్జ్ శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ప్రధాన ఆకర్షణగా నిలిచారు. రెండు దక్షిణాది రాష్ట్రాలకు కో-ఇన్‌చార్జ్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న పొంగులేటి, బళ్లారి వేదికగా కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో అడుగంటిన న్యాయం, ప్రజల రక్షణలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ జరిగిన ఈ మహాధర్నాలో ఆయన అగ్రభాగన నిలిచి కార్యకర్తల్లో సమరోత్సాహాన్ని నింపారు. పొంగులేటి సుధాకర్ రెడ్డి... కర్ణాటక మాజీ సీఎం బసవరాజు బొమ్మై, రాష్ట్ర అధ్యక్షుడు బి.వై. విజయేంద్ర, ప్రతిపక్ష నేత ఆర్. అశోక్, శ్రీరాములు, గాలి జనార్ధన్ రెడ్డి వంటి ఉద్ధండులతో కలిసి వేదిక పంచుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల కో-ఇన్‌చార్జ్ హోదాలో పార్టీ యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ, సిద్ధరామయ్య పాలనలో రాష్ట్రం నేరాలకు నిలయంగా మారిందని, సామాన్యుడికి రక్షణ కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలోనూ పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని అక్కడి శ్రేణులు ఈ సందర్భంగా కొనియాడాయి. కాంగ్రెస్ అవినీతి, అరాచక పాలనను అంతం చేసి, కర్ణాటకలో తిరిగి జవాబుదారీతనం కలిగిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేదాకా బీజేపీ పోరాటం ఆగదని పొంగులేటి స్పష్టం చేశారు. బళ్లారిలో జరిగిన ఈ నిరసన ద్వారా కర్ణాటక రాజకీయాల్లో పొంగులేటి సుధాకర్ రెడ్డి తన వ్యూహాత్మక పాత్రను మరోసారి చాటిచెప్పారు. ఆయన పిలుపుతో వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు.

# రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన సదస్సు చేపట్టిన

## మహేశ్వరం ఏసిపి చంద్రశేఖర్

## కొత్తగూడ ఎక్స్ రోడ్ వద్ద చాలా

## రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి మహేశ్వరం ఏసిపి చంద్రశేఖర్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 17:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో భాగంగా కొత్తగూడ ఎక్స్‌రోడ్డు వద్ద ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, శిక్షలు మరియు చట్టపరమైన చర్యలపై ప్రజలకు వివరించారు. మద్యం సేవించి వాహనం నడిపినట్లయితే జరిమానాలు, జైలు శిక్షలు, సామాజిక సేవ విధించే అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. అలాగే హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించడం ఎంత ముఖ్యమో వివరించారు. మద్యం మత్తులో నిర్లక్ష్యంగా వాహనం నడపడం, తప్పు దారి (రాంగ్ రూట్)లో వెళ్లడం, ట్రాఫిక్ సిగ్నల్ జంప్ చేయడం, అధిక వేగంతో



వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం వంటి చర్యల వల్ల జరిగే తీవ్ర పరిణామాలను ప్రజలకు వివరించారు. ఇలాంటి తప్పిదాలకు పాల్పడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు కావడం, జైలు శిక్ష పడే అవకాశం ఉందని హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదానికి కారణమైతే, హత్యకు సమానంకాని కుల్పబుల్ హోమిసైడ్ కేసుగా నమోదు చేసి చట్టప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపిన ప్రభుత్వ ఉద్యోగులైతే, కోర్టు శిక్ష పడిన సందర్భంలో విధుల నుండి సస్పెండ్ చేయబడతారని స్పష్టం చేశారు. అదేవిధంగా సురక్షితంగా రోడ్డు దాటడం, లేన్ క్రమశిక్షణ పాటించడం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విజువల్ ఎయిడ్స్, పోస్టర్లు మరియు సాధ్యమైన చోట్ల ప్రత్యక్ష ప్రదర్శనలు ద్వారా ప్రజలకు సందేశం చేరవేశారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలు కాపాడుకోవచ్చని ట్రాఫిక్ ఏసీపీ. మహేశ్వరం. ఏ.చంద్రశేఖర్.. మరియు ఎస్ హెచ్ ఓ కందుకూరు పిఎస్ . సీతారాం మరియు ట్రాఫిక్ ఎస్ఐ పాండు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పాపిరెడ్డి గూడలో పిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్

# వారియర్స్ ఘన విజయం!



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామంలో నిర్వహించిన పిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో వారియర్స్ జట్టు విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శశిరేఖ యాదయ్య క్రీడలు యువతలో ఐక్యత, క్రమశిక్షణను పెంపొందిస్తాయని, క్రీడల ప్రాముఖ్యతను ప్రత్యేకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ తాండ్ర జ్యోతి నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శివయ్య, వార్డు సభ్యులు అబ్బి శ్రీనివాస్, సూరమణి నాని, మేదరి ప్రవీణ్, కరణ్ తోట చిన్న, మధునాళ నందు, అభి రామకృష్ణ, మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల ఐక్యత అవశ్యం

కమ్యూనిజం అజరామరం

పోరాట పంథా మార్పు అనివార్యం

యువత ఓ చట్రంలో బిగుసుకు పోవటం సరైంది కాదు

కార్మిక, కర్షక ఫలాలు కమ్యూనిస్టుల పోరాట ఫలితమే

ప్రజల్లో చైతన్యం కోసం కమ్యూనిస్టులుగా కృషి

శతాబ్ది ఉత్సవాలు ఓ చారిత్రక ఘట్టం

సీఎం దృష్టికి జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య

సీపీఐ శతాబ్ది ఉత్సవాలు ఖమ్మంలో జరపటం చరిత్రాత్మక ఘట్టం

టీడబ్ల్యూజేఎఫ్ 'మీట్ ద ప్రెస్లలో కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు




ఖమ్మం, నేటి శుభోదయ ::: కమ్యూనిస్టుల ఐక్యత అవశ్యమని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. కమ్యూనిజం అజరామరమని పేర్కొన్నారు. ప్రజల్లో మరింత చైతన్యం కోసం కమ్యూనిస్టులుగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాలు ఖమ్మం వేదికగా జరుపుకోవడం చారిత్రక ఘట్టమని స్పష్టం చేశారు. యువత ఓ చట్రంలో బిగుసుకు పోవడం సరైంది కాదని తెలిపారు. ప్రస్తుతం మనం అనుభవిస్తున్న కార్మిక, కర్షక ఫలాలు కమ్యూనిస్టుల పోరాట ఫలితమేనన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని, శాసనసభలోనూ ఈ అంశంపై పోరాడుతానని కూనంనేని హామీ ఇచ్చారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన 'మీట్ ద ప్రెస్ణ కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు సాంబశివరావు సమాధానమిచ్చారు.

### జర్నలిస్టులు పంజరంలో చిలుకలు

జర్నలిస్టులు పంజరంలో చిలికల లాంటి వారని కూనంనేని అభివర్ణించారు. వార్తలు రాసే విషయంలో జర్నలిస్టులు అనేక ఒత్తిడులకు లోబడి పనిచేయాల్సి వస్తోందన్నారు. జర్నలిస్టుల్లో అనేక మంది దుర్భర జీవితాలు అనుభవిస్తున్న దృష్ట్యా వారిని ఆదుకోవాల్సిన అవసరం పాలకులపై ఉందన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాలకు హాజరవుతున్న ముఖ్యమంత్రి దృష్టికి ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను తీసుకువెళ్తానని, శాసనసభలోనూ ఈ అంశాన్ని ప్రస్తావిస్తానని తెలిపారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్లకు సంబంధించిన జీవో నెంబర్ 252 సవరింపు అంశాన్ని ప్రెస్ అకాడమీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని, కార్మిక కర్షకులు ప్రస్తుతం అనుభవిస్తున్న అనేక ఫలాలు కమ్యూనిస్టుల పోరాట ఫలితమే అన్నారు.

### సంపదను దోచుకునేవారు దేశభక్తులు

అటవీ సంపదను, ప్రజల శ్రమను దోచుకునేవారు దేశభక్తులుగా చెలామణి అవుతున్నారని, హక్కుల కోసం పోరాటాలు చేసేవారిని దేశద్రోహులుగా చిత్రీకరిస్తున్నారని కూనంనేని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరాటాలు చేసేవారిని అణచివేసేవారు చట్టసభల్లో ఉన్నారని అంతిమంగా నేర ప్రవృత్తి కలిగినవారు, దోపిడీ చేసేవారు, డబ్బులు సంపాదించుకునేవారు దేశభక్తులుగా సమాజంలో స్థానం సంపాదించుకుంటున్నారని ధ్వజమెత్తారు. కాళోజీ చెప్పినట్లు ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక లాగా.. ఒక్క కమ్యూనిస్టు లక్షల కోట్ల మెదళ్లకు మేథ అన్నారు. కమ్యూనిస్టుల విధానాలు, సిద్ధాంతాలు, త్యాగాలు ఇంకా ప్రజల్లోకి వెళ్లాలన్నారు.

### కమ్యూనిస్టుల ఐక్యతే అభిమతం

ఎన్నికల్లో పొత్తులు, ఎత్తులు ఎలా ఉన్నా... బూర్జువా పార్టీలతో స్నేహం చేయాల్సి వచ్చినా అవి ఎలక్షన్ల వరకు మాత్రమేనని, కమ్యూనిస్టుల ఐక్యతే తమ అభిమతమని కూనంనేని స్పష్టం చేశారు. మనుషులన్నంత కాలం కమ్యూనిజం ఉంటుందని చెప్పారు. అనేక దేశాల్లో ఎర్రజెండాలు ఏకమై రాజ్యాధికారాన్ని సొంతం చేసుకున్నాయనే విషయాన్ని గుర్తు చేశారు. కమ్యూనిస్టుల ఐక్యత ప్రజల కోరిక అన్నారు. దేశానికి, సమాజానికి అవసరమని అభిప్రాయపడ్డారు. బూర్జువా పార్టీలతో సందర్భోచితంగా కలవడం అనివార్యమని పేర్కొన్నారు. ఎన్నికల ఎత్తుగడలో భాగంగానే ఆయా పార్టీలతో కలిసి పనిచేయడం జరుగుతుందని, పొత్తు పెట్టుకున్నా ఆశించిన స్థానాలు దక్కకపోవడంతో నిరాశ తప్పడం లేదన్నారు. ప్రస్తుతం మహాత్మాగాంధీ ఎన్నికల్లో పోటీ చేసినా నెగ్గుకు రాలేని స్థితి ఉందన్నారు. ప్రభుత్వానికి మిత్రపక్షంగా ఉన్నా అప్రజాస్వామిక పోకడలను ఎప్పటికప్పుడూ ఎత్తిచూపుతూనే ఉన్నామన్నారు. తెలంగాణ వచ్చాక కనీసం నిరసన తెలిపే అవకాశం కూడా లేకుండా పోయిందన్నారు.

### సీపీఐ శతాబ్ది ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు : బాగం హేమంతరావు

సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో భారీ ఏర్పాట్లు చేశామని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. భారీ బహిరంగ సభతో పాటు ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. సభకు రెండు రాష్ట్రాల కామ్రేడ్స్ తో పాటు ఇతర దేశాలకు చెందిన ప్రతినిధులు కూడా హాజరవుతున్నారని చెప్పారు. అన్ని రాష్ట్రాల్లో శతాబ్ది ఉత్సవాలు జరుపుకున్నామని, ముగింపు వేడుకలు మాత్రం ఖమ్మంలో జరుపుతున్నామని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలు, ఉద్యమాలు ప్రజలకు వివరించి ముందుకు సాగనున్నామన్నారు. ఈ సభలో సీఎం రేవంత్ రెడ్డి సౌహార్ద సందేశం ఇస్తారని వెల్లడించారు.

### వేడుకల్లో పాలుపంచుకోవడం సంతోషంగా ఉంది : దండి సురేశ్

శతాబ్ది ఉత్సవాల్లో ఖమ్మం జిల్లా కార్యదర్శిగా తాను పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక బద్ధంగా ఏర్పాటు చేసుకుని ముందుకుసాగుతామని ఖమ్మం జిల్లా సీపీఐ కార్యదర్శి దండి సురేశ్ అన్నారు. ఉద్యమాలకు ఊపిర్లూదిన ఖమ్మంలో ఈ వేడుక నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. పార్టీ ప్రతిష్టను మరింత పెంచుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు దువ్వా సాగర్, సహాయ కార్యదర్శి కూరాకుల గోపీ, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవికిరణ్, ఖమ్మం నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు తురగ రాజేంద్రమూర్తి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మాధవ్, నూకల రామచంద్రమూర్తి, స్టేట్, జిల్లా కమిటీ, నియోజకవర్గ కమిటీ నాయకులు నాగేందర్ రెడ్డి, మధుశ్రీ , జానీపాష, భారతి , ఫయాజ్ , భూక్యా గణేశ్ , అర్షద్ , యూసుఫ్ , జాకీర్ , వడ్డె గణేశ్ , వడ్డే పృథ్వి, కొత్త యాకేశ్ , మహేశ్ , సతీష్ , రమేశ్ , పత్తి శ్రీను , వినయ్ , ధనాల రవి , హరీష్ , సీవీఆర్ రవి , గోపి , బ్రహ్మం, షకీల్ , మురళీరెడ్డి, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మచ్చా వీరయ్య, వెలగపూడి సంస్మరణ సభ

## కార్పోరేట్ శక్తులకు సంపదను దోచి పెడుతున్న కేంద్రం




ముదిగొండ, నేటి శుభోదయ ::: ముదిగొండ మండల పరిధిలోని గోకినపల్లి గ్రామం లో తెలంగాణ సాయుధ పోరాట యోధులు మచ్చా వీరయ్య, వెలగపూడి కృష్ణ మూర్తి లో 77 లో సంస్మరణ సభ మచ్చా




విద్యాసాగర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు పి. ప్రసాద్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు హాజరయ్యారు. తొలుత మచ్చా వీరయ్య స్తూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. కమ్యూనిస్టులు ప్రపంచ వ్యాప్తంగా పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసి ఉద్యమంలో నాలుగు వేల మంది అమరుల అయ్యారని తెలంగాణ సాయుధ పోరాటంలో మచ్చా వీరయ్య త్యాగం మరువలేనిదని అన్నారు. పాలకులు నాటి నుంచి నేటి వరకు కమ్యూనిస్టు నాయకులు కార్యకర్తలపై నిర్బంధ కాండ ప్రయోగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం లో ప్రదాని మోడీ దేశ సంపదను అప్పనంగా కార్పోరేట్ శక్తులకు దోచి పెడుతున్నారని వారు ఆరోపించారు. మార్చి 31 కల్లా దేశంలో మావోయిస్టులు లేకుండా చేస్తామని మోడీ, అమిత్ షా కలలు కంటున్నారని ఆ కలలు నేరవేరవని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండి రమేష్, బండి పద్మ, నాయకులు రాయల వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి వరప్రసాద్ మచ్చా వీరయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దశదినకర్మ కార్యక్రమాలలో పాల్గొన్న

## మల్లి బాబు యాదవ్ చిలకల వెంకట నరసయ్య



ఖమ్మం, నేటి శుభోదయ ::: రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామం కు చెందిన గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ మాజీ డైరెక్టర్ జోనబోయిన పాపయ్య తండ్రిగారైన జోన బోయిన బోధయ్య ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామానికి చెందిన బడిగడుగుల చుక్కమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడం వలన శనివారం



జరిగిన వారి దశదిన కర్మ కార్యక్రమంలో ఖఅఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తూరు సింహాద్రి యాదవ్ పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కన్న తండ్రి లేని లోటు ఆ కుటుంబానికి తీరని లోటుగా మిగిలిపోతుందని, కన్న తండ్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ కుటుంబమును ఈ స్థాయికి తీసుకుని వచ్చిన వారి స్మృతులు ఎప్పటికీ గుర్తుండిపోతాయని, విచారం వ్యక్తం చేశారు. ఎలాంటి సహకారం కావాలన్నా బాధ్యతగా మేము సహకరించగలమని అఖిలభారత యాదవ మహాసభ నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొదిల భూపతి, బండారు ప్రభాకర్, గ్రామ పెద్దలు కోటిరెడ్డి,బట్ట కోటి, సైధులు, బడుగడుగుల రామయ్య, బడగడుగుల లాలయ్య, చేతుల నాగేశ్వరరావు, కేత బోయిన లక్ష్మయ్య, కేత బోయిన లాలయ్య, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడే చేతులకు గౌరవం, పారిశుద్ధి సేవలు వెలకట్టలేనివి



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: పారిశుధ్య కార్మికుల సేవలు గ్రామంలో వెలకట్టలేనివని, ప్రతిరోజు ఉదయం నుంచి రాత్రి వరకు వారు కష్టపడుతున్నారని నూతన సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం, మండలంలోని పోమాల్ పల్లి గ్రామ పంచాయతీలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి పాలకవర్గ సభ్యులతో కలిసి కార్మికులకు జీతాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, పారిశుధ్య కార్మికులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్న సూచన చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూపాల్ రెడ్డి, వార్డు సభ్యులు నిదురం జంగయ్య యాదవ్, అనుమగల్ల రాములమ్మ బాలయ్య, చాకలి అనిత కృష్ణయ్య, నిదురం వరలక్ష్మి రోషయ్య యాదవ్, దాసరి యాదమ్మ నర్సింలు, యువకులు పోలేపోగు శ్రీకాంత్, కట్కేల బాల్ రాజ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# ఇటుక బట్టి పనిచేసే తల్లిదండ్రుల

# పిల్లల బాధ్యత మేం తీసుకుంటాం

## గుమ్మడవెల్లి గ్రామంలో చిన్నారులను అడ్మిషన్ చేయించిన పాఠశాల యజమాన్యం




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 17:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని గుమ్మడవల్లి గ్రామంలో.. పాఠశాలలో నూతన అడ్మిషన్లతో ఉత్సాహ వాతావరణం గుమ్మడవల్లి: గ్రామంలోని ఎంపియుపిఎస్ గుమ్మడవల్లి పాఠశాలలో ఈరోజు నూతన అడ్మిషన్లతో ఆనందోత్సాహ వాతావరణం నెలకొంది. ఏ.బి.ఐ. బ్రిక్స్ -- హజరత్ ఇటుక బట్టి యాజమాన్యం ఆధ్వర్యంలో ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు 19 మంది విద్యార్థులు నూతనంగా అడ్మిషన్ పొందారు. అదేవిధంగా వీఎంబి -- సుమతి ఇటుక బట్టి యాజమాన్యం తరపున మరో 14 మంది విద్యార్థులు పాఠశాలలో చేరారు. ఈ విధంగా ఈరోజు ఒక్కరోజే మొత్తం 33 మంది విద్యార్థులు నూతనంగా పాఠశాలలో జాయిన్ కావడం విశేషం. ఇప్పటికే పాఠశాలలో ఉన్న 88 మంది విద్యార్థులతో కలిపి, నూతన అడ్మిషన్ల అనంతరం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. ధర్మానాయక్ మాట్లాడుతూ -- "నూతనంగా విద్యార్థులు పాఠశాలలో చేరడం మా పాఠశాలపై గ్రామ ప్రజల విశ్వాసానికి నిదర్శనం. ఇది మా ఉపాధ్యాయుల కృషికి, పాఠశాల అభివృద్ధికి మంచి సూచిక. రాబోయే రోజుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తాము" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్. శ్రీకాంత్, విజయదుర్గ, భరత్ కుమార్, అహ్మద్ బీ పాల్గొని నూతనంగా చేరిన విద్యార్థులను ఆత్మీయంగా స్వాగతించారు. అలాగే ఇటుక బట్టి యాజమాన్యం కూడా కార్యక్రమంలో పాల్గొని పాఠశాలకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. నూతన అడ్మిషన్లతో ఎంపియుపిఎస్ గుమ్మడవల్లి పాఠశాలలో కొత్త ఉత్సాహం, ఉత్సవ వాతావరణం నెలకొంది. భవిష్యత్తులో పాఠశాల మరింత అభివృద్ధి సాధిస్తుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# వెల్జాల్ లో 'అరైవ్ అలైవ్ ' రోడ్డు భద్రత పై అవగాహన



తలకొండపల్లి, నేటి శుభోదయ ప్రతినిధి: తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో గ్రామస్థుల భాగస్వామ్యంతో 'అరైవ్ అలైవ్ణ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన తలకొండపల్లి ఎస్సై శేఖర్, మరియు సిబ్బంది. నిరంజన్, శ్రీనివాస్ పాల్గొన్నారు. ఎస్సై మాట్లాడుతూ రోడ్డు సంకేతాల ప్రాముఖ్యత, పాదచారుల కోసం జీబ్రా క్రాసింగ్ వినియోగం,మైనర్లు వాహనాలు నడపకూడదనే నిబంధనలు వివరించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపరాదని, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలనే అంశాలపై గ్రామ ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని వెల్జాల్ గ్రామ యువతకు తెలియజేయడం జరిగింది.

## తొమ్మిది రేకులలో ఘనంగా ట్రాక్టర్ రివర్స్ పోటీలు



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో ఘనంగా ట్రాక్టర్ రివర్స్ పోటీలు ఘనంగా నిర్వహించారు మొదటి బహుమతి రిఫ్రిజిరేటర్ ను గ్రామం ఒకటో వార్డు సభ్యుడు లచ్చిరాం నాయక్ గెలుచుకున్నారు. రెండవ బహుమతి మిక్సీ గ్రామ ఉప సర్పంచ్ రవి నాయక్, మూడో బహుమతి రైస్ కుక్కర్ స్థానికులు వెంకటేష్ నాయక్ కి దక్కింది.గ్రామ సర్పంచ్ బీస కవిత కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గత సంవత్సరం సంక్రాంతి పండుగకు నిర్వహించిన పోటీల్లో వీరే గెలుపొందారు.ఇలాంటి పోటీలను నిర్వహించడం చాలా ఆనందదాయకం.ఇది గ్రామస్థులలో ఉత్సాహం, సాంఘిక భాగస్వామ్యాన్ని పెంపొందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న తోట నరసింహం



నేటిశుభోదయ-గోకవరం: గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో గోకవరం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు కురాకుల సుమంగళి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ మంత్రివర్యులు మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు తోట నరసింహం , ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ విభాగం జనరల్ సెక్రెటరీ దాసరి చినబాబు, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మరియు జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు గుల్లా ఏడుకొండలు గ, గోకవరం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాటి రాంబాబు, సీనియర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకర రమణ, గోకవరం టౌన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ సమ్మిట మోహన్, కాకినాడ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్టిఏ విభాగం జనరల్ సెక్రెటరీ నున్న రాంబాబు, కాకినాడ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సెక్రెటరీ అంబటి



అబ్రహం, గోకవరం టౌన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాడితిబోయిన చిన్న,నందూరి బుజ్జి, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూలా అబ్బులు, గోకవరం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాలంటరీ విభాగం అధ్యక్షుడు అధికారి నాగేశ్వరరావు(బుజ్జి) , అచ్చుతాపురం గ్రామ సర్పంచ్ శ్రీను, కిర్లంపూడి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాలంటరీ విభాగం అధ్యక్షుడు మరియు పాలెం గ్రామ సర్పంచ్ అడబాల సుబ్బారాయుడు ,కూనిశెట్టి నాగలక్ష్మి, అరుణ , తుమ్మల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ల ఖరారు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జనవరి 17, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ



లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాలోని మున్సిపల్ వార్డుల వారీగా రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో 34 వార్డులు, చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 18 వార్డులు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 22 వార్డులు, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 15 వార్డులకు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, జనరల్ మహిళ, జనరల్ స్థానాలకు రిజర్వేషన్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కడిమి సంకురయ్య దంపతులను పరామర్శించిన తోట



నేటిశుభోదయ-గోకవరం:: గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురైన కడిమి సంకురయ్య దంపతులను జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ మంత్రివర్యులు మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ తోట నరసింహం పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు వీరి వెంట రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ విభాగం జనరల్ సెక్రెటరీ దాసరి చినబాబు, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మరియు జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు గుల్లా ఏడుకొండలు, గోకవరం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాటి రాంబాబు, సీనియర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకర రమణ, గోకవరం టౌన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ సమ్మిట మోహన్ , కాకినాడ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్టిఏ విభాగం జనరల్ సెక్రెటరీ నున్న రాంబాబు, కాకినాడ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సెక్రెటరీ అంబటి అబ్రహం, గోకవరం టౌన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాడితిబోయిన చిన్న , జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బులా అబ్బులు , గోకవరం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాలంటరీ విభాగం అధ్యక్షుడు అధికారి నాగేశ్వరరావు(బుజ్జి) , అచ్చుతాపురం గ్రామ సర్పంచ్ శ్రీను, కిర్లంపూడి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాలంటరీ విభాగం అధ్యక్షుడు మరియు పాలెం గ్రామ సర్పంచ్ అడబాల సుబ్బారాయుడు ,కూనిశెట్టి నాగలక్ష్మి, అరుణ , తుమ్మల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వాహనాన్ని ప్రారంభించిన తోట



నేటిశుభోదయ-గోకవరం: గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో అచ్యుతాపురం వాస్తవ్యులు గోకవరం మండలం వాలంటరీ విభాగం అధ్యక్షుడు అధికారి నాగేశ్వరరావు(బుజ్జి) నూతన వాహనాన్ని జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ మంత్రివర్యులు మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ తోట నరసింహం ప్రారంభించారు,ఈ కార్యక్రమం లో గోకవరం టౌన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ సమ్మిట మోహన్ , గుమ్మళ్ళ దొడ్డి గ్రామ సర్పంచ్ మురళి, అచ్చుతాపురం గ్రామ సర్పంచ్ శ్రీను, కిర్లంపూడి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాలంటరీ విభాగం అధ్యక్షుడు మరియు పాలెం గ్రామ సర్పంచ్ అడబాల సుబ్బారాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# లాటరీ ద్వారా మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని / పెద్దపల్లి , జనవరి -17, నేటిశుభోదయ: లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డు / డివిజన్ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మాట్లాడుతూ.... మున్సిపల్ వార్డు, డివిజన్ లను రిజర్వేషన్ వారీగా కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 124 వార్డులలో 50 శాతం మహిళలకు కేటాయిస్తున్నట్లు, వీటిని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డ్రా పద్ధతిలో ఖరారు చేశామని అన్నారు. పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీల వార్డు సంఖ్య లో మార్పులు లేకపోవడంతో గత ఎన్నికల మాదిరిగానే ఎస్సి, ఎస్టీ, బీసీ లకు సీట్లను రిజర్వు చేశామని , రామగుండం పరిధిలో వార్డుల సంఖ్య 50 నుంచి 60 కు పెరగడంతో ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సి, ఎస్టీ సీట్లు, బీసి సీట్లను బీసీ డెడికేషన్ కమిషన్ నివేదిక ఆధారంగా కేటాయింపులు చేపట్టామని అన్నారు. పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీల పరిధిలో రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్ వార్డుల కేటాయింపు ఉంటుందని, రామగుండం పరిధిలో వార్డుల సంఖ్య పెరిగినందున రిజర్వేషన్ సీట్లు పునరావృతం అయ్యే అవకాశం ఉండవచ్చని అన్నారు. ఎస్సీలకు రామగుండం లో 13,



పెద్దపల్లిలో 4, మంథని లో 2, సుల్తానాబాద్ లో 2 , ఎస్టీ లకు రామగుండం లో 1, పెద్దపల్లిలో 1, మంథని లో 1, సుల్తానాబాద్ లో 1, బీసీలకు రామగుండం లో 16, పెద్దపల్లిలో 13, మంథని లో 3, సుల్తానాబాద్ లో 4 స్థానాలు రిజర్వ్ అయ్యాయని అన్నారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మున్సిపాలిటీలలో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ లక్కీ డ్రా ద్వారా మహిళలకు వార్డుల కేటాయింపు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజ , మున్సిపల్ కమిషనర్లు,వెంకటేష్, రమేష్, మనోహర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాతృదేవోభవ పితృదేవోభవ జన్మనిచ్చినందుకు రుణం తీర్చుకోవాలి కానిస్టేబుల్ కోడగంటి వెంకటేష్

### తెలంగాణ ఉద్యమకారుడు కానిస్టేబుల్ కోడగంటి వెంకటేష్

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 17:): లింగన్నపల్లి గ్రామంలో కొడగంటి బాలయ్య, అంజిలమ్మ జ్ఞాపకార్థంగా గ్రామంలో వివిధ హోదాలలో ఉన్న అందరిని ఘనంగా సన్మానం కొడగంటి వెంకటేష్ (కానిస్టేబుల్, తెలంగాణ ఉద్యమ కారుడు )మరియు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ ప్రభుత్వ, ప్రవేట్ జాబులు, యావత ను, గ్రామ పెద్దలను చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం తల్లిదండ్రుల అవశ్యాకతను వివరిస్తూ ప్రతి ఒకరు,తల్లిదండ్రుల గౌరవించుకోవాలి. మాత్రుమూర్తి అంటేఆమె మనకు జీవితంలోనే మొదటి గురువు, ఆదరణ, ప్రేమ, మార్గదర్శనం ఇవ్వడంలో ఆమె పాత్ర అమూల్యం. తల్లి ప్రేమ, ఆమె త్యాగం, మరియు ఆమె ఇచ్చే మార్గనిర్దేశనం మన జీవితానికి బలమైన పునాది లాంటిది. తల్లి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక గొప్ప మార్గదర్శక శక్తి., వారూ పిల్లల జీవితాల్లో ఎంతో ప్రాముఖ్యమైన పాత్ర పోషిస్తారు. వాళ్లు పిల్లలకు మార్గనిర్దేశకులు, శ్రేయోభిలాషులు, ప్రేమను, భద్రతను అందించే వారు. అందుకే తల్లిదండ్రులు అంటే తల్లి మరియు తండ్రి, వారు మనకు జన్మనిచ్చి, ప్రేమ, సంరక్షణ, మార్గదర్శకత్వం అందించి, జీవితంలో ముందుకు నడిపించే దేవతలు వంటివారు. తల్లి ఆప్యాయత, తండ్రి ధైర్యం, విలువలను నేర్పించి, పిల్లల భవిష్యత్తు కోసం నిస్వార్థంగా కృషి చేస్తారు, అందుకే వారిని



గౌరవించి , వారు మనకు ఈ ప్రపంచంలోకి రావడానికి కారణం, మనకు ప్రాణం పోసినవారు.అమ్మ పాలు, అమ్మ స్పర్శతో మొదలుకొని, వారు మనకు ఎల్లప్పుడు ప్రేమ, సాంత్వన అందిస్తారు. తండ్రి ధైర్యం, కష్టపడే తత్వం, నైతిక విలువలను నేర్పిస్తారు. తల్లి నేర్పిన త్యాగ భావం, ప్రేమను పెంపొందిస్తారు."మాతృదేవో భవ, పితృదేవో భవ" (తల్లి దైవంతో సమానం, తండ్రి దైవంతో సమానం) వంటి సూక్తులు వారి గొప్పతనాన్ని తెలియజేస్తాయి.తల్లి దండ్రులు వారి కృషి, ప్రేమ వల్లే మనం మంచి వ్యక్తులుగా సమాజ సేవా కార్యక్రమాలు చేయాలి.యువత నిర్మాణం అంటే భవిష్యత్తులో నాయకులుగా మారడానికి యువతను సిద్ధం చేసే ప్రక్రియ . యువత దశ అనేది ఒక నిర్మాణాత్మక యుగం, ఇది యువతను పెంచుతుంది మరియు జాతీయ అభివృద్ధికి అర్థవంతంగా దోహదపడేలా చేస్తుంది.యువత అనేది సమాజంలో ఆశ మరియు కొత్త ప్రారంభాలకు చిహ్నం . యువత తమ ఉత్సాహం, శక్తి మరియు అభిరుచి ద్వారా సానుకూల మార్పును సృష్టించే శక్తిని కలిగి ఉంటారు. దేశ నిర్మాణంలో యువత పాత్ర అపారమైనది, ఎందుకంటే వారు కొత్త ఆలోచనలను తీసుకురాగలరు, సామాజిక దురాచారాలను సవాలు చేయగలరు మరియు సమానత్వం కోసం పనిచేయగలరు.ఇట్టి కార్యక్రమంలో కొడగంటి కృష్ణయ్య, అంజిలయ్య, శ్రీను గ్రామ పెద్దలు,, వివిధ పార్టీల యువకులు పాల్గొన్నారు

# తెలంగాణ మోడల్ మార్కెట్ గా ఖమ్మం మిర్చి మార్కెట్

**155 కోట్లతో ఆధునిక వసతులతో మార్కెట్ నిర్మాణం**

**1937 లో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ప్రారంభం**

**1967 లో ప్రత్యేక మిర్చి మార్కెట్ ఏర్పాటు**

**2017 లో పోటెత్తిన మిర్చి బస్తాలతో స్థలం లేక మార్కెట్ ధ్వంసం చేసిన రైతులు**

**ప్రస్తుతం 80 వేల మిర్చి బస్తాల సామర్థ్యం నుంచి 2 లక్షల బస్తాల సామర్థ్యం తో నిర్మాణం**

**చక్కటి వసతులతో రైతు విశ్రాంతి భవనం**

**మోడల్ మిర్చి మార్కెట్ కు రూపకల్పన చేసిన మంత్రి తుమ్మల**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, నేటి శుభోదయ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: మార్కెట్ రంగంలో ఐకాన్ గా నిలవనున్న ఖమ్మం మిర్చి మార్కెట్. నూతన మిర్చి మార్కెట్ నిర్మాణం పట్ల సీఎం రేవంత్ మంత్రి తుమ్మల పై రైతాంగం హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం మిర్చి నూతన మార్కెట్ వ్యవసాయ మార్కెట్ ల చరిత్రలో యావత్ తెలంగాణ కే మోడల్ మార్కెట్ గా మారబోతోంది. 155 కోట్లతో ఆధునిక వసతులతో మిర్చి




మార్కెట్ నిర్మాణం కోసం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టుదలతో గత ఏడాది ఫిబ్రవరి 26 న పనులు ప్రారంభించారు. నిర్మాణ రంగంలో ప్రతిష్టాత్మకమైన ఏజిలిటీ అండ్ భూమి ఇన్ ఫ్రా కంపెనీ వారు నిర్మాణం చేస్తున్నారు. నూతన మిర్చి మార్కెట్ కు రూపకల్పన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఉమ్మడి రాష్ట్రంలో మిర్చి పంట అనగానే గుర్తొచేది గుంటూరు తర్వాత ఖమ్మం మార్కెట్. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చరిత్ర చూస్తే 1937 లో ప్రారంభం అయింది.అన్ని రకాల పంటల ఉత్పత్తులు క్రయ విక్రయాలు సాగేవి.కాల క్రమంలో 1967 లో మిర్చి మార్కెట్ ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మిర్చి సాగు పెరిగి మార్కెట్ కు బస్తాలు పోటెత్తేవి. 2017 మార్కెట్ సామర్థ్యం 80 వేల బస్తాలు ఉంటే లక్ష కు పైగా మిర్చి బస్తాలు అమ్మకానికి రాగా మార్కెట్ లో గందరగోళం నెలకొంది. పోటెత్తిన మిర్చితో కొనుగోళ్లు సకాలంలో జరగక రైతులు కోపోద్రిక్తులు గా మారి మార్కెట్ ధ్వంసం చేశారు. ఖమ్మం మిర్చి మార్కెట్ లో రైతుల అవస్థలకు శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఆదర్శ రైతైన తుమ్మల వ్యవసాయ శాఖ మంత్రిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో ఉండటం రైతులకు వరంగా మారింది. ఖమ్మం లో నూతన మిర్చి మార్కెట్ నిర్మాణం చేపట్టాలని యావత్ తెలంగాణ మార్కెట్ లకు మోడల్ గా ఉండేలా మంత్రి తుమ్మల స్వయంగా రూపకల్పన చేశారు. ఇంజనీరింగ్ నిపుణులతో చర్చించి రైతు సంఘాలు ట్రేడర్లతో చర్చించి మోడల్ మార్కెట్ ప్లాన్ రూపకల్పన చేసారు. రైతులు ఆత్మ గౌరవంతో పంటలు అమ్ముకునేలా మార్కెట్ నిర్మాణం జరుగుతోంది. ఆరుగాలం రెక్కల కష్టం చేసే రైతులు విత్తు నాటిన నుంచి మొక్క ను కన్నబిడ్డలా సాకి పైరు కు చీడ పీడలు లేకుండా రైతులు తమ కలల పంట సాగు చేస్తే, తీరా చేతికందే నాటికి అకాల వర్షాలు రైతన్న కష్టం నీటి పాలు చేసే దుస్థితి. చేతికందిన మిర్చి మార్కెట్ లో అమ్మడానికి వస్తే మిర్చి బస్తాలు పెట్టే సౌకర్యం లేక రైతులు కాలకృత్యాలు తీర్చుకోవాలని చూస్తే సరైన వసతులు లేక, ఎండలో వానలో తమ రెక్కల కష్టం అమ్ముకోవడం పురిటి నొప్పులుగా మారాయి. అదంతా గతం ఇక మీదట రైతులు తమ మిర్చి పంట అమ్ముకోవడం కోసం వస్తే వారి మిర్చి బస్తాలు దింపడానికి సరైన వసతులు ,వారు తమ కష్టాలు మర్చిపోయేలా చక్కని విశ్రాంతి భవనం నిర్మాణం. మూడు టాయిలెట్ బ్లాక్స్ 4 ఆర్వో వాటర్ ప్లాంట్స్ నిర్మాణం చేస్తున్నారు. రైతులు టిఫిన్స్ భోజనాలు చేసేలా హైజీనిక్ గా ప్లాన్ చేశారు. రైతులు ఖమ్మం మిర్చి మార్కెట్ కు వచ్చి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంతోషంగా తమ పంట అమ్ముకుని రైతులు ఆత్మ గౌరవంతో ఉండేలా మంత్రి తుమ్మల ఎంతో పట్టుదలతో నూతన మిర్చి మార్కెట్ కు రూపకల్పన చేసారు.ప్రస్తుతం ఉన్న 80 వేల బస్తాలు సామర్థ్యం ఉంటే రెండు లక్షల బస్తాలు సామర్థ్యం తో నూతన మార్కెట్ నిర్మాణం చేస్తున్నారు. నూతన మిర్చి మార్కెట్ లో ఆధునిక సౌకర్యాలు ఇలా.



ఖమ్మం నూతన మిర్చి మార్కెట్ లో సౌకర్యాలు చూస్తే 15 ఎకరాల స్థలంలో ట్రాన్సాక్షన్ షెడ్లు 6 నిర్మాణం చేస్తున్నారు.ప్రీ ఇంజినీరింగ్ బిల్డింగ్ టెక్నాలజీ తో నిర్మాణం చేస్తున్నారు. రెండు అంతస్తులతో నిర్మాణం చేసే మెజనైన్ ఫ్లోర్ ప్రత్యేకత చూస్తే గ్రౌండ్ ఫ్లోర్ లో మిర్చి విక్రయాలు ఫస్ట్ ఫ్లోర్ లో రైతు విశ్రాంతి భవనం దడవాయి మీటింగ్ హాల్, ట్రేడర్స్ అండ్ కమీషన్ ఏజెంట్స్ మీటింగ్ హాల్స్ ఏర్పాటుకు నిర్మాణం చేస్తున్నారు. అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ మూడు అంతస్తులతో నిర్మాణం చేస్తున్నారు. ఒక్కో షెడ్ 121 మీటర్లు పొడవు 27 మీటర్ల వెడల్పు తో నిర్మాణం చేస్తున్నారు. రానున్న రోజుల్లో షెడ్స్ పై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు కు మంత్రి తుమ్మల రూపకల్పన చేసారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రి తుమ్మల పై రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం లో నూతన మిర్చి మార్కెట్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి మిర్చి మార్కెట్ కు రూపకల్పన చేసిన మంత్రి తుమ్మల పై రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు.రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆత్మ గౌరవంతో పంటలు అమ్ముకునేలా మార్కెట్ నిర్మాణం చేస్తున్న సీఎం రేవంత్ మంత్రి తుమ్మల చరిత్రలో నిలుస్తారని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## శ్రీరంగపట్నంలో శ్రీ దేవి, గౌరీ శంకరుల రథోత్సవం, పాశాలమ్మ జాతర మహోత్సవంలో పాల్గొన్న 'కంబాల శ్రీనివాసరావు'



కోరుకొండ, నేటి శుభోదయ, ప్రతినిధి (ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించిన, దేవి,గౌరీ శంకరుల రథోత్సవ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆలయంలో గౌరీ శంకరులు, దేవి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవి, గౌరీ శంకరుల రథానికి కొబ్బరికాయ కొట్టి, ప్రారంభించారు. రథోత్సవం ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.





ఈ సందర్భంగా కమిటీ సభ్యులు నిర్వహించిన డ్రాలో గెలిపొందిన మహిళలకు చీరలు, బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం కాపవరం గ్రామంలో జరిగిన శ్రీశ్రీశ్రీ పాశాలమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాల్లో పాల్గొన్నారు. తొలిత ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు బానసంచ కాల్పులతో ఘన స్వాగతం పలికారు. ఆలయం అమ్మవారిని దర్శించుకుని, అమ్మవారి రథాన్ని లాగి ఊరేగింపుని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## కేశంపేటలో ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ బాధ్యతలు స్వీకరణ



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండల పరిధిలోని శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి నూతన కమిటీని శనివారం ఘనంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు కేశంపేట గ్రామ సర్పంచ్ బొజ్జం సంతోష్ శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులుగా తలసాని వెంకటరెడ్డి, అధ్యక్షులుగా గూడ రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శిగా తలసాని పవన్ కుమార్ రెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పిల్లి అమరేష్ యాదవ్, కార్యదర్శులుగా కాట్రావత్ దేవుజా నాయక్, తిరుమణి శివ గౌడు ఎంపికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కే పాండు, ఎస్ శివ, భోగ రవి, హరికిషన్, టి యాదయ్య, డి రాము, ఎం.ఎం. మల్లేష్, మూడవత్ శంకర్, మహేందర్, ఇరువెంటి రాఘవేందర్, నక్క ప్రవీణ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, నారాయణరెడ్డి, గంజాయి దశరథం, బాలరాజు, పోలేమోని సతీష్, కటికే నాగేష్, చంద్రయ్య, మురళీమోహన్, కృష్ణయ్య తదితరులు పాల్గొని నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

## సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

### సీపీఐ ఆధ్వర్యంలో రెడ్ షర్ట్ కవాతు.




ఏన్కూర్, నేటి శుభోదయ::: నేటి నుంచి ఖమ్మం లో జరిగే సీపీఐ శత వసంతాల భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ, జనసేవాదల్ ఏన్కూర్ మండల సమితి ఆధ్వర్యంలో ఏన్కూర్ లో రెడ్ షర్ట్ కవాతు నిర్వహించారు . ఈ సందర్భంగా ఏన్కుర్ ప్రధాన సెంటర్ లో జరిగిన సభలో సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్ మాట్లాడుతూ.... భారత కమ్యూనిస్ట్ పార్టీ ఏర్పడి శత వసంతాలు పూర్తి అవుతున్న సందర్భంలో లక్షలాది మంది తో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ దేశంలో జరిగిన ప్రతి చారిత్రాత్మక పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ కీలక పాత్ర పోషించిందని, పేద ప్రజల హక్కుల కోసం చట్ట సభల్లో అనేక సంక్షేమ చట్టాలను అమలు చేయించడం లో కీలక పాత్ర నిర్వహించిందని, దేశ సమైక్యత, సమగ్రత కోసం ,దేశంలోఅనేక అవినీతి,కుంభకోణాలను వెలికి తీసి ప్రజా ఆస్తులను కాపాడడంలో ముఖ్య పాత్ర పోషించిందని అన్నారు. దేశంలో ఏ పార్టీ కి లేనిగొప్ప చరిత్ర కమ్యూనిస్ట్ పార్టీ మాత్రమే ఉందన్నారు. దేశ,ప్రపంచ దేశాల నుండి వచ్చే కమ్యూనిష్టు పార్టీ నాయకులు పొల్గునే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీపీఐ జిల్లా సమితి సబ్యులు తెప్పల సత్యం, అమారనేని వీరభద్రం, మండల సహాయ కార్యదర్శి బాణోత్ రాంబాబు, మండల నాయకులు మదినేని వెంకన్న, బోగినబోయిన నాగేశ్వరావు యువజన నాయకులు అమరనేని అరుణ్ సలీం, సైదా, ఎల్లయ్య, వీర నాగులు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల నియోజకవర్గం, కర్లపాలెం మండలం, పెద్దపులుగువారి పాలెం లో జరిగిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు



బాపట్ల నేటి శుభోదయ జనవరి 17 : పెద్ద పులుగు వారి పాలెంలో జరిగిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం మహోత్సవంలో కార్యక్రమంలో పాల్గొన్న నంగు సాంబశివ రెడ్డి మరియు గరుడ యూత్ అహ్వానం మేరకు పాల్గొని అన్నదానం ప్రారంభించిన బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మరియు అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీ విన్నకోట సురేష్ టీడీపీ పట్టణ ఉపాధ్యక్షుడు శ్రీ శీలం శ్రీనివాస్ కుమార్ గారు, బాపట్ల ఏ ఎం సి డైరెక్టర్, కర్లపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ, జనసేన పార్టీ నాయకులు కారుమూరి ఆంజినేష్, కోకి రాజశేఖర్ రెడ్డి, కొక్కిరాల రాజేంద్ర, నల్లమోతువారి పాలెం, జనసేన నాయకులు గరిగంటి శ్రీనివాసరావు , శాయినా రాంబాబు, గణపవరం జనసేన నాయకులు ఇమాడా బత్తిన వెంకయ్య నాయుడు, చెరుకూరి ఉదయచంద్రరావు, కానాల మార్కండేయులు, గొట్టిపాటి శివ నాగరాజు, చెరుకూరి తిరుపతి నాయుడు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అవాస్తవ ఆరోపణలు మానుకోవాలి




నాగులపల్లి సంగారెడ్డి(**నేటి శుభోదయ**): మైలార్ దేవ్ పల్లి నేటి శుభోదయ: ఉద్యాన విశ్వవిద్యాలయ నోటిఫికేషన్‌పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నామని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం అధ్యక్షుడు నాగులపల్లి సంగారెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విద్యకు కేంద్రమైన శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం విడుదల చేసిన ఉద్యోగ నియామక నోటిఫికేషన్‌పై ఇటీవల కొన్ని వర్గాలు, కొందరు వ్యక్తులు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తూ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌ను లక్ష్యంగా చేసుకుని ఆరోపణలు చేయడం పట్ల ఆయన మండిపడ్డారు. రిజిస్ట్రార్ కేవలం నామమాత్రమే వీసీ అనుమతి లేకుండా ఏమి చేయని, కేవలం వీసీ అనుమతి ఇవ్వడం వల్ల నోటిఫికేషన్ జారీ చేశారన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా విశ్వవిద్యాలయంలో ఎలాంటి నియామక నోటిఫికేషన్ విడుదల కాకపోవడం వల్ల వందలాది అర్హత కలిగిన పీజీ, పీహెచ్‌డీ అభ్యర్థులు యువ శాస్త్రవేత్తలు, అవకాశాల కోసం నిరీక్షిస్తూ ఉన్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో చాలా కాలం తర్వాత వచ్చిన ఈ నోటిఫికేషన్ రాష్ట్ర యువతకు ఇది ఒక సువర్ణావకాశంగా భావిస్తున్నట్లు వివరించారు. కొంతమంది అభ్యర్థులు వయస్సు పరిమితిమించిన కారణంగా కూడా అర్హత కోల్పోతున్నారు. వారిని దృష్టిలో పెట్టుకోవాలన్నారు. కానీ ఇప్పుడు పీహెచ్ డీ ఫైనల్ ఇయర్ లో ఉన్నవాళ్లని కాదని, ప్రతి నియామక ప్రక్రియలో ఒక తరం అవకాశాలు పొందితే, తదుపరి బ్యాచ్‌లకు భవిష్యత్తులో అవకాశాలు తప్పకుండా వస్తాయని, ఇది పరిపాలనా ప్రక్రియలో భాగమేన్నారు. ఈ నోటిఫికేషన్‌లో ఎలాంటి పొరపాట్లు లేవని, నియామక నిబంధనలు పూర్తిగా ప్రభుత్వ నియమావళి ప్రకారమే జరుతున్నాయని అన్నారు. కావాలనే కొందరు వ్యక్తులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం కొన్ని వార్త పాతికలలో తప్పుడు కథనాలు సృష్టించి వార్తలు ప్రచారం చేయడం, విశ్వవిద్యాలయ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి చేసిన ప్రయత్నంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి తప్పుడు ప్రచారాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యాన విద్య, తెలంగాణ రైతాంగానికి బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతోముందుకుసాగుతున్నఈ సమయంలో విశ్వవిద్యాలయాన్ని మరింత శక్తివంతం చేసే దిశగా కీలక అడుగు వేసినందుకు తెలంగాణ ప్రభుత్వానికి, ప్రత్యేకంగా ఉపకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి అడ్డుగా నిలిచే అవాస్తవ ప్రచారాలను ఎవ్వరు కూడా విశ్వసించవద్దని కోరారు.

## బాపట్ల ఆత్మగౌరవం 'తూర్పు సత్రం'.. దానకర్ణుడు గరుడాచలం నాయుడు ఆశయాలకు పునరుజ్జీవం ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డిని కలిసి భూముల పరిరక్షణపై చర్చించిన జనసేన నేత విన్నకోట సురేష్ , తూర్పు సత్రం చైర్మన్ తులసి కుమారి బృందం

### 93 ఎకరాల భూదాత వారసత్వాన్ని కాపాడుకుందాం: నేతల పిలుపు

### ఎమ్మెల్యే నరేంద్ర వర్మ నిర్ణయంపై హర్షం.. త్వరలో విగ్రహావిష్కరణ



బాపట్ల నేటి శుభోదయ జనవరి 17 : బాపట్ల ప్రాంత కీర్తిని దశదిశలా చాటిన అపర దానకర్ణుడు, బందరు వాస్తవ్యులు పేరం గరుడాచలం నాయుడు సామాజిక ఆస్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్సీ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు విన్నకోట సురేష్ పిలుపునిచ్చారు. శనివారం బాపట్లలోని ఎమ్మెల్సీ నివాసంలో విన్నకోట సురేష్, గుటుపల్లి తులసి కుమారి, జనసేన నాయకులు కలిసి మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. చారిత్రాత్మక 'తూర్పు సత్రం' భూముల పరిరక్షణ, అభివృద్ధిపై ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ; గరుడాచలం నాయుడు త్యాగ నిరతిని కొనియాడారు. "1850వ సంవత్సరంలోనే బాపట్ల తూర్పు సత్రానికి 23 ఎకరాల 47 సెంట్ల భూమిని దానం చేయడమే కాకుండా, బాటసారుల ఆకలి తీర్చడానికి, నిరుపేదల నివాసం కోసం మొత్తం 93 ఎకరాల 81 సెంట్ల మాగాణి భూమిని ధారపోసిన మహనీయుడు ఆయన" అని గుర్తు చేశారు. ఇంతటి ఘనచరిత్ర కలిగిన సత్రం భూములు నేడు ఆక్రమణల కోరల్లో చిక్కుకోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. వందేళ్ల క్రితమే పేదల అంతిమ సంస్కారాల కోసం, అన్నదానం కోసం ఇంతటి భారీ భూమిని కేటాయించడం సామాన్యమైన విషయం కాదన్నారు. తూర్పు సత్రం పూర్వ వైభవం కోసం తాము పూర్తి స్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తూర్పు సత్రానికి నూతన కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించడం, గరుడాచలం నాయుడు విగ్రహాన్ని నెలకొల్పుతామని చెప్పడం బాపట్ల సంస్కృతిని గౌరవించడమేనని ఆయన ఎమ్మెల్యేను అభినందించారు. అనంతరం ఉమ్మారెడ్డి వెంకటరమణ మాట్లాడుతూ.. బాపట్ల అభివృద్ధిలో గరుడాచలం నాయుడు వంటి మహనీయుల స్మరణ అవసరమని, సత్రం భూముల రక్షణలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని కోరారు. తూర్పు సత్రం కమిటీ చైర్మన్ గుంటుపల్లి తులసి కుమారి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, జనసేన నాయకులు విన్నకోట సురేష్ సంయుక్తంగా ఈ చారిత్రక వారసత్వాన్ని కాపాడటానికి తీసుకుంటున్న చొరవను పట్టణ ప్రజలు స్వాగతిస్తున్నారని తెలిపారు. తూర్పు సత్రం కేవలం ఒక భవనం కాదని, అది బాపట్ల ప్రజల ఆత్మగౌరవమని నేతలు అభివర్ణించారు. ఆక్రమణల నుండి భూములను విడిపించి, అక్కడ నిరుపేదలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది సభకు సర్వం సిద్ధం

### కదులుతున్న అరుణ సైన్యం



ఖమ్మం, నేటి శుభోదయ ::: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు సర్వం సిద్ధమైంది. జనవరి 18న ఆదివారం ఖమ్మంలో లక్షలాది మందితో బహిరంగ సభ జరగనుంది. ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ కళాశాల మైదానంలో జరిగే ఈ బహిరంగ సభకు ఆహ్వాన సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఖమ్మం జిల్లాలో ఇంత వరకు ఏ రాజకీయ పార్టీ నిర్వహించని రీతిలో సభను నిర్వహించేందుకు ఆహ్వాన సంఘం తగు ఏర్పాట్లు చేస్తుంది. 60 అడుగుల డిజిటల్ వేదికను తయారు చేసింది. సుదూర ప్రాంతం నుంచి కూడా వేదిక కనిపించే రీతిలో ఏర్పాట్లు చేశారు. కళాశాల మైదానంలో విద్యుత్ దీపాలు అమర్చారు. 40 వేల మంది కూర్చునేవిధంగా కుర్చీలను ఏర్పాటు చేశారు. ముందు భాగంలో జనసేవాదళ్ మహిళలు, కేంద్ర నాయకత్వానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఖమ్మం నగరం మొత్తం ఎర్ర తోరణాలు, జెండాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ప్రదర్శకులు ఇబ్బందులు పడకుండా దారి పొడవునా మంచినీటి సౌకర్యం కల్పించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఆహ్వాన సంఘ కార్యదర్శి బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, ఆహ్వాన సంఘ బాధ్యులు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.




### మూడు ప్రదర్శనలు

సిపిఐ శతాబ్ది సభ సందర్భంగా ఖమ్మంలో మూడు వైపుల నుంచి ప్రదర్శనలు రానున్నాయి. మొదటి ప్రదర్శన పెవిలియన్ మైదానం నుంచి బయలు దేరుతుంది. ఈ ప్రదర్శనలో ముందు భాగాన రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన జనసేవాదళ్ కార్యకర్తల కవాతు ప్రారంభమవుతుంది. కవాతు వెనక కళాకారుల ప్రదర్శన ఆ తర్వాత బంజారా, కోయ నృత్యాలు, డప్పు దళాలు, వృత్తి సంఘాల ప్రదర్శన ఉంటుంది. దీనికి బాగం హేమంతరావు నేతృత్వం వహిస్తారు. రెండవ ప్రదర్శన శ్రీశ్రీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభ మవుతుంది. వైరా రోడ్డు మీదుగా వచ్చే వాహనాల ద్వారా వచ్చిన ప్రజలు ఈ ప్రదర్శనలో పాల్గొంటారు. ఈ ప్రదర్శనకు డి. రాజా, కూనంనేని సాంబశివరావు, ఎస్ కె సాబీర్ పాషా, జమ్ముల జితేందర్రెడ్డి నేతృత్వం వహిస్తారు. మరో ప్రదర్శన ఖమ్మం నయాబజార్ కళాశాల నుండి ప్రారంభ మవుతుంది. ఈ ప్రదర్శనలో ఉమ్మడి వరంగల్, నల్లగొండ, పాలేరు నియోజక వర్గాలతో పాటు రైళ్ల ద్వారా వచ్చిన కార్యకర్తలు ఈ ప్రదర్శనలో పాల్గొంటారు. ఈ ప్రదర్శనకు ఏపి రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, మహ్మద్ మౌలానా, దండి సురేష్ తదితరులు నేతృత్వం వహిస్తారు.

### సభకు హాజరుకానున్న కేంద్ర నాయకత్వం

బహిరంగ సభకు కేంద్ర కౌన్సిల్ సభ్యులు, కార్యవర్గ, కార్యదర్శి వర్గ సభ్యులు హాజరుకానున్నారు. జాతీయ కార్యదర్శి డి. రాజా, అమర్ జిత్ కౌర్, బికె టాంగో, రామకృష్ణ పాండా, అనిరాజా, గిరిశర్మ, కె. ప్రకాష్బాబు, సందోష్కుమార్, సంజయ్కుమార్, పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ హాజరుకానున్నారు.

### రెండు గంటలకు ప్రదర్శన

ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రదర్శన ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం మూడు గంటలకు ఎస్ఆర్అండ్ బిజిఎన్ఆర్ కళాశాల మైదానానికి చేరుకుంటారు. ఈ సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజాతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్రెడ్డి, ఇతర మంత్రులు పాల్గొనే అవకాశం ఉంది.

## అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం



వైరా, నేటి శుభోదయ ::: వైరా మండల పరిధిలోని ముసలమడుగు గ్రామంలో గల అంగన్వాడి కేంద్రం లో శనివారం చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి సూపర్వైజర్ టి సరిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచ్ తడికి మల్ల నాగార్జున, ఉప సర్పంచ్ కొరివి రాంబాయి చేతుల మీదుగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించినారుఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం లో పోషక విలువల తో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుంది అని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 సం " లోపు పిల్లలకు చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి నాగేశ్వరరావు, అంగన్వాడి టీచర్ లు వి సంపూర్ణ , బి మాధవి ,కే రాధా రుక్మిణి, కే ఆరాధన, స్థానిక స్కూల్ టీచర్లు ఉషారాణి, సుభాషిని , అంగనవాడి ఆయాలు బి కృష్ణకుమారి, వి ధనమ్మ , గ్రామ దీపిక కే కోటమ్మ , గ్రామ నాయకులు సిహెచ్ శ్రీనివాసరావు, జె.కృష్ణ , వి బాబురావు అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యారంగం తో పాటు క్రీడల్లో కూడా విజయం సాధించాలి

### సర్పంచ్ గన్నోజు వేణుగోపాల్ చారి



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండలం సంగెం గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌ను శనివారం సంగెం గ్రామ సర్పంచ్ గన్నోజు వేణుగోపాల్ చారి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థులు చదువులో మాత్రమే కాకుండా క్రీడల్లో కూడా ప్రతిభ చూపి రాణించాల్సిన అవసరం ఉందని సూచించారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ, మాజీ ఎం.పి.టిసి, వార్డు మెంబర్లు, వాలీబాల్ టీమ్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కుంచెతో పోలీసుల సాహసాన్ని ఆవిష్కరిస్తున్న కానిస్టేబుల్

### సీపీ సునీల్ దత్ కి పెన్సిల్ స్కెచ్ అందజేసిన దాసరి విక్రమ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: పోలీసు విధి నిర్వహణలో కఠినంగా ఉంటూనే, కుంచె పడితే అద్భుతాలను సృష్టించే కళాకారుడు చింతకాని మండలం గాంధీనగర్ కాలనీకి చెందిన దాసరి విక్రమ్. ప్రస్తుతం పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న విక్రమ్, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పట్ల ఉన్న గౌరవంతో ఆయన చిత్రాన్ని పెన్సిల్స్కెచ్గా మలిచారు. ఈ రోజు కమిషనరేట్లో సీపీ ని మర్యాదపూర్వకంగా కలిసి, ఆ చిత్రపటాన్ని వారికి బహుకరించారు.

**అనేక బెటాలియన్లలో కళా సంతకం**

కేవలం ఒక చిత్రపటానికే పరిమితం కాకుండా, విక్రమ్ తన కళా ప్రతిభను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అనేక పోలీస్బె టాలియన్లలో చాటుకున్నారు. వివిధ బెటాలియన్ల గోడలపై మరియు కార్యాలయాల్లో పోలీసుల త్యాగాలు, సాహసాలు మరియు సామాజిక అంశాల గురించి ఆయన వేసిన పెయింటింగ్స్ అద్భుతంగా ఆకట్టుకుంటున్నాయి. వృత్తి పట్ల నిబద్ధతతో పాటు, కళా రంగంలో ఆయన చూపిస్తున్న చొరవను పలువురు కమాండెంట్స్ మరియు ఉన్నతాధికారులు ఇప్పటికే ప్రశంసించారు. తన శాఖలోని సిబ్బందిలో ఇంతటి గొప్ప కళాకారుడు ఉండటంపై సీపీ సునీల్ దత్ హర్షం వ్యక్తం చేశారు. విక్రమ్ గీసిన పెన్సిల్ స్కెచ్ను చూసి అభినందించడమే కాకుండా, భవిష్యత్తులో కూడా తన కళ ద్వారా పోలీసు శాఖకు మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## నేడే సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మం పర్యటనను

# విజయవంతం చేయాలి



### మండల కాంగ్రెస్ నాయకులు జూపెడ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి

తిరుమలాయపాలెం జనవరి 17 ( నేటి శుభోదయ): జనవరి 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాకు వస్తున్న సందర్భంగా ఆయన పర్యటనను ఘనంగా విజయవంతం చేయాల్సిందిగా మండల కాంగ్రెస్ నాయకులు జూపేడ గ్రామ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఖమ్మం జిల్లా అభివృద్ధికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా ఈ పర్యటన దోహదపడుతుందన్నారు. పాలేరు నియోజకవర్గంతో పాటు జిల్లావ్యాప్తంగా రైతులు, మహిళలు, యువతకు సంబంధించిన అనేక సమస్యలకు పరిష్కార మార్గాలు ఈ పర్యటన ద్వారా లభించే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లాకు కొత్త అభివృద్ధి ప్రణాళికలు, కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.సీఎం పర్యటనను దృష్టిలో ఉంచుకొని పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని వనవాసం నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసి సీఎం పర్యటనను చారిత్రాత్మకంగా నిలిపేలా అందరూ కృషి చేయాలని తిరుమలాయపాలెం మండలం నుండి భారీ సంఖ్యలో ప్రజలు తరలిస్తున్నట్లు ఆయన కోరారు.

## ప్రజలకు అందుబాటులో లేని గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు


### గ్రామ సమస్యలపై కార్యదర్శి శరత్ కు విన్నతి పత్రం అందజేత



తలకొండపల్లి:నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామపంచాయతీ సమస్యలపై వినతి పత్రం ఇవ్వడానికి వచ్చిన యువకులకు నిరాశ ఎదురైంది.చదువుకున్న యువకులకే నిరాశ ఎదురైతే వ్యవసాయ పనులు చేసుకునే రైతులకు మరియు కూలి పని హమాలీ పని చేస్తే సామాన్యుల పరిస్థితి ఎలా అంటూ గ్రామ యువకులు ఆందోళన వ్యక్తం చేస్తూ గ్రామపంచాయతీలో ప్రజలకు అందుబాటులో ప్రతిరోజు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు గ్రామపంచాయతీలో ఆఫీసులో గెలిచిన సర్పంచ్ మరియు పాలకమండలికి సంబంధించిన సభ్యులు గ్రామపంచాయతీలో అందుబాటులో ఉండాలని గ్రామ యువకులు నిరసన వ్యక్తం చేస్తూ గ్రామ సెక్రెటరీ కి వినతిపత్రం అందించడం జరిగింది.గ్రామంలో ప్రధానంగా అండర్ డ్రైనేజీ లో చెత్త పేరుకు పోవడంతో మోరీ కాల్వల నుండి దుర్వాసన రావడంతో ప్రజలు వివిధ రోగాల బారిన పడుతున్నారని గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు పని దినాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని యువకులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయిల్ శ్రీశైలం గౌడ్,శివ చారి,తిరుమని సురేష్ గౌడ్,మల్లేష్ యాదవ్,శ్రీకాంత్ యాదవ్,వినోద్ యాదవ్,ప్రకాష్ ముదిరాజ్,తిరుమణి రవి గౌడ్,శశి గౌడ్,సాకేత్ గౌడ్ గ్రామపంచాయతీ పాలక మండలి పై నిరసన వ్యక్తం చేస్తూ అసంతృప్తిగా వేణు తిరిగారు.

## చత్రపతి శివాజీ నూతన విగ్రహానికి తనవంతుగా కాల్వ మధుసూదన్ రెడ్డి విరాళం

### గట్టు ఇప్పలపల్లి లో శివాజీ పరివార్ ఆధ్వర్యంలో నిర్మించబోతున్న భారీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం



తలకొండపల్లి: నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి లో శనివారం శివాజీ పరివార్ ఆధ్వర్యంలో నిర్మించబోతున్న భారీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణం కోసం నా వంతు సహాయంగా అటు విరాళం గా 10,000 రూపాయల అందించిన కాల్వ మధుసూదన్ రెడ్డి హిందూ సామ్రాట్ శివాజీ మహారాజ్ 396 సంవత్సరాలుఆయన శివాజీ మహారాజ్ అయినప్పటికీ కూడా సరే ఆ వీరుని ఇంకా స్మరిస్తున్నామంటే తను చేసిన ఈ దేశం కోసం ఈ ధర్మం కోసం ఎంతో ఉంది గేరిల్లా యుద్ధానీ ప్రపంచానికి పరిచయం చేసిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అలాంటి మహానుభావుని విగ్రహం గట్టు ఇప్పలపల్లి గ్రామంలో నిర్మించబోతున్న ఇందులో సమాజమంతా మీరందరూ భాగ్య సమయం కావాలని కోరుకుంటూఈ కార్యక్రమంలో శివాజీ పరివార్ కార్యకర్తలు .గ్రామ గ్రామ సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్. ఉప సర్పంచ్.అనిత విజయ్.దుబ్బ మల్లేష్.మండల మల్లేష్.జి.భాస్కర్.రాఘవేందర్.రాజ్ కుమార్.ఇదమయ. మల్లయ్య. జంగయ్య.లక్ష్మణరావు.అరుణ్.ప్రవీణ్. సాయిరాం.నిరంజన్.నరేషఇంగిరాజు, నాగేష్. శేఖర్.భరత్. పవన్.తదితరులు పాల్గొనడం జరిగింది



## ఖాదర్ బాబు ఆకస్మిక మృతి

ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: సిద్దారెడ్డి కళాశాల పూర్వ కల్చరల్ సెక్రటరీ,కళాకారుడు ఖాదర్ బాబు(60)శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందారు.కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో తీవ్ర అస్వస్థతకు గురై కన్నుమూశారు. సిద్దారెడ్డి కళాశాల 1982-85 డిగ్రీ బ్యాచ్ కు చెందిన ఖాదర్ ఎస్ఎఫ్ఐ లో చురుకైన కార్యకర్తగా పనిచేశారు.కల్చరల్ సెక్రటరీ గా వ్యవహరించారు.సినీ నటుడు కమల్ హాసన్ పాటలకు అభినయించడంలో గుర్తింపు పొందారు. ఖాదర్ మృతి పట్ల కళాశాల పూర్వ అధ్యాపకులు బిలాల్ అహ్మద్ ,పూర్వ విద్యార్థులు పి.వేణు,విద్యాసాగర్,తాఫిక్ అహ్మద్,పుణ్యకోటి శాస్త్రి,కుటుంబరావు,సముద్రాల శ్రీధర్,పి.వెంకన్న,బండ్లముడి వెంకటేశ్వర్లు,తాటికొండ భాస్కర్,యర్రా శ్రీనివాసరావు,బాగా గిరి,ఫయాజ్ తదితరులు సంతాపం తెలిపారు.

# పెండింగ్ నగర అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు

### ప్రజలను ఒప్పించి రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలి

### ఖమ్మం 9వ డివిజన్ లో సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



ఖమ్మం, నేటి శుభోదయ ::: పెండింగ్ నగర అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి,



సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ఖమ్మం 9వ డివిజన్ రోటరీనగర్ లో 35 లక్షలతో 400 మీటర్ల మేరకు నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని కొత్తగా చూసిన వారు చాలా మార్పు వచ్చినట్లు గమనిస్తున్నారని, పారిశుద్ధ్యం చాలా ఇంప్రూవ్ అయిందని అన్నారు. కార్పోరేషన్ పరిధిలో పెండింగ్ ఉన్న అభివృద్ధి పనులు మిగిలి ఉన్న 4 నెలల సమయంలో కార్పోరేటర్లు పూర్తి చేయించుకోవాలని మంత్రి సూచించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులను చేస్తున్నామని, మనం చేపట్టే పనులు నాలుగు కాలాల పాటు ఉపయోగపడే విధంగా నాణ్యతతో ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. నగరంలో ప్రారంభించిన రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసేందుకు స్థానిక కార్పొరేటర్లు బాధ్యత తీసుకోవాలని, నష్టపోతున్న పేదలకు ప్రత్యామ్నాయంగా ఇండ్లు, స్థలాలు ఇస్తామని మంత్రి తెలిపారు. టీ.డీ.ఆర్. విధానం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో కూడా అమలు చేసేందుకు కార్యాచరణ చేపట్టామని అన్నారు. రోడ్డు విస్తరణ వల్ల వ్యాపారాలు పెరుగుతాయని, మన ఆస్తులకు విలువ వస్తుందని అన్నారు. సైడ్ డ్రైయిన్స్ మీద ఫుట్ పాత్ పనులు పూర్తి చేసి లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజలను ఒప్పించి రోడ్డు విస్తరణ పనులు చేయాలని అన్నారు. నగరంలో చేపట్టిన రోప్ వే, వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అన్నారు. లకారం నిర్వహణలో లోపాలు ఉన్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని వీటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 35 లక్షల రూపాయల వ్యయంతో సిసి డ్రయిన్ నిర్మాణ పనులు చేపట్టామని, వీటితో పాటు అవసరమైన పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. 9వ డివిజన్ లో విద్యుత్ స్థంభాల తరలింపు కోసం ఎన్.పి.డి.సి.ఎల్. కు చెల్లింపులు పూర్తి చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మునిసిపల్ ఇంజనీర్లు, ఎన్పిడిసిఎల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## 50 టి.యం.సి ల నీటితో మున్నేరు-పాలేరు గ్రావిటీ లింక్ నిర్మాణం

- రూ 162.57 కోట్ల కేటాయింపు
- ఖమ్మం, సూర్యాపేట,మహబూబాబాద్ జిల్లాలో 1.38 లక్షల ఎకరాలకు నీటి స్థిరీకరణ
- పాలేరు రిజర్వార్ ఎగువ భాగంలో 40 వేల ఎకరాల ఎన్.ఎస్.పి ఆయకట్టుకు భరోసా
- శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ స్టేజ్ -2 ఆయాకట్టుకు ఆదనపు ప్రయోజనం
- భక్త రామదాసు ఎత్తిపోతల పధకం డి.బి.యం-60 ద్వారా 76,308 ఎకరాల ఆయకట్టుకు అదనపు నీరు
- సూర్యాపేట జిల్లా మోతే ఎత్తిపోతల పధకం కింద 46,712 ఏకరాల ఆయకట్టుకు సమృద్ధిగా నీరు
- ప్రాజెక్టు పూర్తి అయితే సాలీనా ప్రభుత్వానికి 120 కోట్ల విద్యుత్ ఖర్చులు ఆదా
- అదనపు నీటితో పాలేరు రిజర్వాయర్ హైడల్ ప్లాంట్ లో 2 మేఘావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఆస్కారం
- ఆకస్మిక వరదలతో జరిగే నష్టాలకు చెక్
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్, నేటి శుభోదయ ::: సహజవనరులను వినియోగించడం ద్వారా వరద ప్రమాదాలను నివారించడంతో పాటు ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు సమృద్ధిగా సాగు నీరు అందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం మున్నేరు, పాలేరు లింక్ పథకం నిర్మాణం చేపట్టిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అందుకోసం రాష్ట్రప్రభుత్వం 162.57 కోట్లు కేటాయించిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న మున్నేరు-పాలేరు లింక్ కాలువ పొడుగు 9.6 కిలోమీటర్లు కాగా ఇది సెకనుకు 4,500 క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని తట్టుకునేల రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఆయన నేడిక్కడ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తి అయితే ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలో 1.38 లక్షల ఎకరాలకు నీటి స్థిరీకరణతో పాటు పాలేరు రిజర్వాయర్ ఎగువ భాగంలోని 40 ఎకరాల ఎన్.ఎస్.పి ఆయకట్టుకు నీటి భద్రత లభిస్తుందని ఆయన వెల్లడించారు. మున్నేరు నది నుంచి ప్రతి సంవత్సరం వచ్చే వరద నీటిని సద్వినియోగం చేసుకోవడంతో పాటు వృధాగా పోతున్న సుమారు 50 టి.యం.సి ల నీటితో ఈ ప్రాజెక్టు నిర్మణానికి రాష్ట్ర ప్రభుత్వం అంకురార్పణ చుట్టిందన్నారు. ఇప్పటి వరకు ఈ నీరు వృధాగా సముద్రంలో కలుస్తుందని ఆ వృధాను అరికట్టడంతో పాటు ఆ నీటిని సద్వినియోగం చేసుకోవడమే ప్రభుత్వ సంకల్పమన్నారు. దానికి తోడు ఖమ్మం జిల్లాలో మున్నేరు నుండి వస్తున్న నీటితో సంభవిస్తున్న నష్టాన్ని నివరించందుకు ప్రభుత్వ నిర్ణయం దోహద పడుతుందన్నారు. మున్నేరు నది వరద జలాలతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలు సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం ముల్కనూర్ గ్రామంలోనీ చెక్ డ్యామ్ ద్వారా నీరు మళ్లించి నిర్మించే మున్నేరు-పాలేరు లింక్ పథకంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ స్టేజ్-2 ను బలోపేతం చేయడంతో పాటు పాలేరు రిజర్వాయర్ ద్వారా భక్త రామదాసు ఎత్తిపోతల పధకం కింద ఉన్న డి.బి.యం 60 ద్వారా ఖరీఫ్ సాగుకు 70,308 ఎకరాల ఆయకట్టుకు అదనపు నీటి లభ్యత చేకూరుతుందని ఆయన తెలిపారు. అదే విదంగా సూర్యాపేట జిల్లాలోని మోతే ఎత్తిపోతల పథకం ద్వారా డి.బి.యం -71 కింద ఉన్న 46,712 ఎకరాల భూమికి నిరంతరం సాగునీటిని అందించవచ్చన్నారు. ఈ ప్రాజెక్టుతో కేవలము సాగునీరు మాత్రమే కాకుండా ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలో తాగు నీటి అవసరాల కోసం మిషన్ భగీరథ పథకానికి 4.70 నీటిని కేటాయిస్తున్నట్లు ఆయన వివరించారు. అన్నింటికీ మించి ఈ ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా సీతారామ ప్రాజెక్ట్ కు వినియోగించేందుకు వినియోగిస్తున్న విద్యుత్ చార్జీలకై రాష్ట్ర ప్రభుత్వం సాలీనా చెల్లుస్తున్న విద్యుత్ చార్జీల భారం నుండి తప్పించుకోవడంతో పాటు అదనపు నీటితో పాలేరు రిజర్వాయర్ దిగువన ఉన్న హైడల్ ప్లాంట్ లో 2 మెగావాట్ల జల విద్యుత్ ఉత్పత్తికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు. మొత్తంగా ఈ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా మున్నేరు ఉగ్రరూపం దాల్చిన ప్రతి సమయంలో అతలాకుతలం అయ్యే ప్రాంతాల ప్రజలకు ఇకపై ఎటువంటి ఇబ్బంది కలగదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సుస్పష్టం చేశారు.

# శతాబ్ది జెండా




ఎగురుతోంది భారతాన శతాబ్ది జెండా
సమరశీల ఉత్సాహం దాని గుండె నిండా
అలుపెరుగని విరోచిత పోరాటాలకు ప్రతీక
భారత కమ్యూనిస్టు పార్టీ పతాక
కార్మిక కర్షక పేదల పక్షపాతి కమ్యూనిజం
సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తి కమ్యూనిజం
సుదీర్ఘ ఉద్యమాల స్ఫూర్తి కమ్యూనిజం
శత వసంతాల చైతన్య దీప్తి కమ్యూనిజం
అన్యాయం అక్రమాలనెదిరించి నినదించి నిలదీసెరా
గెలుపోటములు లెక్కించక జన గొంతుకై నిలిచెరా
ప్రజల కొరకు ఈ పోరు బావుటా
అదే కదర సుత్తీ కొడవలి బాట
ఊరూ వాడా ఎర్రజెండా రెపరెపలు
పల్లె పల్లెనా ఎర్రెర్రని దిమ్మెలు
ఎర్ర జెండా లేని ఊరే లేదురా
కమ్యూనిస్టు లేని పోరాటం మరెక్కడుందిరా
భూస్వాముల ఆగడాల పీచమణిచి
మతవాదంపై తిరగబడి ఎదురు నిలిచి
అణిచివేతకెదురొడ్డీ పోరెరా ఇన్నాళ్లు
జన హితమెంచి ఉద్యమించెరా ఈ వందేళ్లు
సాయుధ తెలంగాణ పోరులోన గెలిచి నిలిచెరా
త్యాగధనుల రక్తంతో తడిసి ఎరుపెక్కెనీ అరుణ పతాకరా
ఉద్యమాలె ఊపిరిగా ప్రజా పక్షవాదిగా
దగాపడిన పేదలకు కొండంత అండగా
సమస్యల పరిష్కారంలో ఎనలేని చరిత
సీపిఐ కే దక్కెనురా అంతటి ఘనత




సమరశీల పోరులోన పార్టీ అగ్రగామిగా
విశ్రమించని సూరీడై భాసిల్లుచుండె సీపిఐ రా.
-విద్యాసాగర్, ఖమ్మం.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

## మాజీ ఎంపీపీ,సీఎల్ శ్రీనివాస్ యాదవ్, గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ వెంకటేష్





నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండలం ఇస్రాయి పల్లి గ్రామంలో రాచాలపల్లి కుమార్ అనే వ్యక్తి 35 సంవత్సరాలు శుక్రవారం అకస్మాత్తుగా ఉరి వేసుకుని మృతి చెందడం జరిగింది ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్, వెల్జాల్ గ్రామ సర్పంచ్ వారణాసి రాములమ్మ వెంకటేష్ హాజరై ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం నింపారు అదేవిధంగా తక్షణ సహాయం కింద మాజీ ఎంపీపీ,సీఎల్ శ్రీనివాస్ యాదవ్ 3000 వేల రూపాయలు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ 3000 వేల రూపాయలు ఇస్రాయిపల్లి వార్డు సభ్యులు మస్క వెంకటయ్య 2000 వేల రూపాయలు మొత్తంగా 8000 వేల రూపాయలు దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు జంగయ్య, రిపోర్టర్ రాజు,రాజు, రమేష్, ప్రసాద్, మహేష్, నరేష్,నవీన్, రవి, శ్రీశైలం,పవన్, యాదయ్య,శ్రీను, కిరణ్,పవన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సిద్ధార్థ కళాశాల 2003-2008 సంవత్సర సిఈసి మరియు బీకామ్ ఆర్ట్స్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): విస్సన్నపేట శ్రీ సిద్దార్థ కళాశాలలో 2003-2008 సంవత్సరంలో చదువుకున్న ఇంటర్ సిఈసి మరియు డిగ్రీ ఆర్ట్స్ విద్యార్థినీ విద్యార్థులు విస్సన్నపేట విచ్చేసి అపూర్వ సమ్మేళనం కళాశాలలో నిర్వహించటం జరిగింది తాము చదువుకున్న కళాశాలను తద్వారా ఉత్తమ విద్యను అందించిన ఉపాధ్యాయులను జ్ఞాపకం పెట్టుకొని యాంత్రిక జీవితాలలో వివిధ రంగాలలోని తమ



తమ పనులలో నిమగ్నం అయినప్పటికే ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చెయ్యాలి అనే శంకల్పంతో 2003 నుండి 2008 వరకు (సిఈసి మరియు బీకామ్ ఆర్ట్స్) శ్రీ సిధర్ధ కళాశాలలో చదువుకున్న ఇంటర్ డిగ్రీ విద్యార్థులు ఒక్కటిగా సంఘటితమై చదువుకున్న కళాశాలను గుర్తుపెట్టుకుని అప్పటి విద్యార్థులు అందరూ ఒకే చోట కలుసుకొని తమ ఐక్యతను చాటే రీతిగా ఒకరినొకరు పలకరించు కుంటూ ఒక్కొక్కరి స్థితి గతులని కుటుంబం వివరాలను తెలుసుకుంటూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కుశల ప్రశ్నలతో సంతోషంగా ఆత్మీయ అనురాగాలను పంచుకున్నారు ఈ కళాశాలలో చదువుకొని ఈ రోజు ఇలా ప్రయోజకులుగా రాణిస్తూ ఉన్నత స్థాయిలో ఉన్నాము అంటే దీనికి ప్రధాన కారణం శ్రీ సిధార్ధ కళాశాల అందించిన తోడ్పాటు అని పలువురు పూర్వ విద్యార్థులు ప్రస్థావించటం జరిగింది శ్రీ సిద్దార్థ కళాశాల గురించి చదువులను అందించిన గురువుల గురించి కళాశాల చైర్మన్ మేడా మోహనరావు గురించి కరస్పాండెంట్ మోరంపూడి సత్యనారాయణ,కళాశాల ప్రిన్సిపాల్ టి సత్యనారాయణ గురించి వారి అనుభవాలను పంచుకోవడం జరిగింది, సిద్దార్థ అందించిన తోడ్పాటు వలెనే ఈరోజు ఉన్నత స్థితిలో జీవితంలో రాణించగలుగుతున్నామని ముక్తకంఠంతో విద్యార్థినీ విద్యార్థులు తెలియచేసారు ఎందరికో దిశా నిర్దేశం ఇచ్చిన శ్రీ సిధార్ధ కళాశాలకు ఎప్పటికి ఋణపడి ఉంటామని తెలియచేస్తూ శ్రీ సిధార్ధ కళాశాల వ్యవస్థాపకులైన చైర్మన్ మేడా మోహనరావుకి అత్యంత గౌరవంతో చిరు జ్ఞాపిక అందించి ఘనంగా సన్మానించటంజరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ యం సత్యనారాయణ,ప్రిన్సిపాల్ టి సత్యనారాయణ,కుమార్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ అప్పికట్ల కుమార్ తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సంక్రాంతి కోడిపందెం పాపం, కోటి రూపాయలు నష్టపోయాడు

**కృష్ణాజిల్లా కేసరపల్లి బరిలో ఏకంగా కోటి రూపాయల స్థాయిలో కోడి పందెం జరిగిన వైనం**

**పందెంలో కోటి రూపాయలు నష్టపోయిన జాట్టు సుబ్రమణ్యం వర్గం**

**కోటి రూపాయలు గెలుచుకున్న హైదరాబాద్‌కు చెందిన జినెక్స్ అమర్ వర్గం**




అమరావతి, నేటి శుభోదయ ::: సంక్రాంతి పండుగ సందర్భంగా కృష్ణా జిల్లాలో నిర్వహించిన కోడి పందేలు సంచలనంగా మారాయి. గన్నవరం మండలం కేసరపల్లి బరిలో జరిగిన కోడి పందెం ఏకంగా కోటి రూపాయల స్థాయికి చేరడం హాట్ టాపిక్ అయింది. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ ముసుగు కోడి పందెంలో హైదరాబాద్‌కు చెందిన జినెక్స్ అమర్ కోడి విజయం సాధించి కోటి రూపాయలు దక్కించుకున్నట్లు తెలుస్తోంది. ఈ పందెంలో హైదరాబాద్‌కు చెందిన జినెక్స్ అమర్ కోడి, కృష్ణా జిల్లాకు చెందిన జాట్టు సుబ్రమణ్యం కోడితో తలపడింది. రెండు కోళ్ల మధ్య హోరాహోరీ పోటీ నెలకొనగా, చివరకు అమర్ కోడి ప్రత్యర్థిని ఓడించి విజేతగా నిలిచింది. దీంతో మొత్తం పందెం అమర్ వర్గం ఖాతాలోకి వెళ్లింది. ఈ ఓటమితో జాట్టు సుబ్రమణ్యం వర్గం కోటి రూపాయల వరకు నష్టపోయినట్లు తెలుస్తోంది. పందెం ముగిసిన అనంతరం ఈ వ్యవహారం పలు వర్గాల్లో చర్చనీయాంశమయింది. ఇది కోడి పందేల వెనుక జరుగుతున్న భారీ ఆర్థిక లావాదేవీలకు అద్దం పడుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కోటి రూపాయల ప్రధాన పందెంతో పాటు, చుట్టుపక్కల ఉన్నవారు, వివిధ వర్గాల మధ్య లక్షల రూపాయల్లో పై పందెలు జరిగినట్లు సమాచారం. ఒక్కో రౌండ్‌కు లక్షల రూపాయలు చేతులు మారినట్లు స్థానికంగా చర్చ సాగుతోంది. ముసుగు కోడి పందెంగా దీన్ని నిర్వహించినట్లు తెలుస్తోంది. బయటకు పెద్దగా సమాచారం లీక్ కాకుండా పరిమిత వ్యక్తుల మధ్యే ఈ వ్యవహారం సాగినప్పటికీ, విషయం వెలుగులోకి రావడంతో జిల్లావ్యాప్తంగా హాట్ టాపిక్ అయింది. ఈ ఏడాది కేసరపల్లి బరి వీఐపీలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని అంటున్నారు. కృష్ణా జిల్లాతో పాటు హైదరాబాద్, భీమవరం, బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి కూడా ప్రముఖులు ఈ పందాలను వీక్షించేందుకు వచ్చినట్లు సమాచారం. పోలీసుల ఆంక్షలు ఉన్నప్పటికీ, కొంతమంది నేతల అండదండలతో పందేలు బహిరంగంగానే సాగాయి. పందెం సందర్భంగా హైటెక్ బరులు, ప్రత్యేక స్క్రీన్ల ఏర్పాటుతో పాటు ప్రజల నియంత్రణ కోసం బౌన్సర్లను కూడా నియమించినట్లు తెలుస్తోంది.

# మత్స్య కార్మికులకు అండగా ఉంటాం

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**జాకారంలో నూతన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటు**

**ఎమ్మెల్యేను సన్మానించిన మత్స్య సహకార సంఘం సభ్యులు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 17 : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని మత్స్య కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటామని ప్రభుత్వ సహకారం పూర్తిస్థాయిలో అందిస్తామని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం షాద్ నగర్ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ప్రత్యేకంగా కలుసుకున్న చౌదరిగుడా మండలం జాకారం గ్రామ మత్స్య సహకార పారిశ్రామిక సంఘం సభ్యులు వెంకటయ్య నరసింహులు మల్లేష్ భీమయ్య మహేష్ మాసయ్య అంజయ్య రాజు నరసింహులు రవి తదితర సభ్యులు ఎమ్మెల్యేను కలుసుకొని శాలువాతో సన్మానించారు. గ్రామ పెద్దలు చంద్ర శేఖర్, కృష్ణారెడ్డి ఎన్ చంద్రశేఖర్, గోపాల్ రెడ్డి తదితర సమక్షంలో ఎమ్మెల్యేను సన్మానించి అభినందించారు. గతంలో చౌదరిగుడా మండలంలోని మత్స్య సహకార పరిశ్రమిక సంఘం ఉండేదని ఇప్పుడు దాని నుండి విడదీసి నూతనంగా జాకారం గ్రామంలో ప్రత్యేకంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాన్ని ఎమ్మెల్యే సిఫారసు మేరకు ఏర్పాటు చేయడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్య సహకార సంఘానికి ప్రభుత్వం తరఫున తన వంతు కృషి అందిస్తానని మత్స్య కార్మికులు ఐక్యతగా ఉండాలని కోరారు.

# మున్సిపాలిటీల వార్డు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

## రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా కొనసాగిన ప్రక్రియ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 17 నేటి శుభోదయ: మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్,ఆర్మూర్,భీంగల్ మున్సిపాలిటీల వార్డు స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ రిజర్వేషన్ లు ఖరారు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్సు హాల్ లో అదనపు కలెక్టర్ అంకిత్,సబ్ కలెక్టర్లు వికాస్ మహతో,అభిగ్యాన్ మాల్వియాలతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు.జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్ లకు,బోధన్ మున్సిపాలిటీ పరిధిలోని 38 వార్డులు,ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డులు,భీంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డు స్థానాల కోసం ఎస్.సి,ఎస్సీ(మహిళా),ఎస్.టి,ఎస్టీ(మహిళా),బి.సి,బీసీ(మహిళా),అన్ రిజర్వుడు,అన్ రిజర్వుడు(మహిళా) కేటగిరీల రిజర్వేషన్లను వీడియో రికార్డింగ్ మధ్యన,నిబంధనలను అనుసరిస్తూ ఖరారు చేశారు.నిజామాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ లో ఎస్టీ జనరల్ కేటగిరీకి 1 డివిజన్ కేటాయించబడగా,ఎస్సీ జనరల్ కేటగిరీకి 3 డివిజన్లు,ఎస్సీ మహిళా కేటగిరీకి 2 డివిజన్లు ఖరారయ్యాయని కలెక్టర్ తెలిపారు.అదేవిధంగా బీ.సీ జనరల్ కు 12 డివిజన్లు,బీ.సీ మహిళా కేటగిరీకి 12 డివిజన్లు రిజర్వ్ అయ్యాయని,అన్ రిజర్వుడు కేటగిరీకి 14,అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 16 డివిజన్లు రిజర్వ్ అయ్యాయని వివరించారు.బోధన్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా,ఎస్సీ జనరల్ కేటగిరీకి 2 వార్డులు,ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని కలెక్టర్ వెల్లడించారు.బీ.సీ జనరల్ కు 8 వార్డులు,బీ.సీ మహిళా కేటగిరీకి 7 వార్డులు రిజర్వ్ అయ్యాయని,అన్ రిజర్వుడు కేటగిరీకి 8,అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 11 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.ఆర్మూర్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా,ఎస్సీ జనరల్ కేటగిరీకి 2 వార్డులు,ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని కలెక్టర్ వెల్లడించారు.బీ.సీ జనరల్ కు 7 వార్డులు,బీ.సీ మహిళా కేటగిరీకి 7 వార్డులు రిజర్వ్ అయ్యాయని,అన్ రిజర్వుడు కేటగిరీకి 8,అన్ రిజర్వుడు (మహిళా)కేటగిరీకి 10 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.భీంగల్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా,ఎస్సీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు,ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని కలెక్టర్ తెలిపారు.బీ.సీ జనరల్ కు 2 వార్డులు,బీ.సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు రిజర్వ్ అయ్యాయని,అన్ రిజర్వుడు కేటగిరీకి 2,అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 4 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. 2011 జనాభా ప్రాతిపదికన,బీ.సీ డెడికేషన్ కమిషన్ నివేదికను అనుసరిస్తూ,రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా రిజర్వేషన్ కేటాయింపులు చేశామని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు.ఖరారైన రిజర్వేషన్ల వివరాలను ప్రభుత్వానికి,రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు నివేదించడం జరుగుతుందని తెలిపారు.రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,బోధన్,ఆర్మూర్,భీంగల్ మున్సిపల్ కమిషనర్లు జాదవ్ కృష్ణ,శ్రావణి,గంగాధర్,కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

# నాకెవరు శత్రువులు లేరు..

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

**జడ్చర్లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు**

**చిట్టబోయినపల్లిలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి భూమి పూజ**

**తాను విద్యా సంస్థలకే ప్రాధాన్యత ఇస్తున్నామని వెల్లడి**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 17 : షాద్నగర్ నియోజకవర్గం ఫరక్ నగర్ మండలంలోని బూర్గుల రామకృష్ణారావు తర్వాత మహబూబ్‌నగర్ జిల్లా బిడ్డకు సీఎం పదవి దక్కిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా





జడ్చర్లలో రేవంత్ రెడ్డి పర్యటించారు. జడ్చర్లలో పలు అభివృద్ధి పనులకు సీఎం, మంత్రులు శంకుస్థాపన చేశారు. జడ్చర్ల మండలం చిట్టబోయినపల్లిలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి భూమి పూజ చేసిన సీఎం, మహబూబ్‌నగర్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, మంత్రి దామోదర రాజనరసింహ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చైర్మన్ వీర్లపల్లి శంకర్, ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యేలు అనిరుధ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి నిర్వహించారు.

### ప్రభుత్వం వద్ద భూమి లేదు

తొలి ప్రధాని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు, విద్యకే తొలి ప్రాధాన్యత ఇచ్చారని రేవంత్ రెడ్డి దశాబ్దాల క్రితం కాంగ్రెస్ పార్టీ నిర్మించిన ప్రాజెక్టులే ఇప్పటికీ మనకు జీవనాధారమని తెలిపారు. తాను కూడా సాగునీటి ప్రాజెక్టులు, విద్యా సంస్థలకే ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. గతంలో భూస్వాములు, దొరల వద్ద లక్షలాది ఎకరాలు ఉండేదని, పీవీ నరసింహారావు ప్రభుత్వం భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి మిగులు భూములను పేదలకు పంచిందని పేర్కొన్నారు. ఇప్పుడు పేదలకు భూమి పంచేందుకు కూడా ప్రభుత్వం వద్ద భూమి లేదన్న రేవంత్? పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం వద్ద భూమి లేదని స్పష్టం చేశారు. సివిల్స్ మెయిన్స్‌కు ఎంపికైన వారికి ప్రభుత్వం రూ.లక్ష ఆర్థికసాయం చేస్తోందని గుర్తు చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.1,284 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. దేశంలో ఏ ప్రాజెక్టు కట్టినా వాటిలో పాలమూరు బిడ్డల శ్రమ ఉందన్న సీఎం వివిధ ప్రాంతాలకు వలస వెళ్లి తట్ట పని, మట్టి పని చేసిన వాళ్లు పాలమూరు బిడ్డలని తెలిపారు. దేశంలో అత్యంత వెనకబడిన మండలం జిల్లాలోని గట్టు మండలమని, బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు పాలమూరు జిల్లా ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కేసీఆర్ పదేళ్ల పాటు పాలమూరు జిల్లాకు ఒక్క ప్రాజెక్టు కూడా సాధించలేదని ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును 2013లో అప్పటి కాంగ్రెస్ నేతలు సాధించారని అన్నారు. ప్రాజెక్టు పేరు మీద రూ.23 వేల కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించారు కానీ ప్రాజెక్టు పూర్తి చేయలేదని, ఉద్దండాపూర్ జలాశయం భూనిర్వాసితులకు నిధులు చెల్లించలేదని, సంగంబండ వద్ద బండ పగలగొట్టేందుకు కేసీఆర్ పదేళ్లలో రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు.

### ఎవరూ శత్రువులు లేరు

ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు తెచ్చేందుకే ప్రధాని మోదీని కలుస్తున్నానన్న రేవంత్ రెడ్డి ఎన్నికలప్పుడే రాజకీయాలు చేస్తామని, తర్వాత ప్రజల కోసం కలిసి పని చేస్తామని వెల్లడించారు. తనకు ఎవరూ శత్రువులు లేరని, రాజకీయ ప్రత్యర్థులను ఎన్నికల్లోనే ఓడించానని, ఎన్నికల తర్వాత తనకు ఎవరి మీద కోపం లేదని, శత్రుత్వం లేదని, పేదరికం, నిరక్ష్యరాస్యత మాత్రమే మనకు శత్రువులుగా భావిస్తామని తెలిపారు.

### మూడేళ్లకే కూలింది

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన చివరి జీవో నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకమని, నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ పదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారని అన్నారు. గతంలో పాలమూరు జిల్లాలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జిల్లాలోని ప్రాజెక్టుల గురించి అడగలేదని, మాజీ సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలెవరినీ తన ఫామ్‌హౌస్‌లోకి రానీయలేదని విమర్శించారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చ పెడితే సభకు రాకుండా పారిపోయారని ఎద్దేవా చేశారు. బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి ఐఐఎం సాధిస్తే పాలమూరు జిల్లాలోనే భూమి ఇచ్చే బాధ్యత తనదని, పాలమూరు జిల్లాను వెనకబడిన జిల్లాగా ఇంకా ఎన్నాళ్లు చూపించాలి? ప్రశ్నించారు. పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే బాధ్యత తనదని స్పష్టం చేశారు. పదేళ్లలో రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు చేశారు కానీ ఒక్క ప్రాజెక్టు పూర్తి కాలేదని, కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటి పూర్తి చేశారని అది మూడేళ్లకే కూలిందని విమర్శించారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, ఈ ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఇవాళ 3.50 కోట్ల మంది పేదలకు రేషన్‌కార్డుపై సన్నబియ్యం ఇస్తున్నామని, మహిళలకు పంపిణీ చేసిన బతుకమ్మ చీరల్లో కూడా కమీషన్లు తిన్నారని తెలిపారు. సూరత్ నుంచి కిలోల చొప్పున చవక చీరలు తెచ్చి నేత చీరలు అని మోసం చేశారని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాదని, అద్దె బస్సులకు యజమానులుగా చేశామని అన్నారు. మహిళలు పెట్రోల్ బంకులు పెట్టుకుంటే భూమి కూడా ఇస్తున్నామని వివరించారు..

# చేతిరెడ్డి లింగారెడ్డిని సన్మానించిన వంగపల్లి అంజయ్య స్వామి

## ఆలయ వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత



గజ్వేల్ నియోజకవర్గం 17 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : ప్రజ్ఞాపూర్ లో సీనియర్ నాయకులు చేతి రెడ్డి లింగారెడ్డిని సన్మానించి శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వరస్వామి వార్షికోత్సవ ఆహ్వానం పత్రిక అందజేసిన ఆధ్యాతిక వేత్త, వాసవి ఉపాసకులు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రీ గౌరీ రేణుకా బసవలింగేశ్వర స్వామి ఆలయ 29 వ వార్షికోత్సవం, మరియు అన్నపూర్ణ అన్నసత్రం 30వ వార్షికోత్సవం వేడుకలు, శివపార్వతుల కళ్యాణం, రేణుక జమదగ్ని కళ్యాణం, వాసవి మాతకు కుంకుమార్చన, రుద్ర యాగం, వివిధ ప్రత్యేక పూజలు 1-02-2026 తేదీ ఆదివారం రోజున నిర్వహించే కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు అలాగే తుమ్మ శ్రీనివాస్, పొద్దుటూరి భాస్కర్,నర్సింలు, బెజగామ విఠల్ శర్మ, నవీన్ శర్మ, జితేందర్ శర్మ, భవానందం శర్మ, రవి శర్మ తదితరులకు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు

# పెర్కిట్ బస్ స్టాండ్‌లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 17 నేటి శుభోదయ: పెర్కిట్ బస్ స్టాండ్‌లో



రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాహుల్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆటోల్లో అధికంగా ప్రయాణికులను తరలించడం వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరించారు.ప్రతి వాహనానికి బీమా ఉండటం,ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండటం ఎంత ముఖ్యమో తెలియజేశారు.రవాణా నిబంధనలను కచ్చితంగా పాటించి,ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్వాహకులు సూచించారు.ఇందులో ఆటో డ్రైవర్లు,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాహుల్,సిబ్బంది పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

## రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి టిఆర్పి సిద్ధం - టీఆర్పి జిల్లా నాయకులు




**(నేటి శుభోదయ):** తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదినం సందర్భంగా సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని స్థానిక ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద తెలంగాణ రాజ్యాధికార



పార్టీ జిల్లా అధ్యక్షులు తుప్పతి బిక్షపతి కురుమ, ఉపాధ్యక్షులు పి.నర్సింగ్ ల ఆధ్వర్యంలో టిఆర్పి నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించామని, తీన్మార్ మల్లన్న నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ దేవుని కోరుకుంటున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రాజ్యాధికారం రావాలని ఉద్దేశంతో తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీని స్థాపించడం జరిగిందని, గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. బహుజనులకు రాజకీయాల్లో నిజమైన ప్రాతినిధ్యం, అధికారంలో భాగస్వామ్యం కల్పించడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యం అని పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ తెలంగాణ రాజ్యాధికార పార్టీకి కత్తెర గుర్తును కేటాయించడం ఆనందంగా ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీదే అధికారమని ధీమా వ్యక్తం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికలలో టిఆర్పి పోటీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్వేత, యువజన విభాగ ఉపాధ్యక్షుడు మల్కి సంపత్ కుమార్, మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ బాబా, పరశురాము, వివిధ మండలాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వైరా బస్టాండ్ లో పిక్ పోకేటింగ్ మహిళలు



వైరా నేటి శుభోదయ: బస్టాండ్ లో శనివారం సాయంత్రం సుమారు 3.30 గంటల సమయంలో ఒక మహిళ బ్యాగు లోనుంచి 10 వేల నగదు, బంగారు మంగళ సూత్రం బిళ్ళ, సెల్ ఫోన్ దొంగిలించారు. వైరా ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం ఎర్రుపాలెం మండలం సఖిన వీడు గ్రామానికి చెందిన కడియాల పుష్పలత సత్తుపల్లి వెళ్లేందుకు వైరా వచ్చి తిరిగి సత్తుపల్లి వెళ్లేందుకు బస్ ఎక్కుతున్న సమయం లో పుష్పలత బ్యాగులో ఉంచిన నగదు,బంగారు మంగళ సూత్రం బిళ్ళ,5000 రూపాయల విలువకలిగిన సెల్ ఫోన్ దొంగిలించారు. బాధితురాలు సమీపం లోని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా ఎస్ ఐ పి రామారావు బస్టాండ్ లోని సి సి ఫుటేజ్ లు పరిశీలించగా ముగ్గురు మహిళలు దొంగతనానికి పాల్పడినట్లు బయట పడినట్లు తెలిపారు. బస్టాండ్ లో రద్దీగా ఉన్న బస్సుల వద్దకు వెళ్ళి ప్రయాణీకుల్లాగా బస్ ఎక్కుతూ దొంగతనానికి పాల్పడు తిన్నట్లు తెలిపారు. అట్టి మహిళ ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వాలని ఎస్ కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని, జనవరి-17, నేటి శుభోదయ: మంథని పట్టణంలోని పోచమ్మవాడ లో కురిమిల్ల కమలమ్మ ఇటివల మరణించగ వారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. బోయిన్ పేట లో కొంతం పెద్ద సమ్మయ్య, ప్రయాకర్ రావు మనోహర్ లు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న దాసరపు సమ్మయ్య ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్. ఆయన వెంట ఏగోలపు శంకర్ గౌడ్, కొత్త బాలయ్య, పిల్లి సత్తయ్య, స్థానిక ప్రజలు, తదితరులు ఉన్నారు.


# కాంగ్రెస్ పార్టీలో చేరిన బ్రాహ్మణపల్లి సర్పంచ్

## కండువా కప్పి ఆహ్వానించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

## అనంతరం చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 17 నేటి శుభోదయ: జక్రాన్ పల్లి మండలం బ్రాహ్మణపల్లి సర్పంచ్ శివప్రసాద్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి సమక్షంలో శివప్రసాద్



కండువా కప్పుకొని పార్టీలో చేరారు.తాజాగా జరిగిన గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి సర్పంచ్‌గా గెలుపొందిన శివప్రసాద్‌తో పాటు వారి యూత్ సభ్యులు కూడా కాంగ్రెస్‌లో చేరారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు నమ్మకాన్ని కలిగించాయని కాంగ్రెస్‌లో చేరడానికి కారణమని వారు తెలిపారు.అనంతరం డిచ్పల్లి మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి,మునిపల్లి సర్పంచ్ సాయిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్,మాజీ పిఎసిఎస్ చైర్మన్ రామచందర్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు టీ.సాగర్,పవన్,నికిల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదం....

## కొందుర్గు మండల కేంద్రం లో వాలీబాల్ టోర్నమెంట్ ని ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## పాల్గొన్న షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ యువ నేత కేకే కృష్ణ



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 17 : షాద్నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలం కేంద్రంలోని వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభ మించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడా స్ఫూర్తితో పోటీల్లో క్రీడాకారులు పాల్గొనాలని షాద్ నగర్ ఎమ్మెల్యే విర్ల పల్లి శంకర్ అన్నారు. శనివారం వాలిబాల్ టోర్నమెంట్ ను షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ యువ నేత కె కె కృష్ణ తో కలిసి పోటీలను వారు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ యువ నేత కేకే కృష్ణ మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలని ముఖ్యంగా క్రీడల్లో రాణించాలని,క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి ఎంతో దోహద పడతాయని పేర్కొన్నారు,ఆటల్లో గెలుపోటలములు పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. అదేవిధంగా యువతకు తాను ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని కేకే కృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి




నిజామాబాదు జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 17 నేటి శుభోదయ: రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ నాయకుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.నిజామాబాద్ రూరల్ మండలం గుండారం గ్రామంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పాపిరెడ్డి మరణించిన నేపథ్యంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.దుఃఖ సమయంలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.తదనంతరం నిజామాబాద్ రూరల్ మండలం సారంగాపూర్ గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ గౌడ్ తల్లి ఇటీవల మృతి చెందిన కారణంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.మోపాల్ మండలం బోర్గాం (పి) గ్రామంలో సుదర్శన్ రెడ్డి తల్లి మరణంతో అక్కడి కుటుంబ సభ్యులను కూడా ఎమ్మెల్యే భూపతి రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా గ్రామాల సర్పంచులు,ఎ ఎం సి చైర్మన్ ముప్పా గంగారెడ్డి,కాంగ్రెస్ నాయకులు భాగరెడ్డి,పీసీసి డెలిగేట్ శేఖర్ గౌడ్,భూమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి రాక సందర్భంగా భారీ బందోబస్తు

## - కమీషనర్ సునీల్ దత్






ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. హెలిప్యాడ్, సీఎం కాన్వాయ్ రూట్, వీఐపీ పార్కింగ్ స్థలాలు, బారికేడ్లు తదితర భద్రతాపరమైన ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో చేపట్టాల్సిన బందోబస్తు ఏర్పాట్లపై ఖమ్మం టౌన్ పరిధిలోని సప్తపధి ఫంక్షన్ హాల్లో, రూరల్ డివిజన్ పరిధిలో బ్రీఫింగ్ నిర్వహించి పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసే వరకు ప్రతి అధికారి, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి తమ విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలంటూ సీపీ సూచించారు. మద్దులపల్లి హెలిప్యాడ్, ముఖ్యమంత్రి కాన్వాయ్ మార్గం, సభ వేదిక ప్రాంతాల పరిసరాలు, అలాగే రూట్ బందోబస్త్ విధులు నిర్వహించే సిబ్బంది కాన్వాయ్ వచ్చే సమయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. విధులు నిర్వహించే సిబ్బంది సమయస్ఫూర్తితో, క్రమశిక్షణతో వ్యవహరించాలన్నారు. కార్యక్రమానికి వచ్చే వాహనాలు కేటాయించిన స్థలాల్లోనే పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. అనంతరం హెలిప్యాడ్ నుండి ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమ ప్రాంతం వరకు కాన్వాయ్ రిహార్సల్స్ ను నిర్వహించారు. సీఎం కాన్వాయ్ రూట్లో ట్రాఫిక్ సమస్య లేకుండా, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావు, ఏసీపీలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో జరిగే పి డి ఎస్ యు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 17 నేటి శుభోదయ: ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈనెల 23,24,25 తేదీలలో జరిగే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) 23వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిడిఎస్యు నిజామాబాద్ అర్బన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లి,శ్రామిక భవన్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కర్క గణేష్,ఎల్.అనిల్ కుమార్ లు మాట్లాడుతూ..ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం,విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటాలు నిర్వహించిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని,మెస్ కాస్మోటిక్ చార్జీలు సకాలంలో ఇవ్వాలని,ప్రభుత్వ పాఠశాలల్లో,కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని,పాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన పథకం బిల్లులు విడుదల చేయాలని అనేక పోరాటాలు చేసారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో,కళాశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని,కేజీబీవీ,గురుకులల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పోరాడిందన్నారు.ఖమ్మంలో జరగనున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం 23వ రాష్ట్ర మహాసభలలో గత పోరాటాలను సమీక్షించుకొని,కామ్రేడ్ భగత్సింగ్,జార్జిరెడ్డి,జంపాలా చంద్రశేఖర్,ప్రసాద్, కోలాశంకర్, రంగవల్లి, శ్రీపాద శ్రీహరి స్ఫూర్తితో భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు.విద్యార్థులు భారీగా తరలి మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా ఉపాధ్యక్షులు అశుర్,వైష్ణవి,నసీర్,నితిన్,సహాయ కార్యదర్శులు గణేష్,వినోద్,సృజన్, జిల్లా నాయకులు రేహాన్,శ్రావణి,దీపిక,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్ గ్రామంలో గొడవ కేసు నమోదు



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో గొడవ కేసు నమోదు తలకొండపల్లి స్థానిక ఎస్సై ఎ. శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం రాంపూర్ గ్రామంలోని కాముని కంత దగ్గర నిమ్మల జంగయ్య మరియు అదే ఊర్లోని వ్యక్తులతో గొడవ జరుగుతుందని జంగయ్య భార్య నిమ్మల లక్ష్మమ్మకి తెలియగా ఆమె అక్కడికి వెళ్లి చూడగా రొయ్యల రమేష్, సప్పిడి శివ,చిలకం శేఖర్, బొంతకుడు మహేష్,సప్పిడి కృష్ణయ్య అనే వ్యక్తులు జంగయ్య ను చేతులతో కొడుతుండగా లక్ష్మమ్మ వెళ్లి విడిపించగా ఐదుగురు కలిసి ఆమెను కూడా తిట్టారు. అందులో గల సప్పిడి శివ చెప్పుతో లక్ష్మమ్మ ను చెంపపై కొట్టినాడు. లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఐదుగురు వ్యక్తులలో ఇద్దరిని జ్యూడిషల్ రిమాండ్ కి తరలించడం జరిగింది.అని ఎస్సై తెలిపారు.

# వైరా నదిలో గల్లంతయిన యువకుడు మృతి



వైరా నేటి శుభోదయ: వైరా మండలంలోని దాచాపురం గన్నవరం గ్రామాల మధ్యనున్న వైరా నదిలో శుక్రవారం సాయంత్రం చిన్న కోరుకొండకు చెందిన షేక్ నాగుల్ మీరా (32) చెందిన యువకుడు గన్నవరం నుంచి ద్విచక్ర వాహనంపై నెమలి వైపు వస్తున్న వైరా నదిపై ఉన్న కాజీ వే పై ప్రయాణిస్తుండగా ద్విచక్ర వాహనం నదిలో పడి గల్లంతయ్యాడు.. శనివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి వచ్చిన రిస్క్ టీం గాలింపు చర్యలు చేపట్టగా షేక్ నాగులు మీరా మృతదేహం లభ్యం అయింది. వైరా ఎస్సై పుష్పాలు రామారావు దర్యాప్తు చేపట్టారు

# ఆరోగ్య చైతన్య వేదిక ఉమ్మడి జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 17 నేటి శుభోదయ: శనివారం తేజ హాస్పిటల్ ఆధ్వర్యంలో ముద్రించిన స్వచ్ఛంద ఆరోగ్య అవగాహన సంస్థ ఆరోగ్య చైతన్య వేదిక ఉమ్మడి జిల్లా క్యాలెండర్ ను జిల్లా సైకియాట్రిస్ట్ డా.రవితేజ చేతుల మీదుగా వారి ఛాంబర్లో ఆవిష్కరించినట్లు ఆరోగ్య చైతన్య వేదిక వ్యవస్థాపకులు,రాష్ట్ర కన్వీనర్ ఘనపూర్ వెంకటేశ్వర్లు తెలియజేశారు.ఈ సందర్భంగా డా.రవితేజ మాట్లాడుతూ..స్వచ్ఛమైన గాలి,సురక్షితమైన నీరు,కల్తీ లేని,కలుషితం కాని పోషకాహారం,ఆరోగ్య అవగాన మంచి ఆరోగ్యాలవాట్లు,నిత్యం ఆచారణే ప్రజారోగ్యానికి ఆయుధం అన్నారు.పోషకాహారము తీసుకోవడం జీవనశైలి వ్యాధుల నియంత్రణతో పాటు మనవ మనుగడకు అవసరమైన వనరులు విద్యుత్తు,భూమి,నీరు, వాతావరణము,ఆడ శిశువుల సంరక్షణ కోసం కృషి చేయడం,డ్రగ్స్ పైన స్వచ్ఛందంగా అవగాహన కలిగించడం అభినందనీయం అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో నియోజకవర్గాల నిజామాబాద్ కన్వీనర్ వి.ప్రవీణ్ రెడ్డి,అకడమిక్ కన్వీనర్ కె.గంగాకిషన్, మండల కన్వీనర్లు రాజేందర్,రవిగౌడ్,సురేష్ పాల్గొన్నారు.

# రాజధాని రైతుల కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం



అమరావతి, నేటి శుభోదయ ::: రాజధాని అమరావతి కోసం భూమిలిచ్చిన రైతులకు గతంలో వేర్వేరు చోట్లు ప్లాట్లను అలాట్ చేసింది ప్రభుత్వం. అయితే వాటిని వివిధ ప్రాంతాల్లో ఇవ్వడం వల్ల వాటిని అభివృద్ధి చేయడం ప్రభుత్వానికి సమస్యగా మారింది. దీంతో 2వ విడత 20,494 ఎకరాలు సేకరిస్తున్న ప్రాంతంలో రైతులకు ఒకే చోట ప్లాట్లు కేటాయించాలని భావిస్తోంది. ఇలా ఇవ్వడం వల్ల సీఆర్డీయేకు అందే స్థలమూ ఒకే ప్రాంతంలో ఉండి సంస్థలకు కేటాయింపులో మధ్యలో అడ్డంకులు ఉండవని అధికారులు ప్రభుత్వానికి నివేదించారు.

# పేదొడి వైద్యానికి అండ సీఎం సహాయ నిధి..!

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి




వెల్దుర్తి: ఆర్ సి ఇంచార్జ్ జనవరి 17; నేటి శుభోదయ: పేదరికంలో ఉండి వైద్యానికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న వారి పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ రూపంలో కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే




జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 31 మంది లబ్దిదారులకు రూ. 24 లక్షల 78 వేలు విలువ చేస్తే నగదు చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వేల కోట్ల రూపాయలు వైద్య రంగానికి ఖర్చు చేస్తోందని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వైద్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద పీఠ వేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ వందేళ్ళ శత జయంతి వేడుకలకు భారీగా తరలిరండి

## శత జయంతి సదస్సుకు రాజేంద్ర నగర్ కార్యకర్తలకు డ్రెస్ కోడ్,బోజన సదుపాయం:జె ఆనంద్ గౌడ్.



రాజేంద్రనగర్,జనవరి17(నేటి శుభోదయ):భారతదేశ గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకున్న పురస్కరించుకుని సిపిఐ పార్టీ నిర్వహిస్తున్న ఖమ్మంలో బహిరంగ సభలో రాజేంద్రనగర్ మండలంలోని నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు జే.ఆనంద్ గౌడ్ తెలిపారు.18న ఖమ్మంలో లక్షలాది మందితో బహిరంగ సభకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు.40 దేశాల ప్రతినిధులు ఈ సభలో పాల్గొననున్నారని తెలిపారు.సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత మండలంలోని ప్రతి నాయకుడు,కార్యకర్తలపై ఉందని అన్నారు.ఇందుకుగాను గ్రామ శాఖలు,మండల శాఖల ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున విచ్చేయాలన్నారు.అంతే కాకుండా సిపిఐ పార్టీ కార్యకర్తలకు,మహిళలకు డ్రెస్ కోడ్,బోజన సదుపాయం నా సొంత ఖర్చులతో కల్పించడం జరిగిందని ఆయన అన్నారు.


# ఓట్ల కోసం కులసంఘాలను మోసం చేస్తున్న మంథని ఎమ్మెల్యే...

## కుల సంఘ భవన నిర్మాణాల్లో కుల వివక్ష చూపించిండు

## మంథని దాటి రాష్ట్రాన్ని మోసం చేస్తున్న దుద్దిళ్ల శ్రీధర్

## ప్రజల్లో చైతన్యం వచ్చే వరకు పోరాటం చేస్తూనే ఉంటా

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని, జనవరి-17 నేటి శుభోదయ: ఎన్నికలు వస్తేనే అభివృద్ధి పనులు గుర్తుకు వచ్చే మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఈసారి ఓట్ల కోసం కుల సంఘాలను మోసం చేస్తున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శనివారం మంథని



పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత అక్టోబర్ మాసంలో కుల సంఘాలకు భవనాలు మంజూరు చేశానంటూ పాలాభిషేకాలు చేయించుకున్న మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ ఆ భవనాలకు జనవరి 12న శంఖుస్థాపనలు చేశారని అన్నారు. అయితే మంథని పట్టణంలోని పోచమ్మ గుడి వద్ద మేర, పూసల, స్వర్ణకార, కుమ్మరి, నాయిబ్రాహ్మణ కుల సంఘాలకు ఒకే చోట భవన నిర్మాణాల కోసం శిలాఫలకాలు వేసి శంఖుస్థాపన చేశారని, అయితే ఆ ప్రాంతమంతా వాగు ఒడ్డున ఉందని, ముంపుకు గురయ్యే ప్రాంతంలో కులసంఘ భవనాలు నిర్మించడం ఏంటని ప్రశ్నించారు. బఫర్ జోన్, నాలా నద్దీ ప్రాంతాల్లో నిర్మించిన నిర్మాణాలను తొలగిస్తున్న క్రమంలో ఇక్కడ భవనాలు నిర్మిస్తామనడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. సాధారణంగా టెండర్లు పూర్తయి సైట్ ఆధీనంలోకి వచ్చి కాంట్రాక్ట్ చేతికి సైట్ అందిన తర్వాతనే శిలాఫలకాలు వేసి శంఖుస్థాపనలు చేస్తుంటారని, ఒక్కోసారి కాంట్రాక్ట్ వచ్చి సైట్ ఆదీనంలోకి రాకపోసే క్యాన్సల్ అయ్యే ప్రమాదం కూడా ఉంటుందని ఆయన వివరించారు. కానీ ఇక్కడ ఏమీ లేకుండానే కేవలం టెండర్లు పిలిచి శంఖుస్థాపనలు చేసి కుల సంఘాలను మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ మోసం చేశాడని అన్నారు. అంటే వాగు ఒడ్డున ఉన్న కులసంఘా భవనాలన్నీ వాగులో కొట్టుకుపోవాలన్నదే ఆయన ఆలోచననా అని ప్రశ్నించారు. అంతేకాకుండా ఈ కులసంఘ భవనాలు గ్రామస్థాయిలోనా లేక మండల స్థాయిలోనా నియోజకవర్గ స్థాయిలోనా అనేది ఏదీ చెప్పడం లేదని, స్పష్టత లేకుండా కుల సంఘాలకు శిలా ఫలకాలు వేసి ఆ సంఘాల్లో లొల్లి పెట్టించడమే మంథని ఎమ్మెల్యే ఆలోచన అని ఆయన అన్నారు. పోచమ్మగుడి ప్రాంతంలో భవనాలు నిర్మించాలంటే ముందుగా వాగుకు సీసీవాల్స్ కట్టి రక్షణ ఉందని తేలిన తర్వాతనే శంఖుస్థాపనలు చేయాల్సి ఉండగా ఆ దిశగా చేయలేదన్నారు. ఓట్లు వస్తనే ఇవన్నీ మంథని ఎమ్మెల్యేకు గుర్తుకు వస్తాయని, రెండేళ్ల కాలంలో కులసంఘ భవనాలు ఎందుకు గుర్తుకు రాలేదని ఆయన ప్రశ్నించారు. కేవలం ఓట్లు మాత్రమే దుద్దిళ్ల కుటుంబానికి కావాలని, ప్రజలపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని తేలిందన్నారు. అంతేకాకుండా బీద కులాలన్నింటిని ఊరి బయటపడేసి వాళ్లకు కావాల్సిన కుల సంఘాలకు మాత్రం మంథనిలో చోటు ఇచ్చారని, అంటే ఇక్కడ కులవివక్ష చూపినట్లే కదా అని అన్నారు. కాపు కుల సంఘానికి కూచిరాజ్‌పల్లి వద్ద కేటాయింపు చేశారని ఆయన వివరించారు. కులాలు లేవని అంటూనే వివక్ష చూపిస్తున్నాడని ఆయన అన్నారు. ఇప్పటికే 420హామీల చైర్మన్‌గా మంథని నియోజకవర్గాన్ని దాటి రాష్ట్రాన్ని మోసం చేస్తున్నాడని, రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ పక్కన చేరి రాష్ట్రం దాటి దేశాన్ని సైతం మోసం చేస్తాడని ఆయన విమర్శించారు. శిలాఫలకాలు వేసినవన్నీ కులసంఘాల భవనాల కోసం కాదని అవన్నీ ఓట్ల సంఘ భవనాలని ఆయన ఎద్దేవా చేశారు. సమాజం మేల్కొనే వరకు ప్రజలను అప్రమత్తం చేయడంలో అలసత్వం వహించకుండా నా పాత్రను పోషిస్తానని ఆయన ఈసందర్భంగా స్పష్టం చేశారు. రాష్ట్ర ఖజానాలో పైసాలేవని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓవైపు మొత్తుకుంటుంటే నగర అభివృద్ధి సంస్థ పేరిట నిధులు ఎలా కేటాయిస్తారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికే బిల్లులు రాక ఎంతో మంది కాంట్రాక్టర్‌లు పనులు మధ్యలోనే ఆపేస్తున్నారని ఆయన వివరించారు,. ఇప్పటికైనా కుల సంఘాల నాయకులు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ మాటలకు మోసపోవద్దని, ఈనాడు శిలాఫలకాలు వేసి మున్సిపల్ ఎన్నికల పూర్తయ్యాక మిమ్మల్ని పట్టించుకోడని, మళ్లీ ఎన్నికలు వచ్చాకనే మరోరూపంలో వచ్చి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తాడని తెలిపారు. మోసాలకు మారుపేరు అబద్దాలకు నిలువెత్తు సాక్ష్యం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ అని ఆదారాలతో సహ ఈ సమాజం ముందు చూపుతున్నానని, మనం ఎప్పటి వరకు చైతన్యవంతులం కామో అప్పటి వరకు ఓట్ల కోసం మోసం చేస్తూనే ఉంటాడని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# రజకులకు కేటాయించిన స్థలంలో బ్రాహ్మణ సంఘ భవనం

## బీసీ కులసంఘాల భవనాలు ఊరు బయట

## బ్రాహ్మణ సంఘ భవనం మాత్రం నడి పట్టణంలో

## ఆధునాతన దోభీఘాట్‌కు మంగళం పాడినట్లేనా?




మంథని, జనవరి-17 నేటి శుభోదయ: మున్సిపల్ ఎన్నికల వేళ కులసంఘాలకు తాయిలాలిచ్చే కార్యక్రమంలో భాగంగా కుల సంఘ భవనాలకు శంఖుస్థాపనలు చేసిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు రజకులకు కేటాయించిన స్థలంలో బ్రాహ్మణ సంఘ భవనానికి శంఖుస్థాపన చేయడం పట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మంథని పట్టణంలోని పవర్‌హౌజ్ కాలనీలోని ఓవర్‌హెడ్ ట్యాంక్ వద్ద గల ప్రభుత్వ స్థలంలో అధునాతన దోభీఘాట్ నిర్మాణం కోసం రూ. 2 కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులతో సెప్టెంబర్ 21, 2023 రోజున మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో గారితో పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్న పుట్ట మధూకర్ శంఖుస్థాపన చేయించారు. తర్వాత అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో అధునాతన దోభీఘాట్ పనులు నిలిచి పోగా ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఆ పనులను కొనసాగించడానికి ఆసక్తి చూపించలేదు. దానికి తోడు అప్పటి ప్రభుత్వ ఆనవాళ్లు చెరిపేసే కార్యక్రమంలో భాగంగా అధునాతన దోభీఘాట్ స్థలంలో రూ. 30 లక్షలతో బ్రాహ్మణ సంఘం భవన నిర్మాణం కోసం ఈ నెల 12న శంఖుస్థాపన కోసం శిలాఫలకం వేశారు. అయితే పట్టణంలోని అన్ని కులాలకు సంబంధించిన వారి అవసరాలకు ఉపయోగపడే అధునాతన దోభీఘాట్ అనేది కేవలం ఒక రజకులకే కాక యావత్ పట్టణ ప్రజలకు ఉపయోగపడే నిర్మాణం. అట్టి నిర్మాణాన్ని కొనసాగించాల్సింది పోయి దాని స్థానంలో బ్రాహ్మణ సంఘ భవనం నిర్మించడం ఎంతవరకు సమంజసమని రజకులతో పాటు పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇక అసలు విషయానికి వస్తే పూసల, కుమ్మరి, మేర, స్వర్ణకారుల, నాయీ బ్రాహ్మణ మరియు కాపు కుల సంఘ భవనాలకు సైతం ఇదే రోజున మంత్రి శ్రీధర్‌బాబు శిలాఫలకం వేసి శంఖుస్థాపన చేశారు. కానీ బ్రాహ్మణ సంఘానికి మాత్రం అధునాతన దోభీఘాట్‌కు కేటాయించిన స్థలంలో పట్టణం నడిబొడ్డున శంఖుస్థాపన చేసి మిగతా బీసీ కుల సంఘాలను మాత్రం ఊరి బయట బొక్కల వాగు బఫర్ జోన్‌లో మరియు కూచిరాజ్ పల్లి లాంటి పట్టణానికి దూరంగా ఉన్న స్థలంలో శంఖుస్థాపన చేయడాన్ని బట్టి ఆయనకు తన కులం పట్ల ఉన్న అభిమానాన్ని చాటుకున్నారని తేటతెల్లం అవుతోంది. మంథని నడిబొడ్డున ఇప్పటికే శంఖుస్థాపన చేసిన అధునాతన దోభీఘాట్ స్థలం పక్కనే రజక సంఘం భవనానికి శంఖుస్థాపన చేసి దోభీఘాట్ పనులు కూడా పూర్తి చేసినట్లయితే అందరికీ అందుబాటులో ఉండే అవకాశం ఉన్నప్పటికీ అధునాతన దోభీఘాట్ స్థలంలో బ్రాహ్మణ సంఘ భవనానికి శంఖుస్థాపన చేసి రజక సంఘ భవనానికి మాత్రం బోయిన్‌పేట్ చిల్డ్రన్స్ పార్కు వద్ద శిలాఫలకం వేయడం వెనుక ఆంతర్యం ఏంటి? రజకులు నడి పట్టణంలో ఉండకూడదా? అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. ఇప్పటికైనా రజకులకు కేటాయించిన స్థలంలోనే రజక సంఘం భవనం నిర్మించడంతో పాటు గతంలో మంజూరయిన అధునాతన దోభీఘాట్ పనులను పూర్తి చేయాల్సిన బాధ్యత మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబుపై ఉందని, తక్షణం ఈ దిశగా చర్యలు చేపట్టాలని రజకసంఘం నాయకులతో పాటు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



నేటి శుభోదయ వికారాబాద్ 17 జనవరి : చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పరిస్థితి ప్రస్తుతం రాజకీయంగా చాలా సంక్లిష్టంగా మారినట్టు కనిపిస్తోంది. వికారాబాద్ మీడియాతో ఆయన మాట్లాడిన తీరు ఒక వైపు తనపై జరుగుతున్న ఆరోపణలకు సమాధానం ఇచ్చే ప్రయత్నంలా ఉన్నప్పటికీ, మరో వైపు ప్రజల్లో మరిన్ని చర్చలకు దారితీసింది. తాను ఇంకా బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని యాదయ్య స్పష్టంగా చెప్పినా, వాస్తవ పరిస్థితులు ఆ మాటలకు పూర్తి బలం ఇవ్వడం లేదనే అభిప్రాయం ప్రజల్లో ఉంది. పార్టీ మారలేదని చెప్పుకుంటూనే, తనపై కుట్రలు జరుగుతున్నాయని, తన ఇమేజ్‌ను డ్యామేజ్ చేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని వ్యాఖ్యానించడం వల్ల ఆయన పార్టీ లోపలే అసంతృప్తులు ఉన్నాయనే భావన బలపడుతోంది. ముఖ్యంగా గ్రామ స్థాయి రాజకీయాలు, చించల్‌పేట్‌లో జరిగిన పరిణామాలు, తన అనుచరుడిని తిట్టిన విషయం నిజమేనని అంగీకరించడం వంటి అంశాలు ఆయనకు పూర్తిగా దూరంగా ఉండని పరిస్థితిని సూచిస్తున్నాయి. గ్రామంలో జరిగిన ఘర్షణకు తనకు సంబంధం లేదని చెప్పినా, గత పదేళ్లుగా చేవెళ్ల భీమ్ భరత్‌కు మామూళ్లు ఇచ్చినట్టు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు కారణమయ్యాయి. ఇది తనపై స్పీకర్‌కు ఫిర్యాదు చేయడాన్ని "విద్దూరం"గా చిత్రీకరించాలన్న ప్రయత్నంగా కనిపించినా, అదే సమయంలో ఆయన గత రాజకీయ లావాదేవీలపై ప్రశ్నలు లేవనెత్తేలా చేసింది. "మా గ్రామంలో చిచ్చులు పెట్టేది ఎవరో నాకు తెలుసు" అన్న మాటలు కూడా, లోపలి శత్రుత్వాలు ఎంత తీవ్రంగా ఉన్నాయో సూచిస్తున్నాయి. ఈ మొత్తం నేపథ్యంలో ప్రజల్లో ఒక రకమైన వ్యంగ్య చర్చ నడుస్తోంది. ఇన్ని విభేదాలు, ఆరోపణలు, అసమ్మతులు ఉన్నా కూడా ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్న అభిప్రాయం కొందరిలో ఉంది. మరోవైపు కాంగ్రెస్‌లోనూ అంతర్గత విభేదాలు ఉన్నాయన్న చర్చలు సాగుతున్నాయి. అంటే, ఇది కేవలం ఒక వ్యక్తి సమస్య కాదు, మొత్తం ప్రాంతీయ రాజకీయాలే అస్థిరతలో ఉన్నాయన్న భావన ప్రజల్లో ఏర్పడుతోంది. మొత్తానికి, కాలే యాదయ్య తన పరిస్థితిని వివరించేందుకు మీడియా ముందుకు వచ్చినప్పటికీ, ఆ వివరణలు సందేహాలను పూర్తిగా తొలగించలేకపోయాయి. ఆయన మాటలు కొంతవరకు తనను సమర్థించుకున్నట్టుగా ఉన్నా, ప్రజల్లో మాత్రం "ఏ పార్టీకి నిజంగా దగ్గరగా ఉన్నారు,రాజకీయంగాఎటు వెళ్లబోతున్నారు" అన్న ప్రశ్నలు ఇంకా స్పష్టత లేకుండా అలాగే మిగిలిపోయాయి.

# నేడు ఘనంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు



నేటిశుభోదయ: ప్రతినిధి తలకొండపల్లి: నేడు కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు. ఎమ్మెల్యే షెడ్యూల్ ఉదయం 8:00 గంటలకు కర్మన్ ఘట్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొంటారు. 1) ఉదయం 10:00 గంటలకు కడ్తాల పట్టణంలో. 2) ఉదయం 10:30 నిమిషాలకు మైసిగండి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొంటారు. 3) ఉదయం 11:00 గంటలకు ఆమనగల్ పట్టణంలో. 4) ఉదయం 11:30 నిమిషాలకు వెల్దండ మండల కేంద్రంలో. 5) మధ్యాహ్నం 12:00 గంటలకు కల్వకుర్తి పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అభిమానుల, నాయకుల మరియు కార్యకర్తల మధ్య జన్మదిన వేడుకలను జరుపుకుంటారు.

# కేశంపేటలో ఇంట్లో నగదు దొంగతనం



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండల కేంద్రంలో ఇంట్లో ఉంచిన నగదు దొంగతనానికి గురైన ఘటన కలకలం రేపింది. గ్రామానికి చెందిన డ్రైవర్ బైకని శ్రీశైలం ఇంటి నిర్మాణం నిమిత్తం బీరువాలో ఉంచిన రూ.2,20,000 నగదు మాయం అయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి నగదును దొంగిలించినట్లు అనుమానం వ్యక్తం చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ప్రాంతాల అభివృద్ధిలో భాగస్వాములు కండి..!

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



వెల్దుర్తి: ఆర్ సి ఇన్చార్జి జనవరి 17;నేటి శుభోదయ: కూటమి ప్రభుత్వ హయంలో జరిగే ప్రాంతాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో పలు మండలాల నుంచి వచ్చిన నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ..,



మండలాల పరిధిలోని గ్రామాల్లో మౌళిక వసతులపై ప్రజలు పడుతున్న ఇబ్బందులను మెరుగుపరిచేందుకు పనులు గుర్తించి, తన దృష్టికి తీసుకురావాలని కోరారు. పంచాయతీరాజ్, జిల్లా పరిషత్, ఎన్ఆర్జీఎస్, మైనింగ్ వంటి పలు గ్రాంట్లను నుంచి నియోజకవర్గానికి నిధులు వస్తున్నాయని.., ఆ నిధులను గ్రామాభివృద్ధికి ఉపయోగపడేలా నాయకులు కృషి చేయాలని చెప్పారు. అభివృద్ధి ఫస్ట్ అనే నినాదంతో ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వర్థంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి..!

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి జనవరి17; నేటి శుభోదయ: నియోజకవర్గం వ్యాప్తంగా ఆదివారం జరగనున్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమాల్లో శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని.., జయప్రదం చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. అన్నీ మండలాల్లో ఆ మహనీయుడిని స్మరించుకుంటూ ఘనంగా నివాళు లర్పించాలని కోరారు. అలానే శనివారం ఉదయం 9.30 నిమిషాలకు స్థానిక పార్క్ సెంటర్ లో ఉన్న అన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద, తరువాత 10 గంటలకు దుర్గి మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డులో జరిగే వర్ధంతి కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని కోరారు.

# సికింద్రాబాద్ అస్తిత్వంపై కాంగ్రెస్ దాడి..

## గాంధేయ మార్గంలో చేస్తున్న ర్యాలీని అడ్డుకోవద్దని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి..


## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించిన:మైలార దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్.




రాజేంద్రనగర్,జనవరి17(నేటి శుభోదయ):సికింద్రాబాద్ అస్థిత్వాన్ని దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మాజీ కౌన్సిలర్,మైలార దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.సికింద్రాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు కోసం శనివారం ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి శాంతి ర్యాలీకి మాజీ మంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు.కాగా ఉదయం నుండే పోలీసులు పెద్ద ఎత్తున మోహరించి అక్రమ అరెస్టులు చేశారు.ఈ అరెస్టులను ఎస్.వెంకటేష్ తీవ్రంగా ఖండించారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడతామని చెప్పి..అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని పోలీస్ రాజ్యంగా మార్చడం సిగ్గుచేటని మండిపడ్డారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ..సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరుగుతున్న శాంతియుత ర్యాలీని అడ్డుకోవడం,కార్యకర్తలను అరెస్టు చేయడం హేయమైన చర్య అన్నారు.గాంధేయ మార్గంలో శాంతియుతంగా చేస్తున్న ర్యాలీని అడ్డుకోవద్దని,అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చారిత్రక సికింద్రాబాద్ అస్తిత్వం కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదని వెల్లడించారు.శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తామన్నా అక్రమంగా అరెస్ట్ లు చేసి144 సెక్షన్,కర్ఫ్యూ అమలులో ఉందా అన్నట్లు వేలాదిమంది పోలీసులు వచ్చి ర్యాలీని అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు.జంటనగరాలు అంటేనే హైదరాబాద్,సికింద్రాబాద్ లు గుర్తింపు ఉందని,అలాంటి సికింద్రాబాద్ చరిత్ర,అస్తిత్వం లేకుండా చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు.ఈ నెల 5వ తేదీన ర్యాలీకి అనుమతి కోరితే ఉద్దేశ పూర్వకంగా శుక్రవారం రాత్రి అనుమతిని రిజెక్ట్ చేశారని చెప్పారు.అరెస్ట్ లతో ఉద్యమం ఆగదని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బండ రాజేష్ యాదవ్,కొంపల్లి జగదీష్,వెంకటరమణ,మంచర్ల చిరంజీవి, ఎడ్లకాడి సూర్యం,సరితా మహేష్,బాలరాజ్ యాదవ్,ఈశ్వర్,వెంకటేష్,చంద్ర శేఖర్,రమేష్,ఎమ్.ఈశ్వర్,సునీల్, అనిల్, ప్రవీణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అతి వైభవంగా కోరుకొండ మండలం కాపవరం శ్రీ శ్రీ శ్రీ పాశాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు..

## ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం కాపవరం గ్రామంలో గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ మాతృశ్రీ పాశాలమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజానగర నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. శ్రీ పాసలమ్మ అమ్మవారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని, సుఖశాంతులతో ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. వీరి వెంట జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



# ఎన్ఐఆర్డిపిఆర్ సంస్థ ప్రతినిధులతో శిక్షణకు గోవాకు వెళ్లి వచ్చిన సర్పంచులకు ఘన స్వాగతం

## - సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్.



రాజేంద్రనగర్,జనవరి 17 (నేటి శుభోదయ):ఎన్ఐఆర్డిపిఆర్ సంస్థ ఆధ్వర్యంలో గోవా నుండి విచ్చేసిన 43మంది సర్పంచ్‌లకు శిక్షణ కార్యక్రమం జనవరి 15నుండి 19 వరకు జరగనున్న నేపథ్యంలో వారికి స్వాగతం పలికిన నర్కూడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ తెలంగాణలో వివిధ గ్రామలో జరుగుచున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలుసుకోవడానికి శనివారం నర్కుడ గ్రామాన్ని సందర్శించటం జరిగినది.దీనిలో భాగంగా నర్సరీ నిర్వహణ,గ్రామంలో పారిశుద్దా నిర్వహణ గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎన్ఐఆర్డిపిఆర్ ప్రతినిధి విద్యులత,గోవా బృందం తరుపున లక్ష్మి కాంత్ నర్కుడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్,పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్,ఉప సర్పంచ్ నీరటి మహేష్,వార్డు సభ్యులు వెంకటయ్య,సంధ్య నవీన్,లత కుమారి,తొంట జంగమ్మ,బూర్కుంట నాగరాజు నీరజ లక్ష్మణ్,అఖిల గణేష్ వినోద్ షాలిని శ్రీకాంత్,వి ఓ సంఘమ్ సభ్యులు,ఆశ వర్కర్లు, మహిళా సంఘాల నాయకులు,నార్కుడ సోదరీ సోదరీమణులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గల్లీ నుంచి ఢిల్లీ వరకు కాషాయ జెండానే లక్ష్యం
### - పంజాల అశోక్ గౌడ్




గజ్వేల్ నియోజకవర్గం 17 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : గల్లీ నుంచి ఢిల్లీ వరకు కాషాయ జెండా ఎగరడమే లక్ష్యంగా ప్రతి బీజేపీ కార్యకర్త పనిచేస్తున్నారని గజ్వేల్ మండల బీజేపీ అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్ అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో బీజేపీ విజయదంకా మోగడమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వచ్ఛమైన, పారదర్శక పాలనకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. మహారాష్ట్ర లో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పార్టీ శ్రేణులు పటాకులు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు ఉప్పల మధుసూదన్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల మధుసూదన్ బండారి మహేష్ లు మాట్లాడుతూ దేశ ప్రజలంతా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనకు ఆకర్షితులై బీజేపీకి మద్దతు తెలుపుతున్నారని అన్నారు. తెలంగాణలో అధికార సాధనే లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నామని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగరడం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిల్వర్ జనార్ధన్,పెంద్యాల శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప స్వామి,జిల్లా నాయకులు ఏగొండ,ఆలేటి సుమతి,ఆనంద్ గౌడ ,కర్నాల శ్రీనివాస్, మహేష్ చారి,ఐల మహేందర్,వెంకట్రాంరెడ్డి,పవన్ కుమార్,అనిల్ బజరంగ్దళ్,రమేష్,పవన్ కుమార్,కొన్ని రాజశేఖర్ రెడ్డి,లక్ష్మణ్ రెడ్డి, రవి,మహిళా నాయకురాలుమంతూరి మమత, జీడిపల్లి మధు,రాజేశం,మల్లేశం , రాజు, సాయికుమార్, నరసింహులు, రంజిత్ కుమార్, సంజయ్, స్వామి, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి సహాయం చేసిన మిత్రులు



నేటిశుభోదయ: తెలకొండపల్లి: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ 1993-9సెస్‌సెస్‌సి బ్యాచ్ లో తమతో కలిసి చదువుకున్న స్నేహితుడి గంగన మోని మల్లేష్ మరణవార్త విని చలించిపోయిన తోటి స్నేహితులు అతని ఆర్థిక ఇబ్బందులను తెలుసుకొని అందరూ కలిసి డబ్బు పోగుచేసి అతని దినవారము శనివారం ఆయన స్వగ్రామమైన కొత్తూర్ గ్రామానికి చేరుకొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ?:60000/-రూపాయలు ఆర్థిక సహాయం అందిం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం కృష్ణయ్య, డి అశోక్, ఎస్ చంద్రయ్య, ఎం జైపాల్, ఈ వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆర్థిక సహాయం



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామపంచాయతీ పరిధిలో ఇశ్రాయిపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం రాసులపల్లి కుమార్ చనిపోవడం జరిగింది. ఇట్టి విషయాన్ని స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ స్థానిక నాయకుల ద్వారా మూడువేల రూపాయలు 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది మరియు కాంగ్రెస్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ ఎండి కాసు శ్రీనివాస్ రెడ్డి మృతురాలి కుటుంబానికి 4000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో వెల్జాల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఎంఏ అజీజ్ మరియు మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఆరిఫ్, మల్లేష్,వడ్డే రాజు,పులిజాల విష్ణు,పడాల శ్రీను,ఇస్రాయపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ యువకులు కశి రెడ్డి ప్రకాష్ రెడ్డి,శ్రీశైలం, సాయికిరణ్,శ్రీశైలం,మహేష్,ప్రసాద్,నవీన్, వెంకటేష్, ఆంజనేయులునరేష్, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా బిజెపి సీనియర్ నేత 'నీరుకొండ వీరన్న చౌదరి' జన్మదినోత్సవ వేడుకలు.....


### పలు దేవాలయాల్లో వీరన్న చౌదరి ప్రత్యేక పూజలు..

### కేకులు కట్ చేసి పుష్పగుచ్చాలతో అభిమానుల సంబరాలు..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);: తూర్పుగోదావరి జిల్లా.... రాజానగరం నియోజకవర్గంలో సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి జన్మదినోత్సవ వేడుకలు శుక్ర, శనివారాల్లో అట్టహాసంగా నిర్వహించారు. వీరన్న చౌదరి గత 40 ఐదు సంవత్సరాల నుంచి ఈ ప్రాంత రాజకీయాలలో కీలక పాత్ర పోషిస్తున్నారు..






ఆయన పుట్టినరోజును పురస్కరించుకొని శుక్రవారం రాజమహేంద్రవరంలోని ప్రియాంక గార్డెన్స్ వద్ద వీరన్న చౌదరి కార్యాలయం వద్ద బిజెపి, టిడిపి, జనసేన పార్టీ నాయకులు వీరన్న చౌదరి అభిమానులు, శ్రేయోభిలాషులు కేకులు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. తదుపరి శనివారం వీరన్న చౌదరి కోరుకొండ, సీతానగరం మండలాల్లో పలు దేవాయాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అలాగే వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, కూటమి నాయకులు వీరన్న చౌదరిని కలిసి శుభాభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు..

# కడియంలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

ఏలూరు, నేటి శుభోదయ ::: తూర్పుగోదావరి జిల్లా కడియం మండలంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. మునుపెన్నడూ లేనివిధంగా కడియపులంకలో భారీ కోడిపందాల బరులు ఏర్పాటు చేశారు. ఈ మండలంలో ఇటువంటి పెద్ద బరులు ఏర్పాటు చేయడం ఇప్పటి వరకు సాధ్యం కాలేదు. ఎందుకంటే ఇక్కడ నర్సరీ లు విస్తరించి ఉంటాయి. అందువల్ల నర్సరీ మొక్కలను ఖాళీ చేయడం అంటే మామూలు విషయం కాదు. అయితే ఓ రైతు సుమారు ఆరు ఎకరాల భూమిని మెరక చేయడంతో అక్కడ ఈ సంక్రాంతి సంబరాలకు ఏర్పాట్లు చేశారు. అవి ఏ స్థాయిలో జరిగాయంటే జిల్లాలోనే ఒకటి లేదా రెండో స్థానంలో ఉండే విధంగా



రాజ మహేంద్రవరం నగరానికి దగ్గరగా ఉండడం వల్ల పెద్ద సంఖ్యలో ఇక్కడికి తరలివచ్చారు. అలాగే తెలుగు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో ఇక్కడ జరిగే కోడిపందాలు, గుండాట, పేకాట వంటివి తిలకించడానికి ఉత్సాహం చూపారు. కేవలం పురుషులే కాకుండా మహిళలు కూడా ఇక్కడ జరిగే కోడిపందాలు, గుండాట,బొమ్మా బొరుసు,బాల్ ఆటలు వంటి వాటిల్లో పాల్గొని ఆనందం వ్యక్తం చేసారు. అంటే ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలను




సమర్ధించడం కాదు. గోదావరి జిల్లాల్లో ప్రభుత్వం ఇటువంటి వాటికి మూడు రోజులు అనుమతులు ఇచ్చింది.దీంతో ఎవరి స్థాయిలో వాళ్ళ ఈ సంక్రాంతి వైభవాన్ని అనుభవించారు. అందుకనే ఎవరూ ఈ మూడు రోజులు డబ్బులు లెక్క చేయలేదు. ఈ జూదాలలో పాల్గొని ఆనందపడ్డారు. సాధారణంగా జూదమంటే డబ్బులు రాబట్టుకోవడం కోసం ఆడుతుంటారు. కానీ ఈ మూడు రోజులు అలా భావించరు. డబ్బులు వచ్చినా రాకపోయినా ఈ పండగ పండగలాగే చేసుకోవాలని పట్టుదలతో చాలామంది ఉంటారు. అందుకనే ఇక్కడ జరిగిన ఏర్పాట్లు వేలాది మందిని ఆకట్టుకోగలిగాయి. భారీ కోడిపందాలతో పాటు పేకాట, గుండాట, బొమ్మ బొరుసు వంటివెన్నో ఇక్కడ జరిగాయి. అన్నిటికంటే ముఖ్యంగా లోపల బయట పేకాటలో లక్షలాది రూపాయలు కాదు కాదు కోట్లాది రూపాయలు చేతులు మారాయని చెప్పాలి. రూ.5వేలు పైబడి మాత్రమే ఇక్కడ పందాల్లో పాల్గోవడానికి అర్హత ఉంది. లోన బయట పేరుతో జరిగిన ఈ పేకాట కేవలం క్షణాల వ్యవధిలో పేకముక్క తిరగేస్తే చాలు ఒకరు నుంచి మరొకరికి డబ్బులు చేతులు మారిపోయాయి. ఈ మూడు రోజుల ఈ పేకాటలో అయిదారు లక్షల రూపాయలు పోగొట్టుకున్న వారు అనేక మంది ఉంటే వచ్చారు . కూడా అంతేమంది ఉన్నారు. మొత్తానికి సంక్రాంతి మూడు రోజులు అన్ లిమిటెడ్ ఆనందోత్సాహాలతో గడిపారు.

# యదేచ్ఛగా ఇసుక దోపిడి

### గోదావరి పరివాహక ప్రాంతాల్లో నిలువు దోపిడి

ఖమ్మం, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సారపాక ప్రాంతంలో గోదావరి ఇసుక దోపిడీ పతాక స్థాయికి చేరింది. ఏజెన్సీ చట్టాలు, పర్యావరణ నిబంధనలు తుంగలో తొక్కుతూ కొందరు వ్యక్తులు చేస్తున్న ఈ అక్రమ దందా వల్ల అటు



ప్రకృతి సంపద, ఇటు ప్రజా జీవనం అతలాకుతలమవుతోంది. పత్రికలు, టీవీ మాధ్యమాలు ఈ దందాను సాక్ష్యాలతో సహా బయటపెట్టినప్పటికీ, సంబంధిత అధికారులు 'నిమ్మకు నీరెత్తినట్లు' వ్యవహరించడం వెనుక ఉన్న మతలబు ఏమిటని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### నియంత్రణ లేని దోపిడీ -- నిద్రలేని రాత్రులు

?గత కొంతకాలంగా సారపాక గోదావరి తీరం నుండి యధేచ్ఛగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా వందలాది వాహనాలు గ్రామం గుండా తిరుగుతుండటంతో శబ్ద కాలుష్యం పెరిగి ప్రజలు కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం




లేకపోవడంతో, గ్రామంలోని యువత మరియు ప్రజలే స్వయంగా రంగంలోకి దిగి పోలీస్, రెవెన్యూ పాత్రలు పోషించాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రజల్లో కట్టలు తెగిన చైతన్యం ఇప్పుడు "ఇసుక దొంగల భరతం పడతాం" అనే హెచ్చరికగా మారుతోంది.

### జాతీయ రహదారి ఆక్రమణ, వ్యవస్థీకృత నేరం

ఈ అక్రమ వ్యాపారం ఎంత బరితెగించిందంటే, గోదావరి బ్రిడ్జికి వెళ్లే మార్గంలో ఏకంగా "నేషనల్ హైవే" స్థలాన్నే ఆక్రమించి ఇసుక అడ్డాగా మార్చుకున్నారు. పెద్ద పెద్ద బండరాళ్లను సరిహద్దులుగా పెట్టి, అక్కడ తూనిక యంత్రాలు ఏర్పాటు చేసి, కిలోలు, టన్నుల లెక్కన బహిరంగంగా అమ్మకాలు సాగిస్తున్నారు. భారీ యంత్రాల ద్వారా లోడ్ చేస్తూ, రోజుకు సుమారు రూ. 2 లక్షల అక్రమ సంపాదన లక్ష్యంగా ఈ వ్యాపారం సాగుతోంది. ఏజెన్సీ నిబంధనలను ఉల్లంఘిస్తూ సాగుతున్న ఈ దందా ద్వారా ఇప్పటికే కోట్ల రూపాయల ప్రజాధనం కొందరి జేబుల్లోకి చేరుతోంది.

### గ్రామానికి ముంచుకొస్తున్న ముప్పు

కేవలం ఆర్థిక లాభమే కాకుండా, ఈ ఇసుక తవ్వకాలు సారపాక భౌగోళిక ఉనికికే ముప్పుగా మారాయి. ఇసుక తోడేళ్లు నది ఒడ్డున




ఇష్టానుసారంగా గొయ్యిలు తవ్వడం వల్ల గోదావరి గట్టు బలహీనపడుతోంది. దీనివల్ల భవిష్యత్తులో గోదావరికి భారీ వరదలు వస్తే, ఆ వరద నీరు నేరుగా గ్రామంలోకి చొచ్చుకు వచ్చి సారపాక జలమయం అయ్యే ప్రమాదం ఉంది. కేవలం నలుగురు స్వార్థపరుల లాభం కోసం చూస్తే, రేపు ఊరంతా ఒక శ్మశానవాటికలా (వల్లకాడు) మారే ప్రమాదం ఉందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు.

### అధికారుల బాధ్యత

సారపాకను ఈ "ల్యాండ్ అండ్ సాండ్ మాఫియా" నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. మండల స్థాయి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నా, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లు వెంటనే స్పందించి ఈ అక్రమ కేంద్రాన్ని మూసి వేయించాలి. అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకున్నప్పుడే ప్రభుత్వ భూములకు, నదీ సంపదకు రక్షణ కలుగుతుంది. ప్రజలందరూ ఏకమై ఈ పోరాటాన్ని సాగించి మన గ్రామాన్ని కాపాడుకుందాం మరి.

# వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ పీఠం ఎస్సీ మహిళకు అవకాశం

నేటి శుభోదయ వికారాబాద్ 17 జనవరి : వికారాబాద్ మున్సిపల్ రిజర్వేషన్ల ప్రకటనతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ముందుగా వేసుకున్న లెక్కలు, అంచనాలు అన్నీ తారుమారయ్యాయి. చైర్మన్ పీఠం జనరల్ కేటగిరిలో ఉంటుందన్న బలమైన నమ్మకంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లోని అనేక మంది నాయకులు ఆశలు పెట్టుకున్నారు. ప్రచారం, లాబీయింగ్, లోపలి చర్చలు అన్నీ అదే దిశగా సాగాయి. అయితే తుది ప్రకటనలో చైర్మన్ పీఠం ఎస్సీ మహిళా కేటగిరికి వెళ్ళిపోవడంతో ఆ ఆశలన్నీ ఒక్కసారిగా గల్లంతయ్యాయి. జనరల్ కేటగిరిలో అవకాశం వస్తుందన్న భావనతో ముందుకెళ్లిన ఆశావాహులు తీవ్ర అయోమయంలో పడిపోయారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో ఈ పీఠాన్ని ఆశించిన నాయకులకు ఇది పెద్ద ఎదురుదెబ్బగా మారింది. అదే సమయంలో బీఆర్ఎస్‌లోనూ ఇదే పరిస్థితి కనిపించింది. రాజకీయంగా బలంగా ఉన్నామన్న భావన ఉన్నప్పటికీ రిజర్వేషన్ నిర్ణయం ముందు అన్ని లెక్కలు వృథా అయ్యాయి. ఇదే సమయంలో వార్డు రిజర్వేషన్ల విషయంలోనూ అంచనాలు తారుమారయ్యాయి.




తమకు అనుకూలంగా వస్తాయన్న భావనతో సిద్ధమైన పలువురు నాయకులు, కార్యకర్తలు చివరి నిమిషంలో పరిస్థితి మారిపోవడంతో నిరాశలో కూరుకుపోయారు. ఎవరి వార్డు ఏ కేటగిరికి వెళ్ళిందో అర్థం కాక, పార్టీ లోపల చర్చలు, అసంతృప్తులు పెరిగాయి. మరోవైపు ఎస్సీ కేటగిరికి చెందిన నాయకుల్లో మాత్రం కొత్త ఆశ చిగురించింది. ముఖ్యంగా ఎస్సీ మహిళా రిజర్వేషన్ రావడంతో ఈ వర్గానికి చెందిన ఆశావాహులు ఊపిరి పీల్చుకున్నారు. ఇన్నాళ్లుగా అవకాశాల కోసం ఎదురు చూసిన వారికి ఇప్పుడు రాజకీయంగా ముందుకు వచ్చే మార్గం కనిపించినట్లయింది. మొత్తంగా చూస్తే వికారాబాద్ మున్సిపాలిటీలో తాజా రిజర్వేషన్లు ఆశ, నిరాశల మధ్య రాజకీయాలను నిలబెట్టాయి. కొందరికి ఇది కొత్త అవకాశంగా మారితే, మరికొందరికి అనుకోని ఎదురుదెబ్బగా మారింది. అనుకున్నది ఒకటి, అయినది ఇంకొకటి అన్నట్లుగా, ఈ ప్రకటన స్థానిక రాజకీయాల్లో గందరగోళం, చర్చలు, కొత్త సమీకరణాలకు దారి తీస్తోంది.

## మధురపూడి విమానాశ్రయంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఎమ్మెల్యే 'బత్తుల'..,

### కోరుకొండ మండల అధ్యక్షులు అడ్డాల శ్రీనివాస్.. సీనియర్ నాయకులు..!!



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె);: కాకినాడ పర్యటనలో భాగంగా శనివారం రాజమండ్రి మధురపూడి విమానాశ్రయానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి సాదర స్వాగతం లభించింది. విమానాశ్రయానికి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ను జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రాజానగర నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, రాజమహేంద్రవరం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్, కోరుకొండ మండల జనసేన పార్టీ అధ్యక్షులు అడ్డాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు, మరియు నియోజకవర్గ కూటమి నాయకులు విమానాశ్రయంలో పవన్ కళ్యాణ్ ను కలిసిన వారిలో ఉన్నారు.



## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల రోటరీ నగర్ 9 వ డివిజన్ లో విజయ డెయిరీ దగర 400 మీటర్ల సిసి డ్రైన్ కు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, 44వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మునిసిపల్ ఇంజనీర్లు, ఎన్పిడిసిఎల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు

### సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పొంగులేటి




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి కావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం రాత్రి మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జనవరి 18న జరుగనున్న ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్, పైలాన్ ఆవిష్కరణ, నర్సింగ్ కళాశాల వద్ద చేసిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఎటువంటి తప్పులు జరగకుండా ఏర్పాట్లు పూర్తి కావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సీఎం పర్యటన లో డిప్యూటీ సీఎం, మంత్రులు, ఇతర వివిఐపి, వీఐపీలు పాల్గొంటారని తెలిపారు. ఈ తనిఖీలో మంత్రి వెంట ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, వివిధ శాఖల అధికారులు,ఉన్నారు.



# పెదాలు కదిలించే రోబో సింగర్!

## తొలిసారిగా పర్‌ఫెక్ట్ లిప్ సింకింగ్ కొలంబియా సైంటిస్టుల ఘనత



అవడానికి అదో యంత్రుడే. అయితేనేం? సుమధుర గాత్రం దాని సొంతం. ఎంచక్కా పాడగలదు. అంతేనా? తాను ఆలపించిన పాటలతో ఏకంగా ఓ ఆల్బం కూడా విడుదల చేసేసింది! కొలంబియాకు చెందిన ఈ రోబో ఘనత అక్కడితో ఆగిపోలేదు. పాటలకు సరిగ్గా సరిపోయే విధంగా లిప్‌సింక్ కూడా ఇవ్వడం దీని ప్రత్యేకత. ఈ అరుదైన రోబోను కొలంబియా ఇంజనీర్లు అభివృద్ధి చేశారు. హ్యూమనాయిడ్లతో సమాచార మారి?పడి మరింత వాస్తవికంగా ఉండేందుకు ఇది తోడ్పడుతుందని వారంటున్నారు.

### యూట్యూబ్ వీడియోలు చూసి...

లిప్ సింకింగ్ రోబో తాలూకు ఘనత వెనక కొలంబియా సైంటిస్టుల అవిశ్రాంత శ్రమ దాగుంది. క్రియేటివ్ మెషీన్స్ ల్యాబ్‌కు చెందిన ప్రొఫెసర్ హెూడ్ లిప్సన్ బృందం ఇందుకోసం రొటీన్‌కు భిన్నంగా వెళ్లి మరీ ప్రయోగం చేసింది. ప్రతి అచ్చుకూ, హల్లుకూ రూల్స్ ఫ్రేం చేసే సాధారణ పద్ధతికి బదులుగా ఓ చిన్నారి ఎలా మాటలు నేర్చుకుంటుందో ఈ రోబో కూడా అచ్చం అలాగే నేర్చుకునేటట్టు చేశారు. దాని మృదువైన రోబో శరీరం కింద 26 బుల్లి మోటార్లు ఏర్పాటు చేశారు. ఆ తర్వాత నుంచి దాని 'స్వర సాధన'మొదలైంది. ముందుగా అద్దం ముందు గంటల తరబడి గడిపింది. సొంత ముఖ కవళికలనే వేలాది రకాలుగా మారుస్తూ, వాటిని తన జ్ఞాపకాల్లో పదిల పరుచుకుంటూ వచ్చింది. అలా తన ముఖాన్ని పూర్తిస్థాయిలో గుర్తు పెట్టుకున్నాక పరిశీలనాత్మక అభ్యసన వైపు మళ్లింది. అంటే ఇతరుల మాటతీరును లోతుగా పరిశీలించింది. ఇందుకోసం ఏఐ సాయంతో యూట్యూబ్‌లో గంటల తరబడి వీడియోలు చూస్తూ గడిపింది. ఎవరెలా మాట్లాడుతున్నదీ, పాడుతున్నదీ నిశితంగా గమనించింది. ఏ సందర్భంలో పెదాలు ఎలా కదులుతున్నదీ గుర్తు పెట్టుకుంటూ వెళ్లింది. అలా ఎట్టకేలకు ఆడియో సిగ్నళ్లను నేరుగా మోటార్ మూవ్‌మెంట్స్‌గా మార్చడంలో విజయం సాధించింది. ఏం మాట్లాడినా దాదాపుగా అందుకు తగ్గట్టుగా పెదాలను కదల్చగల సామర్థ్యాన్ని కూడా సంతరించుకుంది. తన సరికొత్త నైపుణ్యాన్నంతా రంగరించి 'హెలో వరల్డ్'పేరిట సొంత పాటల ఆల్బం కూడా రూపొందించేసిందీ గాయక రోబో! అందులోని ఓ పాటను, పలు భాషల్లో మాటలను పెదాల కలయికతో పాటుగా ఇటీవలే ప్రదర్శించి అందరినీ ఆకట్టుకుంది కూడా.

### యంత్రానికి మానవీయ కోణం

రోబోకు మానవీయ కోణాన్ని జోడించాలన్నదే తమ ప్రయత్నమని ప్రొఫెసర్ లిప్సన్ వివరించారు. "బి, డబ్ల్యూ వంటి ఆంగ్ల శబ్దాలను పలకడం మా రోబోకు ఇప్పటికీ సవాలుగానే ఉంది. త్వరలోనే వీటినీ అధిగమిస్తుందన్న నమ్మకం మాకుంది"అని ధీమా వెలిబుచ్చారు. మనుషులతో కమ్యూనికేట్ చేసిన కొద్దీ అది మరింత మెరుగవుతుందని ఆయన చెప్పుకొచ్చారు. "రోబోల తయారీలో వాటి నడక, దేన్నయినా పట్టుకోగల నేర్పు వంటివాటికే ప్రాధాన్యమిస్తుంటారు. కానీ ప్రేమ, ఆప్యాయత, ఇష్టం వంటి భావోద్వేగాలను చూపేందుకు ముఖ కవళికలే చాలా ముఖ్యం. ఇప్పటిదాకా రూపొందిన రోబోల్లో ఈ అతి ముఖ్యమైన కోణం లోపించింది. పెద్దలకు రోజువారీ పనుల్లో, లేదా పిల్లలకు చదువులో సాయపడే రోబోలు వారికి ఎంతగా దగ్గరైతే ఫలితం అంత మెరుగ్గా ఉంటుంది. ముఖ కవళికలు ఇందుకు బాగా దోహదపడగలవు. ఈ విషయంలో మేం చెప్పుకోదగ్గ విజయమే సాధించాం. వచ్చే దశాబ్ద కాలంలో కనీసం 100 కోట్ల హ్యూమనాయిడ్ రోబోలు పుట్టుకొస్తాయంటున్న అంచనాల నేపథ్యంలో వాటితో మనుషులు మరింత దగ్గరితనం ఫీలయ్యేందుకు మా టెక్నాలజీ ఎంతగానో దోహదపడనుంది. జీవకళ ఉట్టిపడే రోబో వారికి సాటిమనిషితోనే గడిపిన భావం కలిగించగలదు. కనుక ఇకపై రోబోలు కేవలం మీ ఆజ్ఞలను పాటించడంతోనే సరిపెట్టవు. మీ కళ్లలోకి చూస్తూ నవ్వుతాయి. అప్పుడు మనకు కలిగే భావాలకు వెలకట్టగలమా?"అన్నారు ప్రొఫెసర్ లిప్సన్. ఈ సరికొత్త లిప్ సింకింగ్ రోబోకు సంబంధించిన వివరాలను సైన్స్ రోబోటిక్ జర్నల్‌లో ప్రచురించారు. మనిషిని దాదాపుగా అన్ని విషయాల్లోనూ రోబోలు అనుకరించేస్తున్న రోజులివి. కాకపోతే ఎంత చేసినా వాటిలోని కృత్రిమత్వం మాత్రం కొట్టొచ్చినట్టుగా కని?పస్తూనే ఉంటుంది. బిగుసుకుపోయినట్టుగా ఉండటం, జీవంలేని రూపం వాటికీ మనిషికీ తేడాను ఎప్పటికప్పుడు పట్టిస్తూనే ఉంటుంది. మిగతా శరీరం మాటంతా ఎలా ఉన్నా కనీసం ముఖం వరకూ అయినా మనిషి మాదిరిగా భావాలు పలకడం రోబోలకు ఇప్పటిదాకా సాధ్యపడని విషయమే. ముఖ్యంగా ఇప్పటిదాకా తయారైన స్పీకింగ్ రోబోలు మాటలకు తగ్గట్టుగా పెదాలను కదిలించలేవు. సరిగ్గా ఈ అడ్డంకినే కొలంబియా సైంటిస్టులు ఇప్పుడు విజయవంతంగా దాటేశారు. మాటలకు, పాటలకు పెదాల కదలిక (లిప్ సింక్) సరిగ్గా సరిపోయేలా వారు రూపొందించిన సరికొత్త రోబో ఇప్పుడు అందరినీ తెగ ఆకర్షిస్తోంది.

# లేటు వయసులోనూ ఇరగదీస్తున్న స్టార్ వెటరన్లు

దిగ్గజ బ్యాటర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, జో రూట్, స్టీవ్ స్మిత్, డేవిడ్ వార్నర్ లేటు వయసులోనూ అదిరిపోయే ప్రదర్శనలతో చెలరేగిపోతున్నారు. వీరిలో వార్నర్ అయితే మరీనూ. ఈ ఆసీస్ విధ్వంసకర ఓపెనర్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించినా ఏమాత్రం తగ్గడం లేదు. ప్రస్తుతం జరుగుతున్న బిగ్‌బాష్ లీగ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగుతున్నాడు. గడిచిన నాలుగు ఇన్నింగ్స్‌ల్లో రెండు సెంచరీలు, రెండు హాఫ్ సెంచరీలతో (130 నాటౌట్, 67 నాటౌట్, 82, 110 నాటౌట్) పట్టపగ్గాల్లేకుండా ఉన్నాడు. తాజా సెంచరీతో వార్నర్ భాయ్ టీ20ల్లో అత్యంత అరుదైన ఘనత సాధించాడు. క్రిస్ గేల్ (22), బాబర్ ఆజమ్ (11) తర్వాత రెండంకెల సెంచరీ మార్కును (10) తాకిన మూడో ఆటగాడిగా రికార్డుల్లోకెక్కాడు. మరో ఆసీస్ వెటరన్, టెస్ట్ ప్లేయర్‌గా ముద్ర పడిన స్టీవ్ స్మిత్ అయితే ఫార్మాట్లకతీతంగా రెచ్చిపోతున్నాడు. ఇటీవల యాషెస్ సిరీస్‌లో అద్భుత శతకం బాదిన అతను.. తాజాగా బిగ్‌బాష్ లీగ్‌లో అదిరిపోయే విధ్వంసకర శతకం బాదాడు. వార్నర్ తాజా సెంచరీ చేసిన మ్యాచ్‌లోనే స్టీవ్ కూడా శతక్కొట్టాడు. ఈ మ్యాచ్‌లో స్టీవ్ కేవలం 41 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి బిగ్‌బాష్ లీగ్ చరిత్రలో రెండో వేగవంతమైన శతకాన్ని నమోదు చేశాడు. ఇంగ్లండ్ బ్యాటింగ్ దిగ్గజం జో రూట్ గురించి అయితే అంతర్జాతీయ క్రికెట్‌లో ఎవరికీ సాటిరాని విధంగా టెస్ట్‌ల్లో వరుస సెంచరీలతో దూసుకుపోతున్నాడు. గత ఐదేళ్లలో అతను టెస్ట్‌ల్లో ఏకంగా 24 సెంచరీలు బాదాడు. వన్డేల్లోనూ మూడు శతకాలు చేశాడు. తాజాగా అతను ఆస్ట్రేలియా గడ్డపై రెండు సెంచరీలతో సత్తా చాటాడు. టీమిండియా దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి సైతం లేటు వయసులో ఇరగదీస్తున్నారు. టీ20, టెస్ట్ ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించిన ఈ ఇద్దరు.. ఇటీవల జరిగిన ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా సిరీస్‌ల్లో చెలరేగిపోయారు. ముఖ్యంగా విరాట్ కోహ్లి వయసుతో సంబంధం లేకుండా ఆడుతున్న ప్రతి మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగుతున్నాడు. ఆస్ట్రేలియా గడ్డపై సెంచరీ సహా విజయ్ హజారే ట్రోఫీలో సెంచరీ చేసిన రోహిత్.. సౌతాఫ్రికాపై 2, ఆస్ట్రేలియాపై మరో హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. విరాట్ కోహ్లి విషయానికొస్తే.. గతేడాది ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత కాస్త గ్యాప్ తీసుకున్న ఇతను, ఆస్ట్రేలియా పర్యటనలో తొలి రెండు మ్యాచ్‌ల్లో డకౌటై అభిమానులను తీవ్రంగా నిరాశపరిచాడు. చాలామంది విరాట్ పని అయిపోయిందని కూడా అనుకున్నారు. ఈ దశలో విరాట్ అనూహ్యంగా పుంజుకొని సెంచరీల మీద సెంచరీలు బాదుతూ కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పటి విరాట్‌ను గుర్తు చేస్తున్నాడు. విరాట్ గత 8 ఇన్నింగ్స్‌ల్లో 3 సెంచరీలు, 4 అర్ధ సెంచరీలు చేసి అత్యుత్తమ ఫామ్‌లో కొనసాగుతున్నాడు. వీరే కాకుండా ఫాబ్ ఫోర్‌లోని మరో వెటరన్ స్టార్ కేన్ విలియమ్సన్ కూడా అడపాదడపా సెంచరీలతో సత్తా చాటుతున్నాడు. బ్యాటింగ్ విభాగంలో వీరంతా సత్తా చాటుతుంటే, బౌలింగ్‌లో ఒక్కరు మాత్రం ఊహకందని విధంగా చెలరేగిపోతున్నారు. ఆ స్టార్ వెటరన్ బౌలర్ పేరు మిచెల్ స్టార్క్. స్టార్క్ తాజాగా ముగిసిన యాషెస్ 2025-26లో 5 మ్యాచ్‌ల్లో 31 వికెట్లు పడగొట్టి, కుర్ర పేసర్లు కూడా సాధ్యం కాని ప్రదర్శనలు చేశాడు. ఈ సిరీస్‌లో అతను బ్యాట్‌తోనూ ఆకట్టుకోవడం మరో విశేషం?. ప్రస్తుతం జో రూట్ వయసు 35, మిచెల్ స్టార్క్ వయసు 35, స్టీవ్ స్మిత్ వయసు 36, విరాట్ కోహ్లి వయసు 37, రోహిత్ శర్మ వయసు 38, డేవిడ్ వార్నర్ వయసు 39. వీరంతా మహా అయితే కెరీర్‌ను మరో రెండేళ్లు కొనసాగించగలరు. ఇలాంటి దశలో సాధారణ ఆటగాళ్లైతే అడపాదడపా ప్రదర్శనలతో మమ అనిపించే వాళ్లు. కానీ వీళ్లు మాత్రం అలా కాదు. వైన్ వయసు పెరిగే కొద్ది మత్తు ఎక్కువగా ఇస్తుందన్నట్టు సత్తా చాటుతున్నారు.




# టీమిండియా స్టార్ క్రికెటర్ రిటైర్మెంట్..?





మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఇండోర్ వేదికగా న్యూజిలాండ్‌తో రేపు (జనవరి 18) జరుగబోయే నిర్ణయాత్మక మూడో వన్డే తర్వాత టీమిండియాకు అతి భారీ షాక్ తగలనుందని తెలుస్తుంది. స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఈ మ్యాచ్ తర్వాత వన్డే ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించనున్నాడని సమాచారం. ఇప్పటికే టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన జడేజా వన్డే కెరీర్ భవితవ్యంపై గత కొద్ది రోజులుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వీటన్నిటికి మరి కొద్ది గంటల్లో అధికారికంగా తెరపడే అవకాశం ఉంది.

### వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విఫలం

ప్రస్తుత న్యూజిలాండ్ సిరీస్‌లో జడేజా తొలి రెండు మ్యాచ్‌ల్లో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. తొలి మ్యాచ్‌లో 9 ఓవర్లు వేసి వికెట్ లేకుండా 56 పరుగులు సమర్పించుకొని, ఆతర్వాత బ్యాటింగ్‌లో పూర్తిగా తేలిపోయాడు (4 పరుగులు). రెండో వన్డేలోనూ ఇంచుమించు ఇదే పరిస్థితి కొనసాగింది. బ్యాటింగ్‌లో (44 బంతుల్లో 27) కాస్త పర్వాలేదనిపించినా, బౌలింగ్‌లో (8-0-44-0) సీన్ రిపీటయ్యింది. అంతకుముందు సౌతాఫ్రికా సిరీస్‌లోనూ జడ్డూ గడ్డు పరిస్థితులనే ఎదుర్కొన్నాడు. ముఖ్యంగా బంతితో బాగా ఇబ్బంది పడ్డాడు. ఈ నేపథ్యంలో జడేజాకు వన్డే రిటైర్మెంట్‌పై ఒత్తిడి పెరిగి ఉంటుంది. అతను టెస్ట్‌ల్లో సత్తా చాటుతున్నా వన్డేల్లో సామర్థ్యం మేరకు రాణించలేక పోతున్నాడు. వాస్తవానికి న్యూజిలాండ్‌తో రెండో వన్డేనే జడ్డూకు చివరిదని టాక్ నడిచింది. ఎందుకంటే ఆ మ్యాచ్‌కు వేదిక అయిన రాజ్‌కోట్ జడేజాకు హెూం గ్రౌండ్. కానీ, ఆ మ్యాచ్ తర్వాత జడేజా ఎలాంటి ?ప్రకటన చేయలేదు. మూడో వన్డేకు ముందు మరోసారి అతని వన్డే రిటైర్మెంట్‌పై ఊహాగానాలు ఊపందుకున్నాయి. జడేజా ఫిట్‌గా ఉన్నాడు, ఆటను ఆస్వాదిస్తున్నంతకాలం భారత జట్టుకు ఉపయోగపడతాడని టీమిండియా బ్యాటింగ్ కోచ్ సితాంశు కోటక్ తాజాగా కామెంట్ చేసినప్పటికీ.. జడేజా వన్డే రిటైర్మెంట్‌పై ఆల్రెడీ డిసైడైపోయాడని ప్రచారం జరుగుతుంది. 37 ఏళ్ల జడేజా ఇప్పటిరకు 209 వన్డేలు ఆడి 2893 పరుగులు చేసి, 232 వికెట్లు తీశాడు. వన్డేల్లో జడేజా స్థానంపై అక్షర్ పటేల్ ఇదివరకే కర్చీఫ్ వేసి ఉంచాడు. జడ్డూ రిటైర్మెంట్ తర్వాత అతను వన్డేల్లో రెగ్యులర్ సభ్యుడిగా మారిపోయే అవకాశం ఉంది.

# ఉచితంగా ఏఐ సర్వీసులు ఇస్తే లాభమేంటి?

భారతదేశ సాంకేతిక పర్యావరణ రకరకాల వ్యవస్థలో ఉచితంగా ఏఐ (కృత్రిమ మేధస్సు) సేవలు అందుబాటులో ఉండటం అనేది రెండు వైపులా పదునున్న కత్తితో సమానమని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు ఇది వినియోగదారులకు, సాంకేతిక అభివృద్ధికి గొప్ప అవకాశాలను అందిస్తుంది. మరోవైపు, దేశీయ జనరేటివ్ ఏఐ ఆవిష్కరణ, స్థానిక డెవలపర్‌ల దీర్ఘకాలిక పోటీతత్వానికి ఇది తీవ్రమైన సవాళ్లను సృష్టిస్తుంది.



### ఉచిత ఏఐ సర్వీసులు

ఖర్చు లేకుండా ఏఐ సాధనాలను ఉపయోగించే అవకాశం లభించడం వల్ల సామాన్య ప్రజలకు కూడా అత్యాధునిక సాంకేతికత అందుబాటులోకి వస్తుంది. చిన్న వ్యాపారాలు, విద్యార్థులు, కంటెంట్ సృష్టికర్తలు తమ పనులను మెరుగుపరచుకోవడానికి, సృజనాత్మకతను పెంచుకోవడానికి దీనిని ఉపయోగించుకుంటున్నారు. ఉచిత ప్లాట్‌ఫామ్‌లు విద్యార్థులకు, ఔత్సాహిక డెవలపర్‌లకు ఏఐ మోడల్‌లతో ప్రయోగాలు చేయడానికి, నేర్చుకోవడానికి, కొత్త పరిష్కారాలను ఆవిష్కరించడానికి ఒక పరీక్షా వేదికలా పనిచేస్తున్నాయి. ఉదాహరణకు, ఉచిత జనరేటివ్ ఏఐ టూల్స్ ద్వారా నివేదికలు రాయడం, ఈమెయిల్‌లకు సమాధానాలు ఇవ్వడం లేదా కోడింగ్‌లో సహాయం పొందడం వంటివి పనిలో వేగం, సామర్థ్యాన్ని పెంచుతాయి.

### లాభాలు ఉన్నప్పటికీ..

ఉచిత సేవలను ఉపయోగించేటప్పుడు వినియోగదారులు తమ వ్యక్తిగత, వృత్తిపరమైన డేటాను ఆయా కంపెనీలకు తెలియకుండానే ఏఐకి ఇస్తున్నారు. ఈ డేటాను ఏఐ మోడల్ శిక్షణకు లేదా ఇతర వాణిజ్య ప్రయోజనాలకు ఉపయోగించవచ్చు. ఉచిత సంస్కరణలు తరచుగా పరిమిత ఫీచర్‌లు, తక్కువ వేగాన్ని కలిగి ఉంటాయి. క్లిష్టమైన పనులకు లేదా మెరుగైన ఫలితాల కోసం వినియోగదారులు తరచుగా పెయిడ్ (చెల్లింపు) సేవలకు మారవలసి వస్తుంది. ఉచితంగా లభించే కొన్ని ఏఐ మోడళ్లు ట్రెయినింగ్ డేటాలోని అంశాలను కూడా యూజర్లకు అందించే అవకాశం ఉంది. దీని వల్ల వినియోగదారులు తప్పుడు ఫలితాలను పొందవచ్చు.

### కంపెనీలపై ప్రభావం

భారతదేశంలో కొత్తగా జనరేటివ్ ఏఐ మోడళ్లను లేదా ఉత్పత్తులను సృష్టిస్తున్న స్థానిక స్టార్టప్‌లు, డెవలపర్‌లకు ఇది సవాలుగా మారవచ్చు. గ్లోబల్ టెక్ దిగ్గజాలు (ఉదాహరణకు మైక్రోసాఫ్ట్, గూగుల్) తమ ఏఐ సేవలను ఉచితంగా లేదా చాలా తక్కువ ధరకు అందించినప్పుడు స్థానిక స్టార్టప్‌లు తమ సర్వీసులకు ధర నిర్ణయించలేవు. అధిక పెట్టుబడి, వనరులు, మెరుగైన మోడళ్లను కలిగి ఉన్న అంతర్జాతీయ సంస్థలతో పోటీపడటం అసాధ్యం. కొత్త కంపెనీ ఉత్పత్తుల ద్వారా లాభాలు సంపాదించడం కష్టమని పెట్టుబడిదారులు గ్రహించినప్పుడు స్థానిక ఏఐ స్టార్టప్‌లకు నిధులు సమకూర్చడం తగ్గిపోతుంది. లాభదాయకత లేకపోవడం వల్ల స్థానిక కంపెనీలు ఆర్ అండ్ డీపై తగినంత పెట్టుబడి పెట్టలేక దేశీయ ఆవిష్కరణకు, ప్రపంచ స్థాయి ఏఐ మోడళ్లను నిర్మించడానికి ఆటంకం ఏర్పడుతుంది.

### ఏఐ సేవలు వాడేటప్పుడు యూజర్లు అనుసరించాల్సినవి..

ఉచిత ఏఐ సాధనాలు తరచుగా వినియోగదారుల డేటాను శిక్షణ కోసం లేదా ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగిస్తాయి. కాబట్టి బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, సున్నితమైన వ్యక్తిగత లేదా వృత్తిపరమైన సమాచారం వంటి అత్యంత గోప్యమైన డేటాను ఎప్పుడూ ఏఐ సిస్టమ్‌లలో నమోదు చేయకూడదు. ఏఐ సేవలను ఉపయోగించే ముందు ఆ టూల్స్ డేటా వినియోగ విధానాలు తెలుసుకోవాలి. వారు మీ డేటాను ఎలా నిల్వ చేస్తారు, ఎక్కడ ఉపయోగిస్తారు, ఎవరితో పంచుకుంటారు అనే దానిపై అవగాహన కలిగి ఉండాలి. కీలకమైన నిర్ణయాలు తీసుకునే ముందు లేదా ముఖ్యమైన పత్రాల్లో ఈ సమాచారాన్ని ఉపయోగించే ముందు ఏఐ డేటాను విశ్వసనీయ మూలాల ద్వారా ధ్రువీకరించాలి.




Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620